



# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com






సంపుటి : 19 | సంచిక : 117 | వెల : 4 | శనివారం 12 ఏప్రిల్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12




# ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ

- ఇందుకు అనుగుణంగా డిపిఆర్ సిద్ధం చేయాలి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,ఏప్రిల్11:** ఫ్యూచర్ సిటీ వరకు మెట్రోను విస్తరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందుకు అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మెట్రో విస్తరణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనల పురోగతిని ముఖ్యమంత్రి ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు- అధికారులు వివరించారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు (36.8 కి.మీ.),రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), ఎంజీబీఎస్- చాంద్రాయణ గుట్ట (7.5 కి.మీ.), మియాపూర్-పటాన్చెరు (13.4 కి.మీ.), ఎల్బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ.) మొత్తం 76.4 కి.మీ.ల విస్తరణకు రూ.24269 కోట్ల అంచనాలతో డీపీఆర్ను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. కేంద్రంతో పాటు- రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం నిధులు భరించేలా జాయింట్ వెంచర్గా ఈ ప్రాజెక్టు చేపట్టేలా ప్రతిపాదనలు తయారు చేసింది. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నించాలని, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ డెవెలప్మెంట్ యూనివర్సిటీ వరకు 40 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరించేందుకు కొత్త ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను వివరాలు 2లో



## వైభవంగా ఒంటిమిట్ట కళ్యాణోత్సవం

పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతులు

**కడప,ఏప్రిల్11:** వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్టలో శ్రీకోదండరామస్వామి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. వేలాదిగా భక్తులు హాజరై రామయ్య కళ్యాణాన్ని తిలకించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు ఒంటిమిట్టకు చేరుకొని రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. స్వామివారి కల్యాణం చూసేందుకు భారీ సంఖ్యలో భక్తులు ఒంటిమిట్టకు చేరుకున్నారు. కల్యాణోత్సవం నిర్వహణకు తితిదే, జిల్లా యంత్రాంగం వివరాలు 2లో

## తమిళనాడు మళ్లీ ఎన్నికల పొత్తులు

- రానున్న ఎన్నికల్లో అన్నాడిఎంకె-బిజెపిల ఉమ్మడి పోరు
- కేంద్రహోంమంత్రి అమిత్ షా ప్రకటన



**చెన్నై,ఏప్రిల్11:** మరోమారు తమిళ నాడు అన్నాడిఎంకె, బిజెపిల మధ్య పొత్తు కుదరి ంది. ముందు అనుకున్నట్లుగా బిజెపి అధ్యక్షుడు అన్ఆమలై తప్పుకోవడం..పొత్తు కుదరడం చకచకా సాగాయి. వచ్చే ఏడాది జరుగునున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్షా శుక్రవారంనాడు కీలక ప్రకటన చేశారు. తమిళనాడులో అన్నాడీ ఎంకే-బీజేపీ కలిసి పోటీ చేయాలని ఇరుపార్టీల నేతలు నిర్ణయించినట్లు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో జాతీయ స్థాయిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, రాష్ట్ర స్థాయిలో అన్నాడీఎంకే నేత ఎడప్పాడి కె.పళనిస్వామి నాయకత్వంలో పోటీ- చేయనున్నట్టు- చెప్పారు. అన్నాడీఎంకేతో ఎలాంటా షరతులు, డిమాండ్లు లేకుండానే పొత్తులు కుదుర్చుకున్నట్లు అమిత్షా చెప్పారు. అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో తాము జోక్యం చోసుకోమని, పొత్తుల వల్ల అటు ఎన్డీయేకు, అన్నాడీఎంకే కూడా లబ్ధి చేకూరనుందని తెలిపారు. వివరాలు 2లో




## పద్మ అవార్డుల ఎంపిక ప్రక్రియ

- నేరుగా ఆన్లైన్లో దరఖాస్తుల ఆహ్వానం
- జూలై 31 వరకు సమర్పించాలని వెల్లడి

**న్యూఢిల్లీ,ఏప్రిల్11 :** వచ్చే సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ప్రకటించనున్న 'పద్మ అవార్డులు 2026' కోసం నామినేషన్లు, సిఫార్సుల పక్రియను కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ ప్రారంభించింది. పద్మ పురస్కారాల కోసం నామినేషన్లు, సిఫార్సులకు వివరాలు 2లో

## పదేళ్లలో తెలంగాణను లూటీ చేసిన కెసిఆర్ కుటుంబం

- ఫార్ములా రేస్ కేసులో కెటిఆర్ అరెస్ట్ కాక తప్పదు
- కెసిఆర్ కుటుంబ దోపిడీపై సిబిఐ విచారణ జరపాలి
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్



**హైదరాబాద్,ఏప్రిల్11:** ఫార్ములా ఈ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏదో ఒక రోజు అరెస్ట్ కాక తప్పదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ దోపిడీని భరించ లేకనే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు గెలిపించారన్నారు. గత పదేండ్లలో జరిగిన భూ దోపిడీపై విచారణ జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబంపై సీబీఐతో విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. హెచ్సీయూ అంశానికి కేటీఆర్ అరెస్టుకు లింక్ పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ మాట్లాడే మాటలకు చిన్న పిల్లలు సైతం నవ్వుకుంటున్నారన్నారు. పదేండ్లలో భూ దోపిడి చర్చకు సిద్ధమా?.. దమ్ము ధైర్యముంటే చర్చకు రండంటూ వివరాలు 2లో



## అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు

- సిపిఎం మద్దతు కోరిన ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్,ఏప్రిల్11:** బహుజనుల సాధికారతకు ప్రతీకగా పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ప్రతిష్టించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. అసెంబ్లీలో పూలే విగ్రహ ఏర్పాటు సాధనకై అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మద్దతు వివరాలు 2లో

## నేడు నగరంలో హనుమాన్ జయంతి శోభాయాత్ర


- గౌలిగూడ నుంచి తాడ్బన్ ఆంజనేయ మందిర్ వరకు ర్యాలీ
- భారీగా పోలీస్ బందోబస్తు..ట్రాఫిక్ ఆంక్షలు



**హైదరాబాద్,ఏప్రిల్11:** హనుమాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్ నగరంలో శనివారం ఘనంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించనున్నారు. హనుమత్ జయంతి శనివారం రావడంతో మరితం కోలాహలం నెలకొననుంది. ఈ శోభాయాత్ర గౌలిగూడలోని శ్రీ రామమందిరం వద్ద ఉదయం 11 గంటలకు ప్రారంభమై, నగరంలోని పలు కీలక ప్రాంతాల గుండా తాడ్బండ్లోని శ్రీ హనుమాన్ మందిరం వద్ద ముగుస్తుంది. శోభాయాత్ర మార్గం పుత్లిబౌలి క్రాస్ రోడ్స్, ఆంధ్రా బ్యాంక్ క్రాస్ రోడ్స్, కోఠి, సుల్తాన్ బజార్ క్రాస్ రోడ్స్, రామ్కోఠి క్రాస్ రోడ్స్, కాచిగూడ క్రాస్ రోడ్స్, నారాయణగూడ వైఎంసీఏ, చిక్కడపల్లి క్రాస్ రోడ్స్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, అశోక్ నగర్, గాంధీ నగర్ బ్యాక్ సైడ్ వైస్రాయ్ హోటల్, ప్రాగా టూల్స్, కవాడిగూడ, సీజీవో టవర్స్, బన్సీలాల్పేట రోడ్, బైబిల్ హౌస్, సిటీ లైట్ హోటల్, బాటా షోరూమ్, ఉజ్జయిని మహంకాళి టెంపుల్, ఓల్డ్ రామ్గోపాల్పేట రోడ్, పారడైజ్ క్రాస్ రోడ్స్, సీటీవో జంక్షన్, వివరాలు 2లో

## ప్రజల సంక్షేమానికి అంకితమైన ఇందిరమ్మ ప్రభుత్వం

- ప్రగతి భవన్ను జ్యోతి రావు పూలే భవనంగా మార్చాం
- అంబేడ్కర్ జయంతి రోజు భూభారతి ప్రజలకు అంకితం
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



**రాజన్నసిరిసిల్ల,ఏప్రిల్11:** ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితమై పనిచేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి మాట్లాడుతూ ప్రగతి భవన్ను జ్యోతి రావు పూలే భవనంగా మార్చిన ఘనత కూడా ఈ ప్రభుత్వానిదేనని అన్నారు. ఇది ప్రజలకు గౌరవం ఇచ్చే ముఖ్యమైన చిహ్నంగా నిలుస్తుందన్నారు.గత ప్రభుత్వ హయాంలో ధరణిలో చోటుచేసుకున్న అవకతవకలన్నీ సరి చేయడం కోసం కొత్త భూభారతి వివరాలు 2లో

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ- అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీర్ఖాన్‌పేట వరకు పొడిగించాలని చెప్పారు. అందుకు అవసరమయ్యే అంచనాలతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించాలని సూచించారు. హెచ్‌ఎండీఏతో పాటు ఫ్యూచర్ సిటీ- డెవెలప్మెంట్‌అథారిటీని ఈ రూట్ మెట్రో విస్తరణలో భాగస్వామ్యులను చేయాలని చెప్పారు.

## వైభవంగా ఒంటిమిట్ట కళ్యాణోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. 52 ఎకరాల విస్తీర్ణంలో కల్యాణ వేదికను ఏర్పాటు- చేశారు. రెండు వైపులా భక్తులు కూర్చోవడానికి 147 గ్యాలరీలు సిద్ధం చేశారు. భక్తులు కల్యాణాన్ని వీక్షించేందుకు 13 భారీ ఎల్‌ఈడీ తెరలు అమర్చారు.

## తమిళనాడు మళ్లీ ఎన్నికల పొత్తులు

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గాల పునర్విజన, నీట్ అంశాలపై అడిగినప్పుడు, అన్నాడీఎంకేతో ఈ అంశాలపై చర్చిస్తామని, అవసరమైతే కనీస ఉమ్మడి ప్రోగ్రాం ఉంటుందని చెప్పారు. డీఎంకే అవినీతి, శాంతిభద్రతల పరిస్థితి, దళిత మహిళలపై అకృత్యాలు వంటి అంశాలపై వచ్చే ఎన్నికల్లో ప్రజలు తీర్పునివ్వనున్నారని అమిత్‌షా అన్నారు. డీఎంకే హయాంలో రూ.39,000 కోట్ల లిక్కర్ స్కామ్, ఇసుక మైనింగ్ స్కామ్, ఎల్కాట్ స్కామ్, ట్రాన్ పోర్ట్ స్కామ్, మనీ లాండరింగ్ స్కామ్‌లు చోటు-చేసుకున్నాయని, తమిళనాడు ప్రజలకు డీఎంకే, ఉదయనిధి స్టాలిన్, స్టాలిన్ సమాధానమివ్వాలన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం తథ్యమని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. చెన్నైలో జరిగి ఈ మీడియా సమావేశంలో బీజేపీ నేత కె. అన్నామలై,అన్నాడీఎంకేనేత ఎడప్పాడి పళనిస్వామి పాల్గొన్నారు.

## అసెంబ్లీలో ఫూలే విగ్రహం ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

కూడగట్టామన్నారు. రిజర్వేషన్లకు 50 శాతం పరిమితి అడ్డంకి తొలగిపోయిందని చెప్పారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలుతో తొమ్మిది రాష్ట్రాల్లో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని, అందువల్ల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించాలన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయాలన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా హైదరాబాద్ మింట్ కాంపౌండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటు-కు సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ మద్దతు కోరారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తక్షణమే ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలన్నారు. కుల గణన వివరాలను గ్రామ పంచాయతీల వారీగా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు- చేయాలన్న ఎమ్మెల్సీ కవిత ప్రతిపాదన అభినందనీయమని సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. కవిత పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని చెప్పారు. కుల అసమానతలను నిర్మూలించకుండా దేశం అభివృద్ధిలో ముందుకు వెళ్లదని తమ నమ్మకమని తెలిపారు. కుల అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పూలే విగ్రహం అసెంబ్లీలో ఏర్పాటు- చేయాల్సిందేనని అన్నారు. ఎమ్మెల్సీ కవిత డిమాండ్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలను బహిర్గతం చేయాలన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఫూలే జయంతి సందర్భంగా నివాళులు

### - అంబర్‌పేట విగ్రహం వద్ద సిఎం తదితరుల పుష్పాంజలి

**హైదరాబాద్,ఏప్రిల్11:** మహాత్మా జ్యోతిబా ఫూలే జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ సహా మంత్రులు తదితరులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అంబర్ పేటలో ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి, నియోజకవర్గ ఇంచార్జ రోహిన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



## పద్మ అవార్డుల ఎంపిక ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి)

ఆఖరి తేదీ జూలై 31 అని, వాటిని రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ పై ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారని శుక్రవారం విడుదలైన ఒక అధికార ప్రకటన తెలియజేసింది. పద్మ అవార్డులు పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ దేశంలోని అత్యున్నత పౌర పురస్కారాలు. ఏటా రిపబ్లిక్ డే ముందు రోజు ప్రకటిస్తుంటారు. అన్ని రంగాలు, కళలు, సాహిత్యం, విద్య, క్రీడలు, వైద్యం, సాంఘిక సేవ, సైన్స్, ఇంజనీరింగ్, పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీస్, వర్తక, పరిశ్రమ మొదలైన విభాగాలలో విశిష్ట, అసాధారణ విజయాలకు, సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ఇస్తుంటారు. కులం, జాతి, వృత్తి, హోదా లేదా లింగ వివక్ష లేకుండా ప్రజలు అందరూ ఈ అవార్డులకు అర్హులు. అయితే, డాక్టర్లు, సైంటిస్టులు మినహా పిఎస్‌యులలో పని చేస్తున్నవారితో సహా ప్రభుత్వ ఉద్యోగులు పద్మ అవార్డులకు అనర్హులు. పద్మ అవార్డులను 'ప్రజల అవార్డులు'గా మార్చేందుకు ప్రభుత్వం నిబద్ధమై ఉందని అధికార ప్రకటన తెలిపింది. అందువల్ల స్వీయ నామినేషన్ సహా నామినేషన్లు, సిఫార్సులు చేయవలసిందిగా పౌరులు అందరికీ విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆ ప్రకటన పేర్కొన్నది. మహిళలు, సమాజంలోని బలహీన వర్గాలు. ఎస్‌సిలు, ఎస్‌టిలు, దివ్యాంగులు, సమాజానికి నిస్వార్థ సేవ చేస్తున్నవారిలో గుర్తింపునకు నిజంగా అర్హులైన, ఘనత సాధించిన ప్రతిభావంతులను గుర్తించేందుకు పటిష్ఠ కృషి జరుగుతుందని ప్రకటన సూచించింది. నామినేషన్లు, సిఫార్సులను, గరిష్ఠంగా 800 పదాలతో వివరణాత్మక పత్రంతో సహా పైన పేర్కొన్న పోర్టల్‌లో అందుబాటు-లో ఉన్న ఫార్మాట్‌లో సంబంధిత వివరాలు అన్నీ పొందుపరచవలసి ఉంటు-ంది. ఆయా రంగంలో లేదా విభాగంలో సిఫార్సు చేసిన వ్యక్తి విశిష్ట, అసాధారణ ఘనతలు,సేవను స్పష్టంగా ఆ పత్రంలో పేర్కొనాలి.

## నేడు నగరంలో హనుమాన్ జయంతి శోభాయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

లీ రాయల్ ప్యాలెస్, బ్రూక్ బాండ్, ఇంపిరీయల్ గార్డెన్, మస్తాన్ కేఫ్ మీదుగా సాగుతూ తాడ్‌బండ్‌లోని హనుమాన్ టెంపుల్‌కు చేరుకుంటుంది. ఈ శోభాయాత్ర సజావుగా సాగేందుకు పోలీసు శాఖ శనివారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించింది. ఈ రహదారులపై ప్రయాణించే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా లక్డీకాపూల్ నుంచి సికింద్రాబాద్ స్టేషన్, ఉప్పల్ వైపు వెళ్లే వాహనదారులు వీవీ స్టాచ్యూ, సోమాజిగూడ, గ్రీన్ ల్యాండ్స్, బేగంపేట్ ÷-లఫై ఓవర్, ప్రకాశ్ నగర్ ÷-లఫై ఓవర్, పారడైజ్ ÷-లఫై ఓవర్ మీదుగా సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకోవాలని సలహా ఇచ్చారు. ఈ శోభాయాత్రలో భక్తుల భద్రత , ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసు శాఖ విస్తృత ఏర్పాట్లు- చేసింది, కాబట్టి నగరవాసులు ఈ ఆంక్షలకు సహకరించి, హనుమాన్ జయంతి వేడుకలు సాంతం సజావుగా జరిగేలా తోడ్పడాలని అధికారులు కోరుతున్నారు.

## ప్రజల సంక్షేమానికి అంకితమైన ఇందిరమ్మ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

చట్టాన్ని తీసుకువచ్చామని తెలిపారు. ఈ చట్టాన్ని తీసుకురావడమే కాకుండా, మూడు నెలలు కూడా పూర్తవకముందే దానికి సంబంధించిన విధానాలు రూపొందించడంలో ప్రభుత్వం చూపిన వేగాన్ని మంత్రి వివరించారు. అంబేడ్కర్ జయంతి రోజున శిల్పారామంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూభారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేయనున్నట్లు వెల్లడించారు. పేదవారు సంపాదించిన భూమిపై సంపూర్ణ హక్కులు కల్పించేలా ఈ చట్టాన్ని రూపొందించామని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని ఆయన చెప్పారు. గత పదేళ్లలో అనేక భూసంబంధిత ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజల అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని ఈ చట్టం రూపొందించబడిందని పేర్కొన్నారు. ఒక్క గజం భూమికి కూడా భద్రత కల్పించేలా భూభారతిలో ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో 8.19 లక్షల కోట్లు- అప్పు చేసి, నాయకులు ఫామ్ హౌస్‌లలో విశ్రాంతి తీసుకున్నారని విమర్శించారు. మరోవైపు, కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ఆర్థిక ఒత్తిళ్ల మధ్య ఉన్నప్పటికీ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని కొనియాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా మంత్రి స్పందించారు. గత ప్రభుత్వంలోనే ప్రాజెక్టు వాస్తవానికి కూలిపోయిందని తెలిపారు. కానీ అయినా ÷ు॥శెగశశ రైతులు వర్షాకాలంలో దేశంలో ఎక్కడా లేని విధంగా అధికంగా ధాన్యం ఉత్పత్తి చేయగలిగారని గర్వంగా వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కారణంగా కొన్ని హామీల అమలు ఆలస్యం అవుతున్నా, ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. కేంద్రం, ప్రతిపక్షాల కుట్రలన్నీ కూడా నిజాయితీతో ఎదుర్కొంటూ, ప్రభుత్వం పేదలకు న్యాయం చేస్తుందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో సాగులో ఉన్న సీతారామ కాలువ పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. పోడు భూముల సమస్యను కూడా ఈ ప్రభుత్వం లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పులుసు బొంత ప్రాజెక్ట్‌కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి కుమార్ రెడ్డి త్వరలో శంకుస్థాపన చేయనున్నారని వెల్లడించారు.

## తెలంగాణ తెచ్చుకుందే ఉగ్యోగాల కోసం...

- వరంగల్‌లో మెగా జాబ్ మేళా ప్రారంభించిన మంత్రులు
- త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్
- వెల్లడించిన మంత్రి సీతక్క

**వరంగల్,ఏప్రిల్11:** తెలంగాణ తెచ్చుకుంది ఉద్యోగాల కోసమేనని మంత్రి సీతక్క తెలిపారు. వరంగల్ ఎంకే నాయుడు కన్వెన్షన్‌లో శుక్రవారం మెగా జాబ్‌మేళా నిర్వహించగా, మంత్రులు సీతక్క, కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. మెగా జాబ్‌మేళాకు భారీ స్పందన వచ్చిందని అన్నారు. భారీ సంఖ్యలో నిరుద్యోగులు తరలివచ్చారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 60వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తుచేశారు. త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. ఇలాంటి జాబ్‌మేళాను నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని సూచించారు. అవకాశాలు వస్తే వాటిని వదులుకోవద్దని అన్నారు. తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని చెప్పారు. సొంత ఊరు దాటితేనే.. భవిష్యత్తు బంగారం అవుతుందని మంత్రి సీతక్క తెలిపారు. 60 కంపెనీల ద్వారా 11వేల ఉద్యోగాలు కల్పిస్తున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల ముందు తాము చెప్పామని.. అందులో భాగంగానే ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్‌పై ప్రత్యేక దృష్టి సాధించారని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలపై పదేళ్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 60వేల ఉద్యోగాలు కల్పించామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం రావాలంటే కష్టం.. అందుకే ఇలాంటి జాబ్‌మేళాను నిర్వహించామని తెలిపారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగం దక్కుతుందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.



## పదేళ్లలో తెలంగాణను లూటీ చేసిన కెసిఆర్ కుటుంబం

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా సవాల్ విసిరారు. కరప్షన్‌కి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ కుటుంబమని ఆయన అభివర్ణించారు. లిక్కర్ స్కాం చేసింది కూడా కేసీఆర్ కుటుంబమేనని ఆయన గుర్తు చేశారు. అడ్డమైన వాళ్లు వచ్చి మాట్లాడుతు న్నారని.. ఈ మాటలను నమ్మకండంటూ తెలంగాణ ప్రజలకు పీసీసీ చీఫ్ సూచించారు. కేటీఆర్ ఇంతగా దిగజారుతాడా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. చాలా తక్కువ సమయంలో అత్యంత ఎక్కువ ధనం దోపిడి చేసింది కేసీఆర్ కుటుంబమేనని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. బిల్లీ రావుతో కేటీఆర్ ఒప్పందం చేసుకున్నాడని పేర్కొన్నారు. కేటీఆర్ గుంటూరులో ఏం చదువు నేర్చుకున్నాడో అర్థం కావడం లేదన్నారు. సగం సగం తెలుసుకొని రాజకీయ లబ్ధి కోసం కేటీఆర్ మాట్లాడుతారంటూ ఎద్దేవా చేశారు. బీసీ కుల గణన వల్ల బీఆర్ఎస్ పార్టీలో వణుకు పుట్టిందన్నారు. బీఆర్ఎస్ పదేండ్లలో ఎన్నివేల ఎకరాలను కొల్లగొట్టారో తెలియదా? అంటూ ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. రైతులు బాగు పడుతుంటే కేటీఆర్‌కి కడుపు నొప్పి వస్తోందని ఎద్దేవా చేశారు. ఏఐ టెక్నాలజీతో వీడియోలు చేయించి తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి పంపారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. తెలంగాణకి ఉద్యోగాలు రాకూడదా? అంటూ బీఆర్ఎస్ నేతలు సూటిగా ప్రశ్నించారు.

## విద్యతోనే ప్రగతి సాధ్యమని గుర్తించిన ఫూలే

- జయంతి సందర్భంగా కార్యదర్శి నివాళి

**హైదరాబాద్,ఏప్రిల్11:** విద్యతోనే ప్రగతి సాధ్యమని భావించి మహాత్మా జ్యోతి బా పూలే బడుగు, బలహీన వర్గాల విద్య కు ఎంతో ప్రాధ్యానత ఇచ్చారని, ఆయన చూపిన బాట నేటికి అనుసరణీయమని మహాత్మా జ్యోతి బా పూలే బిసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు, కొనియాడారు. జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా సంక్షేమ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతి బా పూలే బిసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ జాయింట్ సెక్రటరీ జి. తిరుపతి, డిప్యూటీ సెక్రటరీ చక్రవర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజేంద్రనగర్ బాలికల గురుకుల పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో జ్యోతి బా పూలే దంపతుల సేవలను సైదులు గారు విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకుని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆయన సుచించారు. మహిళల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త జ్యోతి బా పూలే అన్నారు. విద్య ద్వారా సాధికారత సాధ్యమని ఆయన చెప్పిన అంశాలు స్ఫూర్తిగా నిలిచాయని పేర్కొన్నారు. కుల వివక్షను, సమాజంలో అసమాతనలను పారదోలేందుకు విద్య ఒక్కటే మార్గమన్నారు. కుల వ్యవస్థ నిర్మూలనకు ఎంతో కృషి చేసిన జ్యోతిబా పూలే బాలిక విద్య కు ప్రాధాన్యత ఇస్తూ తన భార్య సావిత్రి బా పూలే గారికి చదువు చెప్పడంతో పాటు ఆమె ద్వారా వందలాది మంది బాలికలకు విద్యను అందించారని ఆయన గుర్తుచేశారు. బాలికల కోసం మొదట పాఠశాలలు ఏర్పాటు- చేసిన ఘనత వారిదే, వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పేదవారికి విద్యను అందించడానికి విశేష కృషి చేస్తోందన్నారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ చదువుతో పాటు- వారి ప్రతిభాపాటవాలు గుర్తించి క్రీడారంగాల్లో శిక్షణ ఇస్తూ మంచి పౌరులుగా తీర్చిదిద్దుతున్నామని సైదులు గారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జి. అనిత, ఉపాధ్యాయులు, పెద్దసంఖ్యలో విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రాఫ్ డౌన్

- బీజేపీ ఎంపీ అర్వింద్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఏప్రిల్ 11 :** సీఎం రేవంత్‌రెడ్డి గ్రాఫ్ డౌన్ అయిందని బీజేపీ ఎంపీ అర్వింద్ విమర్శించారు. నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డిని మార్చాలని కాంగ్రెస్ హైకమాండ్ చూస్తున్నదని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి మోదీని తిడుతుంటే, మంత్రులు మాత్రం సబర్మతి రివర్ ఫ్రంట్ చూసేందుకు 150 మంది జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్లు, మేయర్‌ను తీసుకెళ్తామంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అసమర్థ, అవినీతి, అసత్య ప్రభుత్వం నడుస్తున్నదని మండిపడ్డారు. హామీలు మరిచి హెచ్‌సీయూ, మూసీ, హైడ్రా, సినిమా వాళ్లపై పడ్డారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేసి ఢిల్లీకి పంపడం రేవంత్ పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు.

## ఫూలే స్ఫూర్తితో బీఆర్ఎస్ పాలన

- సబ్బండ కులాల అభ్యున్నతికి కృషిచేశాం
- వ్యవసాయ, కులవృత్తులకు తొలిప్రాధాన్యమిచ్చాం..
- అదే స్ఫూర్తి కొనసాగిస్తేనే రాష్ట్రంలో ప్రగతి సాధ్యం
- జయంతినాడు ఫూలేను స్మరించుకున్న కేసీఆర్



**హైదరాబాద్, ఏప్రిల్ 11 :** సామాజిక ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు ఫూలే స్ఫూర్తితో ప్రత్యేక తెలంగాణలో తొలి పదేండ్లు పాలన సాగించామని బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు తెలిపారు. సబ్బండ వర్ణాల అభ్యున్నతి కోసం ఆనాటి తమ ప్రభుత్వం ఫూలే ఆదర్శాలను కార్యాచరణలో పెట్టిందని కేసీఆర్ గుర్తుచేశారు. తొలి తెలంగాణ ప్రభుత్వం అమలుచేసిన కార్యాచరణను నేటి ప్రభుత్వం చిత్తశుద్ధితో కొనసాగించాలని సూచించారు. అప్పుడే తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలు, మైనార్టీ పేద వర్గాలకు ఫూలే దంపతుల ఆకాంక్షలు నిజమై, సామాజిక న్యాయం జరుగుతుందని కేసీఆర్ పేర్కొన్నారు. ఫూ లే జయంతి సందర్భంగా ఆయన నివాళులర్పించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

# టేస్టింగ్ సాల్ట్ వాడకం ఆరోగ్యానికి హానికరం : ఏ.పి. వినియోగదారుల సంఘం అధ్యక్షులు పిల్లి యజ్ఞ నారాయణ



**పల్నాడు జిల్లా ప్రతినిధి:-** పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల స్కిల్ హబ్ నందు ఏ.పి. వినియోగదారుల సంఘం ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పిల్లి యజ్ఞ నారాయణ మాట్లాడుతూ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో వినియోగించే టేస్టింగ్ సాల్ట్ చాలా ప్రమాదకరమని అది చైనా నుంచి పురుగుమందుగా భారతదేశానికి దిగుమతి అవుతుందని, దానిని ఆహార పదార్థాలలో ఈ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వాళ్ళు ఎక్కువగా వాడటం వలన ప్రజలు ఎక్కువ అనారోగ్య పాలవుతున్నారని, కాబట్టి టెస్టింగ్ సాల్ట్ వినియోగించిన ఆహార పదార్థాలను తినవద్దని తెలియజేశారు. అలాగే అందరూ వినియోగదారుల రక్షణ చట్టం పై అవగాహన కలిగి ఉండాలని, వస్తువు కొన్నప్పుడు తప్పనిసరిగా బిల్ తీసుకోవాలని, నష్టం జరిగినప్పుడు కొత్త వస్తువును మరియు నష్టపరిహారంను వినియోగదారుల కోర్టు నుండి పొందే వీలుంటుందని, అందుకు బిల్ తప్పనిసరి అని, తయారీదారుని అడ్రస్ మరియు లైసెన్సు వివరాలు లేని వస్తువులను కొని మోసపోవద్దని, ఆహార పదార్థాలు కొనుగోలు చేసేటప్పుడు తయారు తేదీ, ఎక్స్పైరీ తేదీ, తయారుదారిని వివరాలు, కస్టమర్ కేర్ నెంబర్ మొదలగునవి తప్పనిసరిగా పరిశీలించాలని, గడువు తీరిన వస్తువులను కొని నష్టపోవద్దని తెలియజేశారు. గ్యాస్ డెలివరీ సమయంలో గ్యాస్ డెలివరీ గొడౌన్ నుండి 15 కిలోమీటర్ల పరిధిలో డెలివరీ చార్జెస్ క్రింద ఎటువంటి రుసుము చెల్లించాల్సిన పని లేదని, గ్యాస్ ప్రమాదం జరిగితే ఏజన్సీ ద్వారా నష్టపరిహారం పొందే వీలుందని అందుకు గ్యాస్ డెలివరి అడ్రస్ లోనే బాధితుడు నివాసం ఉండాలని, కల్తీ ఆహార పదార్థాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, వీలైనంత వరకు బయటి ఆహారం తినకుండా ఉండటం మంచిదని తెలియజేసారు. అలాగే బజ్జిలు పునుగులు తయారుచేసే బండ్ల వద్ద మరిగించిన నూనెనే మళ్ళీ మళ్ళీ వాడుతుంటారని అది విషంతో సమానం అని అటువంటి వాడిన నూనెతో చేసే ఆహారపదార్థాలు తినవద్దని, అలాగే ఆన్లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలని, సేవా లోపం పై కూడా వినియోగదారుల కోర్టు నుండి నష్టపరిహారం పొందే హక్కు ఉందని తెలియజేసారు. వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌరసరఫరాల శాఖ కమీషనర్ గారు వినియోగదారుల అవగాహన నిమిత్తం తయారుచేసిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ లీగల్ అడ్వైజర్ ఆవులమంద కమలాకర్, స్కిల్ హబ్ ట్రైనర్ షైక్ మీరబి సీనియర్ జర్నలిస్ట్, ఏ.పి. వినియోగదారుల హక్కుల పరిరక్షణా సంస్థ గౌరవ సలహాదారుడు పొన్నెకంటి శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.కిరణ్ కుమార్, సంస్థ పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు ఓ.రమాదేవి, జర్నలిస్ట్ గణేష్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో బహుజన్ ముక్తి పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ,జయంతి వేడుకలు.





**మిర్యాలగూడ 11 ఏప్రిల్ ( న్యూస్ : 9 )**మహాత్మ జ్యోతిరావు పూలే సంఘసంస్కర్త 198వ ,జయంతి సందర్భంగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో బహుజన ముక్తి పార్టీ నల్లగొండ జిల్లా,రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు వివిధ బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ సంఘాల నాయకుల తోపాటుగా బడుగు బలహీన వర్గాలకు చెందిన అనేకమంది ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆనాటి సమాజంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజల పట్ల అనేక దురాగతాలపై సాంఘిక ఉద్యమాలతో సావిత్రిబాయి పూలేతో కలిసి అనేక అవమానాలు,అవహేళనలను భరిస్తూ తన జీవితాలను బడుగు బలహీన ప్రజల జీవితాల్లో వెలుగుల నింపుట కొరకు త్యాగం చేసిన మహా గొప్ప ఆదర్శ దంపతులుగా చరిత్రలో నిలిచిపోయారని తెలియజేస్తూ,ఒక్క సిరా చుక్క కొన్ని వందల కోట్ల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల ఆశయాల కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బహుజన్ ముక్తి పార్టీ నుండి పలువురు ప్రముఖ నాయకులు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బహుజన్ ముక్తి పార్టీ ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య,రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరీషాల శ్రీనయ్య,నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ, మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మోసిన్,అన్యా నాయక్ పాస్టర్,కమ్మరి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇరాపురి రామకృష్ణ,రాంబాబు,మోతిలాల్, ఎకో నారాయణతోపాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.

# మిర్యాలగూడ సబ్-కలెక్టర్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**కార్యక్రమంలో పాల్గొన్న సబ్-కలెక్టర్ అమిత్ నారాయణ్ మాలంపాటి**



**మిర్యాలగూడ 11 ఏప్రిల్,( న్యూస్ : 9 )**నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో సబ్-కలెక్టర్ అమిత్ నారాయణ్ మాలంపాటి సబ్ కలెక్టర్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన పేద ప్రజల అభ్యున్నత కొరకు అనేక సాంఘిక ఉద్యమాల ద్వారా అలుపెరుగని పోరాటం చేసి వారి జీవితాలను సమాజ అభ్యున్నత కొరకు త్యాగాలు చేసిన ఘన చరిత్ర వారిదని ఈ సందర్భంగా తెలియజేస్తూ యువత వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన తోపాటుగా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# గావ్ చలో, బస్తీ చలో కార్యక్రమం



**ఘట్కేసర్ 11 ఏప్రిల్ (న్యూస్9) ప్రతినిధి:** రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు గావ్ చలో, బస్తీ చలో కార్యక్రమంలోభాగంగా జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఘట్కేసర్ మండల అధ్యక్షులు బస్వ రాజు గౌడ్ కాచవాని సింగారం గ్రామంలో బూత్ నెంబర్ 372 లో మరియు 373లో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఇంచార్జ్ అభయ్ పటేల్ జిల్లా సంరక్షణ ప్రభారీ మురళీధర్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి కొల్లు మాధవితో కలిసి పార్టీ జెండా ఆవిష్కరించారు. తదుపరి బూత్ కమిటి సభ్యులతో మీటింగ్ నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి ప్రభుత్వ పథకాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. అలాగే గ్రామంలోని మహేశ్వరి కాలనీ గ్రౌండ్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేసి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు విక్రం రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్మిడి శోభారాణి, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ అచ్చి నర్సింహా, జిల్లా ప్రధాన కార్యదర్శి కూరపాటి విజయ్, మున్సిపల్ అధ్యక్షులు కొమిడి మహిపాల్ రెడ్డి, నాయకులు కాలేరు రామోజీ, ఎదగాని శ్రీరాములు, మేకల శంకర్, బండిరాల సాయిరాం, ప్రభంజన్, దినేష్, పెద్ది స్నేహ, పోలగోని భాస్కర్, నరేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు రామకృష్ణ యాదవ్, నవీన్ ముదిరాజ్, వినయ్, రఘుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన మాల మహానాడు విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాళ్ళపల్లి సురేష్,వివిధ సామాజికవేత్తలు..**



**మిర్యాలగూడ 11 ఏప్రిల్, ( న్యూస్ : 9** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో జ్యోతిరావు పూలే 198వ,జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వందనాలు తెలియజేసిన మాల మహానాడు విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్,మైనార్టీ అధ్యక్షులు ఎండి మహమూద్,ఇస్లాంపుర కాంగ్రెస్ పార్టీ 47వ,వార్డు ఇంచార్జ్ ఎంఏ అలీమ్,ప్రథమ చికిత్స వైద్యుడు మిడతపల్లి శేఖర్ అనంతరం వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి అభ్యున్నతి కొరకు అనేక సంఘసంస్కరణల కార్యక్రమాల ద్వారా ప్రజల బతుకుల్లో మార్పు రావడానికి తీవ్రంగా కృషి చేసిన గొప్ప దంపతులు వారాని ఈ సందర్భంగా తెలియజేస్తూ, భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు యువతరం సమాజ సేవ చేయడానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. అలాగే అవంతిపురంలోని వృద్ధాశ్రయంలో వృద్ధులను కలిసి వారితో సరదాగా కొంతసేపు ముచ్చటించినా అనంతరం వారికి పండ్లు, ఫలహారాలను అందించి మనో ధైర్యాన్ని వాళ్లలో నింపటం కలిగింది. ఈ కార్యక్రమంలో వారుతో పాటుగా బహుజన్ ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ తో పాటుగా అనేక సామాజికవేత్తలు, సంఘసంస్కర్తలు పాల్గొన్నట్లు తెలియజేయడం జరిగింది.

# మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా శాసన సభ్యులు**

**కొలికపూడి శ్రీనివాసరావు**



**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** విస్సన్నపేట మండలం నడిబొడ్డున బహుజన దళిత ఐక్యవేదిక అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఐక్య వేదికగా ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రి బాయ్ పూలే విగ్రహాల వద్ద జయంతి కార్యక్రమాలలో తిరువూరు శాసనసభ్యులు శ్రీ కొలికపూడి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతిరావు పూలే దంపతులకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు కొలికపూడి మాట్లాడుతూ విస్సన్నపేటలో బహుజన ఐక్య వేదికగా పూలే దంపతుల విగ్రహాల రూపం అద్భుతంగా ఏర్పాటు చేశారని బహుజన వాదంతో దళిత ఐక్యవేదిక అధ్యక్షులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు ఐక్య వేదిక సభ్యులు సమష్టిగా పనిచేస్తూ బడుగు బలహీనతల వర్గాల అభ్యున్నతికి ఆనాడు జ్యోతిరావు పూలే మహిళ అభ్యున్నతి కాంక్షించి తన ధర్మపత్ని సావిత్రి బాయ్ పూలే కి రాత్రి వేళల్లో చదువు చెప్పి పగటి వేళలలో మహిళలకు విద్యను సావిత్రి బాయ్ పూలేతో చెప్పించటం జరిగిందని చదులో ఆది గురువుగా సావిత్రి బాయ్ పూలే చేసిన సేవ మానవాళి మరచి పోకూడదు అని,వివక్షకు గురి అవుతున్న సమాజాన్ని మెల్కోకలిపేందుకు నడుం కట్టి సావిత్రి బాయ్ పూలే చేసిన సేవ మానవాళి మరచి పోకూడదు అని వివక్షకు గురి అవుతున్న సమాజాన్ని నెలకొల్పిన ఉత్తమ సంఘ సంస్కర్తలు అయిన పూలే దంపతులకు ఘన నివాళి అర్పించి తన శిష్యుడు అయిన డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ చదువుకోవటానికి బీజం వేసి యావత్ ప్రపంచం గర్వించే రీతిలో రాజ్యాంగాన్ని అందించే వ్యక్తిగా తీర్చి దిద్దిన మహెూన్నత నిజమైన సంఘ సంస్కర్తలు పూలే దంపతుల అని కొనియాడారు,రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు స్వేచా స్వాతంత్యాన్ని సాధించుకోవటాని భయపడకుండా గళాన్ని వినిపించాలని రాజరికపు పెత్తందారీ వ్యవస్థను ఎండగట్టాలని ఆ దిశగా ప్రతి ఒక్కరూ ప్రయాణం చెయ్యాలని,నా శక్తి వంచన లేకుండా అభివృద్ధి చేయడంలో ముందు ఉంటానని తిరువూరు నియోజక వర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా ప్రయత్నం చేసి రైతులకు ప్రతి ఎకరాకు నీటిని అందించి సస్యశ్యామలమై నియోజక వర్గంగా అభివృద్ధి చేయడమే నా ధ్యేయమని ఇప్పటి వరకు ఈ నియోజక వర్గంలో ఎవరు చేయలేని అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించే ప్రయత్నం చేస్తున్నాను అని,చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని విస్సన్నపేట మండల ప్రజలకు చేరువ చేయటం వల్ల ఇక్కడ సిరి సంపదలతో సుభిక్షంగా ఉంటారని,అభివృద్ధి చేసే ప్రయత్నంలో నేను ఉంటే ఆటంకం కలిగిస్తూ లేని పోనీ అవాస్తవాలను వండి వారిస్తూ అభివృద్ధిని కుటుపడేలా చేస్తున్న వారిని పెద్దగా పట్టించుకోవాల్సిన పని లేదని ఆనాడు అంబేత్కర్ వంటి వారికే తప్పలేదు ఒంటరిగానే పోరాటం చేసి ప్రపంచలోనే ఖ్యాతి సంపాదించుకున్నారని తెలియచేస్తూ బహుజన ఐక్యవేదిక తరపున జ్యోతిరావు సావిత్రి బాయ్ పూలే విగ్రహాల దగ్గర కమిటీకి స్థలం అడుగగా ఆలోశించి సమష్టి నిర్ణయంతో ఏర్పాటు చేద్దాం అని అలాగే అంబేత్కర్ జ్యోతిరావు పూలే స్మారక చిహ్నంగా స్టడీ సర్కిల్ ఏర్పాటుకు 30 సెంట్ల స్థలం ఏర్పాటు చేసి విద్యాభివృద్ధి తోడ్పాటు చేస్తాను అని బహుజన ఐక్య వేదిక సభ్యుల సమక్షంలో బరోసా ఇవ్వటం జరిగింది ,అనంతరం మాటడూరు విస్సన్నపేటలో ఉన్న బీసీ కాలనీకి జ్యోతిరావు పూలే నామకరణ చేస్తే బాగుంటుంది అందుకు స్థానిక ఎంపీపీ పిఎం వనజాక్షి,గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి లకు సూచన చేయటం జరిగింది త్వరలో బీసీ కాలనీకి జ్యోతిరావు పూలే నగరంగా రూపాంతరం జరుగుతుందని సంతోషాన్ని వ్యక్తం చేసిన బహుజన ఐక్యవేదిక సభ్యులు ముక్తా కంఠంతో కృతజ్ఞతలు తెలియచేసారు,ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు అభిమానులు సంఘ సంస్కర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# బహుజన్ రాజ్య స్థాపనకై ధర్మ సమాజ్ పార్టీ జేఏసీ..

**అంబేద్కర్ జయంతి సందర్భంగా 14న, విశారదన్ చేపట్టే మా భూమి రథయాత్ర కరపత్రిక రోడ్డు మ్యాప్ విడుదల చేసిన దామరచర్ల మండల అధ్యక్షుడు గద్దల సైదులు.**




**దామరచర్ల 11 ఏప్రిల్,( న్యూస్ : 9 )**

తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ,ఎస్టీల రాజ్య స్థాపనకై ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 14న,అదిలాబాద్ జిల్లాలో లక్ష కిలోమీటర్ల లక్ష్యంతో మా భూమి రథయాత్ర అనే కార్యక్రమం ద్వారా నిర్ణయించడం జరిగింది. బీసీ, ఎస్సీ,ఎస్టీ హక్కులు మరియు బహుజన రాజ్యాధికార సాధన జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మరియు ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఈ సందర్భంగా తెలిపారు. దానిలో భాగంగా శుక్రవారం దామరచర్ల మండలంలో ఏర్పాటుచేసిన సమావేశంలో దామరచర్ల మండల అధ్యక్షులు గద్దల సైదులు మాట్లాడుతూ లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్ర యొక్క కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింద. డాక్టర్ బి. ర్.అంబేద్కర్ జయంతి రోజున అదిలాబాద్ నుండి రథయాత్ర మూడు సంవత్సరాల మూడు నెల పాటు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను చుట్టూ ముట్టి చివరకు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ చేరుకుంటుందని తెలియజేస్తూ లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని భర్తీ చేయడానికి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు రథయాత్రతోపాటుగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామంలో గడప గడపకు పదివేల కిలోమీటర్ల పాదయాత్ర కూడా నిర్వహిస్తు గ్రామాలలోనున్న సమస్యలను నేరుగా తెలుసుకుంటామని అన్నారు. అలాగే 90% శాతం ప్రజలకు నాణ్యమైన విద్య,వైద్యం, ఉపాధి,భూమి, గృహాలు ప్రతి ఒక్కరికి అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే మన భూమి కోసం మన సంపద కోసం మన రాజ్యం కోసం కలిసి పోరాడాలని బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజలను కోరుకుంటున్నామని అన్నారు. ఈ సమావేశంలో మండల నాయకులు మాతంగి మల్లికార్జున మహారాజ్,గంధం దేవేందర్ మహారాజ్,ఈటల నరేష్ మహారాజ్ తోపాటుగా తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## దాడి చేయలేదు.. టీడీపీ కుట్ర పోలీసులకు జోగి



**విజయవాడ :**టీడీపీ అధినేత, ప్రస్తుత ఏపీ సీఎం చంద్రబాబు నివాసంపై 2021లో తన మందీ మార్బలంతో దాడికి యత్నించారంటూ.. వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జోగి రమేష్‌పై సీఐడీ పోలీసులు కేసు నమోదుచేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనను శుక్రవారం విచారణకు పిలిచారు. దీనికి సంబంధించి నాలుగు రోజుల ముందుగానే ఆయనకు నోటీసులు అందించారు. తాజాగా శుక్రవారం విజయవాడ శివారులోని తాడిగడపలో ఉన్న సీఐడీ కార్యాలయానికి జోగి వచ్చారు. ఈ సమయంలో సుమారు 25కు పైగా ప్రశ్నలు.. జోగికి అధికారులు సంధించినట్టు తెలిసింది. దాడికి కారణాలేంటి?.. కుట్ర పూరితంగా చంద్రబాబుపై దాడికి యత్నించారా? అని కీలక ప్రశ్నలు సంధించినట్టు సమాచారం. అంతేకాదు.. వైసీపీ కీలక నాయకుల హస్తం.. అప్పటి ప్రభుత్వ పాత్రను కూడా.. అధికారులు ప్రశ్నించినట్టు తెలిసింది. అయితే.. వారు అడిగిన ప్రశ్నలకు జోగి చాలా వ్యూహాత్మకంగా సమాధానం చెప్పారని.. పోలీసు వర్గాలు భావిస్తున్నాయి. చంద్రబాబు ఇంటిపై దాడి చేయలేదని.. ఆయనతో చర్చించేందుకు మాత్రమే తాము వెళ్లామనిజోగి పోలీ సులకు వివరించినట్టు తెలిసింది. అంతేకాదు.. టీడీపీ నాయకులే అప్పటి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారని.. వారిని నిలువరించే ప్రయత్నం చేయాలని తాను పార్టీ నాయకుడిగా, ఎమ్మెల్యేగా.. చంద్రబాబు ను విన్నవించేందుకు మాత్రమే అప్పట్లో ఆయన ఇంటికి వెళ్లానని.. కానీ, చంద్రబాబు అపార్థం చేసుకున్నారని చంద్రబాబును తాను ఎప్పుడూ పరుషంగా కూడా వ్యాఖ్యానించలేదని చెప్పినట్టు సమాచారం. ఇక, టీడీపీనే వైసీపీపై కుట్ర పన్నిందని.. అప్పటి తమ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చేలా ప్రజల్లో విప్లవం సృష్టించి.. జగన్‌ను అధికారం నుంచి దింపేసేందుకు కుట్ర చేశారని కూడా.. జోగి చెప్పినట్టు పోలీసు వర్గాలు చెబుతున్నాయి. దీని వెనుక కారణాలు తెలుసుకునేందుకు తన వారితో వెళ్లిన మాట వాస్తవమేనని.. అయితే.. అక్కడ ఏమీ జరగకుండానే.. చంద్రబాబు భద్రతా సిబ్బంది తమపై దాడికి పాల్పడ్డారని చెప్పినట్టు సమాచారం. అయితే.. మరోసారి పిలిచినప్పుడు రావాలని జోగికి అధికారులు తేల్చి చెప్పారు.

## పెళ్లైనా అర్హురాలే.. తేల్చిన టీహైకోర్టు



**ఢిల్లీ :**ఆసక్తికర తీర్పును ఇచ్చింది తెలంగాణ హైకోర్టు. నిజానికి ఎంతోమంది ఆడబిడ్డలకు మేలు చేసే ఈ తీర్పు లింగ సమానత్వంలో భాగంగా మారుతుందని చెప్పొచ్చు. ఇంతకూ ఈ తీర్పు దేనికి సంబంధించిందన్న విషయంలోకి వెళితే.. కుమార్తె వైవాహిక స్థితిని పరిగణలోకి తీసుకొని కారుణ్య నియామకానికి అర్హులా? కారా? అని చెప్పటం సరికాదని స్పష్టం చేసింది హైకోర్టు. పెళ్లైనప్పటికి.. వారి ఆర్థిక పరిస్థితితో పాటు పలు అంశాల్ని పరిశీలించాలని పేర్కొంది.కంచ్ బాగ్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా పని చేస్తూ యూసఫ్ మరణించారు. కారుణ్య నియామకం కింద తన కుమార్తె ఫాతిమాకు ఏదైనా ఉద్యోగం ఇవ్వాలని కోరుతూ ఆమె నగర పోలీస్ కమిషనర్ ను కోరారు. అందుకు ఆయన నిరాకరించారంటూ యూసఫ్ భార్య షాహీన్ సుల్తానా హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ పై విచారణను జస్టిస్ నామవరపు రాజేశ్వర్ రావు చేపట్టారు.సాహీన్ కు ఇద్దరు కూతుళ్లు.. ఒక కొడుకు. కొడుకు కెనడాకు వెళ్లి తండ్రి అంత్యక్రియలకు కూడా హాజరు కాలేదు. దీంతో తల్లిని కూతురు ఫాతిమానే చూసుకుంటోంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా తల్లికి సరైన వైద్యాన్ని అందించలేని పరిస్థితి. 'మీకు కొడుకు ఉన్నాడు. అతను ఉద్యోగం చేస్తున్నాడు. అందుకే కారుణ్య నియామక వినతిని తిరస్కరిస్తున్నట్లు' సీపీ చెప్పినట్లుగా పేర్కొన్నారు.దీనికి ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ఫాతిమా..ఆమె భర్త ఆర్థిక పరిస్థితిని షాహీన్ వెల్లడించలేదన్నారు. ఇరు వర్గాల వాద నలు విన్న న్యాయమూర్తి.. ఆమె డాక్యుమెంట్లను పున:పరిశీలించి నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. మరి.. నగర సీపీ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో చూడాలి.

## మెట్రోలో జంట వెర్రి చేష్టలు.. సిగ్గు లేదా అంటూ తిడుతున్న నెటిజన్స్



**ఢిల్లీ :**ఢిల్లీ మెట్రోలో జరిగిన కొన్ని ఘటనలు దేశవ్యాప్తంగా సంచలనం రేపాయి. ప్రజారవాణా వ్యవస్థలో భద్రత, మహిళల గౌరవం పట్ల ఆందోళనలను పెంచాయి. ఈ ఘటనతో మెట్రో ప్రయాణాల్లో మహిళల భద్రత, బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర ప్రవర్తనపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఇప్పుడు బెంగళూరు మెట్రోలో కూడా ఇలాంటి సంఘటనే జరగడం ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోంది. బెంగళూరు మెట్రో స్టేషన్‌లో ఒక జంట బహిరంగంగా అసభ్యకరంగా ప్రవర్తించడం తీవ్ర వివాదాస్పదమైంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిమిషం 25 సెకన్లు ఉన్న ఈ వీడియో క్లిప్‌ను ఆ జంటలోని యువకుడు యువతి టీషర్టులో తన చేతితో అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఇది గమనించిన మహిళలు తీవ్రంగా మండిపడ్డారు. ఈ ఘటనతో బెంగళూరు మెట్రో స్టేషన్ కూడా ఢిల్లీ మెట్రోలా మారుతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ జంట ప్రవర్తన అక్కడి ప్రయాణికులను అసౌకర్యానికి గురిచేసింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో, ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఇలాంటి అసభ్యకర ప్రవర్తనను ఖండించారు. మెట్రో స్టేషన్లలో భద్రతను పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. బెంగళూరు మెట్రోలో ఇలాంటి ఘటనలు జరగడం ఇదే మొదటిసారి కాదని కొందరు నెటిజన్లు అంటున్నారు.బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర ప్రవర్తనను సహించకూడదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మెట్రో స్టేషన్లలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, భద్రతా సిబ్బందిని పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. యువత ఇలాంటి అసభ్యకర ప్రవర్తనకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.

## టెన్షన్ తీసుకోని జోగి రమేశ్



**విజయవాడ :**మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ టెన్షన్ తీసుకునేందుకు ఏ మాత్రం ఇష్టపడటం లేదు. తనపై నమోదైన కేసులో సీఐడీకి సహకరించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా శుక్రవారం సీఐడీ విచారణకు వెళ్లారు. దీంతో జోగి రమేశ్ సీఐడీకి సహక రిస్తారా? లేదా? అన్న చర్చకు తెరపడింది. ప్రస్తుతం విజయవాడలోని సీఐడీ కార్యాలయంలో జోగి రమేశ్ విచారణ కొనసాగుతోంది. దీనిలో ఆయనను ఏయే విషయాలపై ప్రశ్నిస్తారనేది ఉత్కంఠ రేపుతోంది.సీఐడీ విచారణకు వస్తారా? లేదా? అనే చర్చకు మాజీ మంత్రి జోగి రమేశ్ తెరదించారు. విజయవాడలోని తాడిగడపలో ఉన్న సీఐడీ కార్యాలయానికి శుక్రవారం వచ్చిన జోగి విచారణకు సహకరిస్తున్నారని చెబుతున్నారు. అయితే సీఐడీ అడుగుతున్న ప్రశ్నలకు ఆయన సరైన సమాచారం ఇస్తుందీ? లేనిదీ? ఇంకా స్పష్టత రాలేదు. 2021లో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం చంద్రబాబు ఇంటిపై దాడికి దిగారని జోగి రమేశ్ పై తాడేపల్లి పోలీసుస్టేషనులో కేసు నమోదైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కేసును సీఐడీకి బదిలీ చేసింది.గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన జోగి రమేశ్ దూకుడుగా వ్యవహరించేవారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన తనయుడు లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ పై విమర్శలు చేయడానికి ముందుండేవారు. ఈ క్రమంలోనే 2021లో కొందరు వైసీపీ నేతలు, కార్యకర్తలతో కలిసి భారీ కాన్వాయ్ తో చంద్రబాబు ఎదుర్కొంటున్నారు.

# వైసీపీ మేయర్ ని దించేసే వేళ బిగ్ ట్విస్ట్




**విశాఖ:**విశాఖలో వైసీపీ మేయర్ ని దించేయాలని టీడీపీ కూటమి పట్టుదల మీద ఉన్న సంగతి తెలిసిందే. దానికి తగిన ఏర్పాట్లు చాలా కాలం క్రితమే పూర్తి చేసుకుంది. మ్యాజిక్ ఫిగర్ కి సరిపడా కార్పొరేటర్ల బలాన్ని సంపాదించుకుందని అంటున్నారు. గత నెల మేయర్ మీద అవిశ్వాసం నోటీసు కూడా ఇచ్చేసింది.%ఈ నెల 19న జీవీఎంసీలో అవిశ్వాసం మీద చర్చ సాగనుంది. మేయర్ ని దించాలంటే మొత్తం జీవీఎంసీలో ఉన్న సంఖ్యాబలంలో మూడింట రెండు వంతులు ఉండాలి. ఆ ఓట్లు అవిశ్వాసానికి అనుకూలంగా పడాల్సి ఉంది. అలా లెక్క చూస్తే 78 దాకా ఓట్లు పడాల్సి ఉంది. కూటమి పార్టీలు అన్నీ సఖ్యతగా ఉంటేనే ఈ టాస్క్ ని ఫినిష్ చేయగలుగుతారు.అయితే టీడీపీ కూటమిలో డిప్యూటీ మేయర్ విషయంలో పేచీలు మొదలయ్యాయని వార్తలు వస్తున్నాయి. డిప్యూటీ మేయర్ పోస్టుని జనసేన కోరుతోంది. మేయర్ గా టీడీపీకి చెందిన ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు ఉంటారు. అందువల్ల డిప్యూటీ తమకు ఇవ్వాలని కోరుతోందిదీని మీద ఏ మాట అనుకోకుండా ఫైనలైజ్ కాకుండా ముందుకు పోవడానికి వీల్లేదు అన్నది జనసేన నేతల ఆలోచనగా ఉంది అని అంటున్నారు. జనసేనకు 11 మంది కార్పొరేటర్లు ఉన్నారు. వారంతా అవిశ్వాస తీర్మానానికి చాలా కీలకంగా మారనున్నారు

ఇక విశాఖలో ఎన్నడూ లేని విధంగా రాజకీయ వేడి గట్టిగా రాజుకుంది. దేశాలను దాటి మరీ క్యాంప్ రాజకీయాలను పోటాపోటీగా ఏర్పాటు చేశారు. వైసీపీ అయితే శ్రీలంకలో తమ పార్టీకి చెందిన కార్పొరేటర్లతో క్యాంప్ ని పెట్టింది. టీడీపీ చలో మలేషియా అని అంటోంది.అయితే అసలైన చిక్కు వచ్చిపడింది. టీడీపీ మలేసియా ట్రిప్ ని జనసేన నుంచి సగానికి సగం మంది కార్పొరేటర్లు తాము వెళ్ళేది లేదని చెబుతున్నారు. తాము క్యాంప్ కి రామని చెప్పేస్తున్నారు దానికి కారణం వారు డిప్యూటీ మేయర్ పదవి మీద మోజు పెంచుకున్నారు. ఆ పంచాయతీని ముందు తేల్చిన మీదటనే క్యాంప్ పాలిటిక్స్ అని అంటున్నారు.దీంతో మేయర్ పీఠం కొట్టాలని గట్టిగా గురి పెట్టిన కూటమికి డిప్యూటీ దగ్గరే పీటముడి పడుతోంది అని అంటునారు. వైసీపీ అయితే కూటమికి అవిశ్వాస తీర్మానం పెట్టడానికి సరిపడా బలం లేదని చెబుతోంది. మరో వైపు చూస్తే వామపక్షాలకు చెందిన కార్పొరేటర్లు అవిశ్వాసానికి ఓటు చేసేది లేదని చెబుతున్నారు. దీంతో వైసీపీ మేయర్ మీద అవిశ్వాసానికి గడువు దగ్గర పడుతున్న వేళ కూటమిలో సర్దుబాట్లూ దిద్దుబాట్లు ఇంకా చాలా ఉన్నాయని వాటిని సెట్ చేసుకోవాల్సి ఉందని అంటున్నారు. జనసేన ఈ విషయంలో డిప్యూటీ మేయర్ పంచాయతీ ఉంది. అది తేల్చకపోతే మాత్రం ఇబ్బందులు వస్తాయని అంటున్నారు. ఇక చూస్తే ఏడాది మాత్రమే ఉన్న ఈ పదవి కోసం ఇంత హంగామా అవసరమా అన్న చర్చ కూడా కూటమి పెద్దలలో ఉంది. ఏది ఏమైనా ఈ నెల 19న మాత్రం విశాఖ రాజకీయాలో బిగ్ పొలిటికల్ డే గా ఉంది అని అంటున్నారు. వైసీపీ తన మేయర్ సీటుని నిలబెట్టుకుంటుందా లేక టీడీపీ కూటమి గెలిచి సత్తా చాటుతుందా అన్నది

అతి పెద్ద ఉత్కంఠగా ఉంది. విశాఖ రాజకీయాలను మలుపు తిప్పేదిగా మేయర్ మీద అవిశ్వాస తీర్మానం ఉందని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## చంద్రబాబుకు చాలెంజ్ చేసిన మంత్రి నారా లోకేశ్



**అమరావతి :**ఏపీ ముఖ్యమంత్రి, తన తండ్రి చంద్రబాబుకు మంత్రి నారా లోకేశ్ చాలెంజ్ చేశారా? ఈ విషయాన్ని మంత్రి లోకేశే చెబుతున్నారు. గత ఎన్నికలకు ముందు కుప్పంలో చంద్రబాబు కన్నా, మంగళగిరిలో తాను ఒక శాతం వెనకబడ్డానని, ఆ సమయంలో తాను చంద్రబాబుతో ఒక చాలెంజ్ చేశానని లోకేశ్ తాజాగా వెల్లడించారు. కుప్పంలో చంద్రబాబుకు వచ్చిన మెజార్టీ కన్నా తాను ఒక్క ఓటైనా ఎక్కువ తెచ్చుకుంటానని చాలెంజ్ చేస్తే మంగళగిరి ఓటర్లు ఎవరూ ఊహించని విధంగా 91 వేల ఓట్ల మెజార్టీ ఇచ్చి తనకు అండగా నిలిచారని వ్యాఖ్యానించారు.మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమం కింద మంగళగిరిలో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ చేస్తున్న మంత్రి లోకేశ్.. శుక్రవారం తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. 2019 ఎన్నికలకు ముందు కేవలం 21 రోజుల వ్యవధిలో తాను మంగళగిరిలో పోటీ చేయాలని నిర్ణయించుకున్నానని, ఆ రోజు వేదికపై ఉన్న పెద్దలు కానీ, మంగళగిరి ఓటర్లు అయిన మీరు కానీ నాకు పరిచయం లేదని, ఆ కారణంగానే కేవలం 5 వేల ఓట్ల తేడాతో ఓడిపోయానని చెప్పారు. ఫలితాలు వచ్చిన మరునాడు తీవ్ర బాధను అనుభవించానని చెప్పిన మంత్రి లోకేశ్.. ఆ బాధ, ఆవేదన తనలో కసిని పెంచిందని చెప్పారు. 2019-24 మధ్య తాను ఎమ్మెల్యే కాకపోయినా, తమ పార్టీ అధికారంలో లేకపోయినా మంగళగిరి వాసుల కోసం సొంత డబ్బు వెచ్చించి 26 రకాల కార్యక్రమాలు అమలు చేసినట్లు చెప్పారు.మంగళగిరికి ప్రభుత్వమే మంచినీటిని సరఫరా చేయకపోతే తాను తన సొంత ఖర్చుతో ఆర్వో ప్లాంట్లను పెట్టించానని, యువత కోసం క్రీడా పోటీలు, మహిళలకు టైలరింగులో శిక్షణతోపాటు వారికి ఉపాధి కల్పిస్తున్నట్లు చెప్పారు. మంగళగిరిలో నివసిస్తున్నాను, ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించాలని నిర్ణయించుకున్నానని ఆ కారణంగానే మంగళగిరి నుంచి పోటీ చేయాలని భావించానని చెప్పారు. గత ఎన్నికల ముందు రెండు చోట్ల పోటీ చేయమని తన సహచరులు చెప్పారని, కానీ ఐదేళ్లు కష్టపడి పనిచేసిన మంగళగిరిలో మాత్రమే పోటీ చేస్తానని స్పష్టం చేశానని మంత్రి లోకేశ్ వెల్లడించారు.ఎన్నికల ప్రచారంలో 50 వేల మెజార్టీ ఇమ్మని ప్రజలను కోరితే మంగళగిరి వాసులు తనకు 91 వేల మెజార్టీ కట్టబెట్టారని ఆనందం వ్యక్తం చేశారు. ఎవరూ ఊహించని విధంగా తనను గెలిపించడం గర్వంగా ఉందని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. మన ఇల్లు - మన లోకేశ్ కార్యక్రమం కింద గత నాలుగు రోజులుగా సుమారు వెయ్యి మందికి చేశారు.

# గనుల శాఖలో 'ఘనుడు'.. మంత్రి కొల్లు ఓఎస్డీకి ఉద్వాసన



**అమరావతి :**మంత్రి కొల్లు రవీంద్ర ఓఎస్డీని తొలగిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో గనులశాఖలో పనిచేసిన మంత్రి ఓఎస్డీ పి.రాజబాబుపై తొలి నుంచి తీవ్ర ఆరోపణలు ఉన్నాయనే ప్రచారం ఉంది. గనులశాఖలో జాయింట్ డైరెక్టరుగా రాజబాబు పనిచేశారు. 2024లో ఉద్యోగ విరమణ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆయనను ఓఎస్టీగా నియమించుకోవాలన మంత్రి కొల్లు రవీంద్ర భావించారు. ఆరోపణల నేపథ్యంలో ఆయన పేరును ప్రభుత్వం వెనక్కి పెట్టింది. కానీ, మంత్రి కొల్లు రవీంద్ర మాత్రం రాజబాబు మాత్రమే ఓఎస్డీగా కావాలని పట్టుబట్టడంతో ప్రభుత్వం ఓకే చేసింది. ఇక ఓఎస్డీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాజబాబుపై మరిన్ని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ విషయం ముఖ్యమంత్రి చంద్రబాబుకు చేరడంతో రాజబాబును పక్కన పెట్టాలని ఆదేశించారు.మంత్రి కొల్లు రవీంద్ర ఓఎస్డీని తొలగించడం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. మంత్రి కోరుకున్న అధికారే అయినా, ఆయన తీరుపై రోజురోజుకు ఫిర్యాదులు ఎక్కువ అవుతుండటంతో ప్రభుత్వం పక్కన పెట్టేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రులు పీఏలు, పీఎస్లు, ఓఎస్డీల తొలగింపులో ఇది రెండో సంఘటనగా చెబుతున్నారు. గతంలో హోంమంత్రి అనిత పీఏపైనా ఆరోపణలు రాగా, ఆమె తొలగించారు. ఇప్పుడు కొల్లు రవీంద్ర ఓఎస్డీపైనా అవే తరహా విమర్శలు రావడంతో ప్రభుత్వం సీరియస్ గా స్పందించింది అంటున్నారు.గనుల శాఖలో జేడీగా పనిచేస్తున్నప్పుడే రాజబాబుపై తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయనే ప్రచారం జరిగింది. అలాంటి అధికారిని ఓఎస్డీగా పెట్టుకోవాలని మంత్రి రవీంద్ర అనుకోవడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. కానీ, మంత్రి అవేవీ లక్ష్య పెట్టలేదని అంటున్నారు. రాజబాబు మాత్రమే ఓఎస్డీగా కావాలని మంత్రి రవీంద్ర కోరుకోవడం విమర్శలకు గురైంది. అయితే మంత్రి ఒత్తిడితో రాజబాబును ఓఎస్డీగా ప్రభుత్వం నియమించింది. ఈ పది నెలలో గనుల శాఖ పనితీరు, అప్పీల్ రివిజన్ కేసులపై అనేకానేక ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇవన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు పేషీకి చేరడంతో సమగ్ర నివేదిక ఇవ్వాలంటూ సీఎం ఆదేశించారు.తన పనితీరుపై ఏకంగా సీఎం చంద్రబాబు ఫోకస్ చేశారనే ప్రచారంతో రాజబాబు కూడా వెనక్కి తగ్గారు. కొద్ది రోజులుగా ఆయన తన కార్యాలయానికి కూడా రావడం మానేశారు. ప్రభుత్వం పక్కన పెట్టే అవకాశం ఉందన్న ప్రచారంతో ముందుగానే అప్రమత్తమై తానే తప్పుకుంటున్నట్లు ప్రచారం చేసుకున్నారు. కానీ, ప్రభుత్వమే ఉత్తర్వులు జారీ చేసింది.

# ఆనంద్‌పూర్ ధామ్‌లో ప్రధాని మోదీ పర్యటన.. దాని ప్రత్యేకతలు, చరిత్ర ఇదే



**మధ్యప్రదేశ్ :**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేడు మధ్యప్రదేశ్‌లోని అశోక్‌నగర్‌లో ఉన్న ఆనంద్‌పూర్ ధామ్‌లో వైశాఖి వేడుకల్లో పాల్గొన నున్నారు. ఈ సందర్భంగా ప్రధాని శ్రీ పరమహంస అద్వైత మఠాధిపతి గురు మహారాజ్, మహాత్మా శబ్ద ప్రేమానంద్‌జీ, ఇతర సాధువులను కలుసుకుంటారు. ఆనంద్‌పూర్ ధామ్ సేవా కార్యక్రమాల గురించి తెలుస ుకుంటారు. ఈ వైశాఖి వేడుకల్లో దాదాపు 20 వేల మంది భక్తులు పాల్గొంటారు.ఆనంద్‌పూర్ ధామ్ దేశవ్యాప్తంగా తన ప్రత్యేకతలకు ప్రసిద్ధి చెందింది. ఈ ఆశ్రమానికి ప్రత్యేక చరిత్ర ఉంది. గురు స్వరూప్ ఆనంద్ మహారాజ్ 1930లో ఆనంద్‌పూర్ ధామ్ ఆశ్రమాన్ని స్థాపించారు. ఈ ఆశ్రమంలో సొంత ఫైర్ బ్రిగేడ్, మూడు ప్రైవేట్ బస్ స్టాండ్‌లు, అందమైన తోట ఉన్నాయి. ఈ ఆశ్రమం 95 ఏళ్ల క్రితం ఒక చిన్న గుడిసెతో ప్రారంభమైంది. ఇప్పుడు మధ్యప్రదేశ్‌లోని ఈసగఢ్ సమీపంలో దాదాపు 1500 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఈ ఆశ్రమానికి ప్రపంచవ్యాప్తంగా అనుచరులు ఉన్నారు. ఆనంద్‌పూర్ ధామ్ పరమహంస అద్వైతానంద్ మహారాజ్ సమాధి స్థలం. ఆయన అద్వైత మతంలోని ముఖ్యమైన సాధువులలో ఒకరిగా పరిగణించబడతారు.ఆశ్రమం విశేషాలు1500 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ ఆశ్రమంలో ఐదుగురు గురువుల దేవాలయాలు ఉన్నాయి. ఇవి నాలుగు వైపులా సరస్సులతో అనుసంధానించబడి ఉన్నాయి. వ్యవసాయానికి ప్రత్యేక భూములు ఉన్నాయి. ఈ ఆశ్రమంలో సాధువులు, సాధ్వీలు కలిపి దాదాపు 1300 నుంచి 1500 మంది నివసిస్తున్నారు. ఈ ఆశ్రమంలో మూడు ప్రైవేట్ బస్ స్టాండ్‌లు, నాలుగు హెలిప్యాడ్‌లు (ప్రధాని కోసం నిర్మించారు), వాహనాల కోసం వర్క్‌షాప్, ఆధునిక యంత్రాలు, ఫైర్ బ్రిగేడ్, సీసీటీవీ నిఘా, ప్రైవేట్ సెక్యూరిటీ, శుభ్రమైన, విశాలమైన రోడ్లు, అందమైన పార్కు కూడా ఉన్నాయి. ప్రారంభంలో ఈ ఆశ్రమం చిన్న ప్రదేశంలో ఉండేది. ఇప్పుడు అనేక ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇక్కడ ఆంగ్లేయుల కాలంలోనే మహారాజులు వచ్చారు. ఆశ్రమంపై ప్రజల్లో విశ్వాసం పెరిగే కొద్దీ, అది సంపన్నమైంది. 1954లో ఆనంద్‌పూర్ ధామ్ ట్రస్ట్ కూడా స్థాపించబడింది. ఈ ట్రస్ట్ ఆశ్రమం స్థిర, చరాస్తులను చూసుకుంటుంది. ట్రస్ట్ ద్వారా పాఠశాలలు, ఆసుపత్రులు కూడా నడుస్తున్నాయి.ప్రధాని మోదీ పర్యటనఇది ఆశ్రమం ప్రైవేట్ కార్యక్రమం కాబట్టి, ఇక్కడ బహిరంగ సభ ఉండదు. ప్రధాని మోదీ ప్రజలను కలవరు. ప్రధాని రాక కోసం ఆశ్రమంలో నాలుగు హెలిప్యాడ్‌లు నిర్మిస్తున్నారు. ప్రధాని కార్యక్రమంలో వెళ్లిపోతారు.

# ఓర్నాయనో.. జంతువులను దత్తత తీసుకోవాలంటే ఇంత ప్రాసెస్ ఉంటుందా

**హైదరాబాద్ :**నేడు మనదేశంలో చాలా మంది తమ ఇళ్లలో జంతువులను పెంచుకుంటున్నారు. ఎక్కువగా పెంచుకునే జంతువులలో కుక్కలు, పిల్లులు ఉన్నాయి. మారుతున్న కాలంలో జంతువుల సంరక్షణ, పెంపకం పద్ధతులలో మార్పులు వచ్చాయి. నేడు చాలా ఇళ్లలో డాగ్ పేరెంటింగ్ లేదా క్యాట్ పేరెంటింగ్ ప్రారంభమైంది. ఇందులో ప్రజలు వాటిని కేవలం జంతువులుగా కాకుండా కుటుంబ సభ్యునిగా చూసుకుంటారు. ఈ నేపథ్యంలో 'నేషనల్ పెట్ డే' సందర్భంగా జంతువులను దత్తత తీసుకునే ప్రక్రియ గురించి తెలుసుకుందాం.భారతదేశంలో మీరు ఏదైనా వీధి జంతువు (కుక్క/పిల్లి) మొదలైన వాటిని మీ ఇంట్లో పెంచుతూ ఆశ్రయం ఇస్తుంటే, దీని కోసం నమోదు తప్పనిసరి కాదు. అయితే, కొన్ని నగరాల్లో ప్రమాదకరమైన జాతుల కుక్కలను పెంచడానికి మునిసిపల్ కార్పొరేషన్‌లో నమోదు తప్పనిసరి. యానిమల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ లేదా నుండి ఏదైనా కమ్యూనిటీ జంతువును దత్తత తీసుకోవాలని ఆలోచిస్తుంటే ఈ ప్రక్రియ చాలా క్లిష్టంగా ఉంటుంది.జంతువులను దత్తత తీసుకోవడానికి అవసరమైన విషయాలుభారతదేశంలో కమ్యూనిటీ జంతువులను దత్తత తీసుకోవడానికి ప్రభుత్వం కొన్ని ప్రమాణాలను నిర్దేశించింది. దీని కోసం ప్రోటోకాల్‌లు రూపొందించారు. వాటిని



తప్పనిసరిగా పాటించాలి. యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా ప్రకారం.. పెంపుడు జంతువులను దత్తత తీసుకోవాలనుకునే వ్యక్తి వయస్సు 18 ఏళ్లు పైబడి ఉండాలి. వ్యక్తి మానసిక సమతుల్యత కలిగి ఉండాలి. జంతువుల సంరక్షణ, నిర్వహణలో వ్యక్తి పూర్తిగా సమర్థుడై ఉండాలి. ఇందులో జంతువులకు తగిన పోషణ, పశువైద్యం, ఆవాసం వంటివి ఉంటాయి.అవసరమైన పత్రాలుఏదైనా జంతువును దత్తత తీసుకోవాలనుకుంటే యానిమల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ లేదా %ఆాజూా% ముందు అనేక పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది:మీ ఇంట్లో జంతువుకు తగిన స్థలం ఉందో లేదో నిర్ధారించడానికి యానిమల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ లేదా సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ టు యానిమల్స్ మీ ఇంటిని పరిశీలిస్తుంది. లి లి వీడియో కాల్ ద్వారా కూడా ఇంటిని తనిఖీ చేయవచ్చు.మీరు దత్తత తీసుకుంటున్న జంతువును పశు వైద్య పరీక్ష కోసం తీసుకువెళతారు. టీకాలు, ఇతర చికిత్సలు అందించబడతాయి.జంతువు పెద్దదైతే దత్తత తీసుకునే ముందు దానికి స్టెరిలైజేషన్ చేయించాలి.మీరు జంతువును దత్తత తీసుకున్న యానిమల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ లేదా జంతువు జాతి, దాని వయస్సును పేర్కొంటూ ధృవీకరణ పత్రాన్ని జారీ చేస్తుంది.ప్రక్రియ పూర్తయిన తర్వాత మీరు జంతువును దత్తత తీసుకోవచ్చు.గుర్తుంచుకోవలసిన విషయాలుమీరు అపార్ట్‌మెంట్‌లో లేదా బహుళ అంతస్తుల ఇంట్లో నివసిస్తుంటే, జంతువు పారిపోయి పడిపోయే ప్రమాదం ఉంటే, ఇంటి బాల్కనీ లేదా కిటికీలకు వల వేయాలి.ఇంటి తనిఖీ సమయంలో, విద్యుత్ పరికరాలు, హానికరమైన మొక్కలు లేదా పదునైన వస్తువులు వంటి జంతువు ప్రాణాలకు హాని కలిగించే వస్తువులు ఏవీ లేకుండా చూసుకోవాలి.మీ ఇంట్లో పెంపుడు జంతువులకు ఎల్లప్పుడూ శుభ్రమైన తాగునీరు అందుబాటులో ఉం డాలి .పెంపుడు జంతువులకు వాటి జాతికి అనుగుణంగా ఆహా రం అందించాలి.కుక్కలను రోజుకు కనీసం రెండుసార్లు నడపాలి.

# జపాన్ లో జపనీస్ గా.. మల్లారెడ్డి లుక్



**జపాన్ :**రోమ్ లో ఉంటే రోమన్ లా ఉండాలంటారు.. ఇప్పుడు జపాన్ వెళ్లిన మన మాజీ మంత్రి మల్లారెడ్డి జపనీస్ గా మారిపోయారు. జపాన్ సంప్రదాయ లక్ లో మల్లారెడ్డి దంపతులు ఫొటోలు దిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్ గా మారింది. ఆయన లుక్ ఇప్పుడు అదిరిపోయింది. సోషల్ మీడియాలో ఫుల్ రెస్పాన్స్ వస్తోంది. మల్లారెడ్డి మీరు సూపర్ అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

మాజీ మంత్రి , బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రస్తుతం తన కుటుంబంతో కలిసి జపాన్ లో విహరిస్తున్నారు. సెలవులను ఆస్వాదిస్తూ, జపాన్ లోని అందమైన ప్రదేశాలను సందర్శిస్తున్నారు. అక్కడి సంస్కృతి, ప్రకృతిని చూసి మురిసిపోతున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన ఫోటోలు , వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. మల్లారెడ్డి జపాన్ లోని వివిధ నగరాల్లో పర్యటిస్తూ అక్కడి విశేషాలను తెలుసుకుంటున్నారు. ట్రైన్ స్టేషన్లు, పార్కులు, ముఖ్యమైన పర్యాటక ప్రదేశాలలో ఆయన స్థానిక ప్రజలతో కలిసి ఫోటోలు దిగుతున్నారు. ఈ ఫోటోలు ఆయన అభిమానుల నుండి విశేషమైన స్పందనను అందుకుంటున్నాయి. మల్లారెడ్డి ఎక్కడికి వెళ్లినా అక్కడి ప్రజలతో కలుపుగోలుగా ఉంటుండటంతో ఆయన పర్యటన అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.ఈ పర్యటన మల్లారెడ్డికి కొత్త అనుభవాలను అందిస్తోంది. జపాన్ యొక్క అధునాతన సాంకేతికత, రవాణా వ్యవస్థ, ప్రజల జీవన విధానం ఆయనను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా జపాన్ యొక్క బుల్లెట్ ట్రైన్ ప్రయాణం ఆయనకు ఒక ప్రత్యేకమైన అనుభూతినిచ్చింది. బుల్లెట్ రైలు ఎక్కడానికి ముందు ఆయన దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.జపాన్ లోని వృద్ధుల పట్ల చూపించే గౌరవం, అక్కడి ప్రజల సమర్థత, మరియు వారి ఆలోచనా విధానం గురించి మల్లారెడ్డి ఎంతో సంతోషంగా మాట్లాడుతున్నారు.మొత్తానికి మల్లారెడ్డి జపాన్ పర్యటన ఆయనకు ఒక మరపురాని అనుభవాన్ని ఇవ్వడమే కాకుండా, ఆయన అభిమానులకు కనువిందు చేస్తోంది. సోషల్ మీడియాలో ఆయన ఫోటోలు మరియు వీడియోలు విస్తృతంగా షేర్ అవుతూ ఆయన పర్యటనను మరింత ప్రత్యేకంగా మారుస్తున్నాయి. స్థానిక ప్రజలతో చాటుతున్నాయి.

# జైపూర్ నుండి కాన్పూర్ వరకు.. నగరాల పేర్ల చివర 'పూర్' ఎందుకు వచ్చింది

**జైపూర్ :**భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం. ఇక్కడ వివిధ మతాలు, కులాల ప్రజలు నివసిస్తున్నారు. స్వాతంత్ర్యానికి ముందు ఇది వేర్వేరు రాజ్యాలుగా విభజించబడింది. వీటిని ఇప్పుడు రాష్ట్రాలు అంటున్నారు. మీరు ఒక విషయం గమనించినట్లయితే, ఇక్కడ వేర్వేరు రాష్ట్రాలు ఉన్నప్పటికీ వాటి నగరాల పేర్ల చివర 'పూర్' ఉంటుంది. జబల్పూర్, రాయపూర్, కాన్పూర్, జైపూర్, షాజహాన్పూర్, సహరాన్పూర్, ఉదయపూర్ మొదలైనవి. కానీ నగరాల పేర్ల చివర 'పూర్' ఎందుకు ఉంటుందని ఎప్పుడైనా ఆలోచించారా? పూర్వీకులు చాలా నగరాల పేర్ల చివర 'పూర్' చేర్చాలని ఎందుకు అనుకున్నారు.నగరాల చివర 'పూర్' చేర్చే సంప్రదాయం శతాబ్దాల నాటిది. కానీ చాలా మందికి 'పూర్' అంటే ఏమిటో తెలియదు. వాస్తవానికి, 'పూర్' అంటే నగరం లేదా కోట. ఏ నగరం చివర 'పూర్' ఉంటుందో, ఆ నగరంలో లేదా దాని పరిసరాల్లో కోటలు ఉంటాయి.'పూర్' అనే పదం




ఎక్కడ నుండి వచ్చింది?'పూర్' ఒక సంస్కృత పదం. దీని ప్రస్తావన ఋగ్వేదంలో కూడా ఉంది. ప్రాచీన కాలంలో, రాజులు తమ రాజ్యాల పేర్ల చివర 'పూర్' అనే పదాన్ని ఉపయోగించేవారు. రాజస్థాన్ రాజు జైసింగ్ జైపూర్ కోసం 'పూర్' అనే పదాన్ని ఉపయోగించడానికి ఇదే కారణం కావచ్చు. ఈ సంప్రదాయం చాలా పురాతనమైనది అయినప్పటికీ, ఇది శతాబ్దాలుగా కొనసాగుతోంది. మహాభారత కాలంలో కూడా హస్తినాపురం కోసం 'పూర్' అనే పదాన్ని ఉపయోగించారు. కాలక్రమేణా, ఈ సంప్రదాయం నేటికీ కొనసాగుతోంది.'ఆబాద్' అనే పదం నగరాలకు ఎలా జోడించబడింది?'పూర్' కాకుండా, 'ఆబాద్' అనే పదం కూడా తరచుగా వినబడుతుంది. ఉదాహరణకు హైదరాబాద్, ఫైజాబాద్, అహ్మదాబాద్. కాబట్టి 'ఆబాద్' అనే పదానికి అర్థం ఏమిటి , అది ఈ నగరాలకు ఎలా జోడించారు ? పర్షియన్ భాషలో 'ఆబాద్' అంటే నీరు. అంటే వ్యవసాయం చేయగలిగే, జీవనోపాధి కోసం నీరు లభించే నగరం, రాష్ట్రం లేదా గ్రామం. మొఘల్ కాలంలో రాజు నగరాన్ని స్థాపించాలనుకుంటే, అతను తన పేరుతో 'ఆబాద్'ని జోడించేవాడని కూడా చెబుతారు. తద్వారా మొఘల్ సామ్రాజ్యం ముద్ర అక్కడ కనిపిస్తుంది.

# సొంతింటి కల మరింత దూరం హైదరాబాద్‌లో చుక్కలు చూపిస్తున్న ధరలు



**హైదరాబాద్ :**హైదరాబాద్‌లో సొంతింటి కల మరింత భారంగా మారుతోంది! నగరం నలువైపులా విస్తరిస్తున్నా, ఇళ్ల ధరలు మాత్రం చుక్కలనంటుతున్నాయి. ఔటర్ రింగ్ రోడ్డు దాటి రీజనల్ రింగ్ రోడ్డు వరకు డిమాండ్ పెరిగిపోవడంతో, భూముల ధరలు కోట్లలో పలుకుతున్నాయి. తాజాగా విడుదలైన ఒక కీలక రిపోర్ట్ హైదరాబాద్‌లో ఇళ్ల ధరల పరిస్థితిని కళ్లకు కట్టినట్టు చూపిస్తోంది. చదరపు అడుగు ధర ఎంత ఉందో తెలిస్తే షాక్ అవ్వడం ఖాయం.హైదరాబాద్ మహానగరం శరవేగంగా విస్తరిస్తోంది. ఔటర్ రింగ్ రోడ్డును దాటి ఇప్పుడు రీజనల్ రింగ్ రోడ్డు వరకు తన పరిధిని పెంచుకుంటోంది. ఈ నేపథ్యంలో, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాంతాల్లో ఇళ్ల, మరియు భూములకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ప్రభుత్వం వేలం వేస్తున్న భూములు సైతం కోట్లలో పలుకుతున్నాయి. ఇక ప్రైవేటుగా ఉన్న స్థలాల ధరలు చూస్తే సామాన్యుడికి చుక్కలు కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఒక ప్రముఖ స్థిరాస్తి డేటా అనలిటిక్ సంస్థ ప్రాప్ ఈక్విటీ విడుదల చేసిన నివేదిక కీలక విషయాలను వెల్లడించింది. ఈ నివేదిక హైదరాబాద్‌తో సహా దేశంలోని 9 ప్రధాన నగరాల్లో కొత్తగా ప్రారంభించిన గృహ నిర్మాణ ప్రాజెక్టుల్లో ఇళ్లు, ఫ్లాట్ల సగటు ధరల వివరాలను అందించింది.ప్రాప్ ఈక్విటీ నివేదిక ప్రకారం, దేశంలోని 9 ప్రధాన నగరాల్లో కొత్తగా ప్రారంభమైన గృహ నిర్మాణ ప్రాజెక్టుల్లో ఫ్లాట్ల సగటు ధర 9 శాతం మేర పెరిగింది. నిర్మాణ సామగ్రి వ్యయాలు పెరగడం దీనికి ప్రధాన కారణమని తెలుస్తోంది. 2024–25 ఆర్థిక సంవత్సరంలో ఈ 9 నగరాల్లో నివాస గృహాల సగటు చదరపు అడుగు ధర రూ. 13,197కు చేరుకుందని నివేదిక వెల్లడించింది.

# టెక్నాలజీ, టారిఫ్‌లు: ప్రపంచ రాజకీయాల్లో పెనుమార్పులు

**అమెరికా:**ప్రపంచ భౌగోళిక రాజకీయాల్లో ఇప్పుడు రెండు అంశాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అవే టెక్నాలజీ , టారిఫ్‌లు . ఈ రెండింటి ప్రాధాన్యతను వివరిస్తూ భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారాయి. ఢిల్లీలో జరిగిన కార్నెగీ గ్లోబల్ టెక్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడుతూ, ఈ రెండు 'టి'ల మధ్య ఉన్న సంబంధాన్ని విశ్లేషించారు.ప్రస్తుత పరిస్థితుల్లో టెక్నాలజీ, టారిఫ్‌లు ప్రపంచాన్ని శాసిస్తున్నాయా అనే ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది. జైశంకర్ మాటలను బట్టి చూస్తే, ఈ రెండు అంశాలు ప్రపంచ రాజకీయాలను,



ఆర్థిక వ్యవస్థలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని స్పష్టమవుతోంది. ఆయన ఈ పరిస్థితిని ఒక అవకాశంగా చూడటం విశేషం.జైశంకర్ తన ప్రసంగంలో అమెరికా గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచంతో అమెరికా అనుసంధానమయ్యే విధానంలో వస్తున్న మార్పులు, ముఖ్యంగా టెక్నాలజీ రంగంలో దాని ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుందని ఆయన అన్నారు. అమెరికా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కావడంతో పాటు.. ఆ దేశం సాధిస్తున్న సాంకేతిక పురోగతి ప్రపంచవ్యాప్తంగా మార్పులకు నాంది పలుకుతోంది. "మేక్ అమెరికా గ్రేట్ అగైన్" నినాదానికి, చేశారు.

## మూడు రోజుల్లోనే రూ. 5670 పెరిగిన బంగారం ధర.. కొనాలంటే లోన్ తీసుకోవాలేమో



**హైదరాబాద్ :**బంగారం కొనాలనుకున్న వారికి బ్యాడ్ న్యూస్.. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో పసిడి ధరలు ఊహించని విధంగా పెరిగిపోతున్నాయి. కేవలం మూడు రోజుల్లోనే వేలల్లో పెరుగుదల నమోదు కావడంతో కొనుగోలుదారులు షాక్‌కు గురవుతున్నారు. ఇంతకీ ఎందుకీ పెరుగుదల? రానున్న రోజుల్లో ధరలు ఎలా ఉండబో తున్నాయి? సామాన్యుడిపై దీని ప్రభావం ఎలా ఉండనుంది? అనే విషయాలు తెలుసుకుందాం.హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. గత మూడు రోజులుగా కొనసాగుతున్న పెరుగుదలతో, ధరలు ఊహించని స్థాయికి చేరుకున్నాయి. తాజాగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ. 1850 పెరిగి రూ. 87,450కి చేరింది. అదేవిధంగా, 24 క్యారెట్ల 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర కూడా భారీగా పెరిగింది. రూ. 1870 పెరుగుదలతో ప్రస్తుతం రూ. 95,400 వద్ద ట్రేడ్ అవుతోంది.బంగారంతో పాటు వెండి ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయి. కిలో వెండి ధర నిన్నటితో పోలిస్తే రూ. 1,000 పెరిగి ప్రస్తుతం రూ. 1,08,000కు చేరుకుంది. కేవలం మూడు రోజుల్లోనే తులం బంగారంపై రూ. 5670, కేజీ వెండిపై రూ. 5000 పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఈ స్థాయిలో ధరలు పెరగడానికి అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, ఇతర ఆర్థిక కారణాలు ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. అయితే, సామాన్యులకు ఇది మరింత భారంగా మారే అవకాశం ఉంది. పసిడి, వెండి కొనాలనుకునేవారు ఈ ధరల పెరుగుదలను చూసి నిరాశ చెందుతున్నారు. రానున్న రోజుల్లో ధరలు మరింత పెరుగుతాయా లేదా స్థిరంగా ఉంటాయా అనేది వేచి చూడాలి.

## ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో మార్పులు.. 1:1 నిష్పత్తిలో ధృవీకరణ పత్రాల పరిశీలన



**హైదరాబాద్ :**తెలంగాణలో నిరుద్యోగులకు శుభవార్త రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కీలక సంస్కరణలు చేపట్టింది. ఈ సంస్కరణల ద్వారా ఉద్యోగాల భర్తీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని టీజీపీఎస్సీ లక్ష్యంగా పెట్టుకుంది.ఇకపై ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో 1:1 నిష్పత్తిలో ధృవీకరణ పత్రాల పరిశీలన నిర్వహించనున్నారు. అంటే, ఒక పోస్టుకు ఒక అభ్యర్థిని మాత్రమే ధృవీకరణ పత్రాల పరిశీలనకు పిలుస్తారు. గతంలో 1:2 లేదా 1:3 నిష్పత్తిలో అభ్యర్థులను పిలిచేవారు. దీనివల్ల ధృవీకరణ పత్రాల పరిశీలనకు ఎక్కువ సమయం పట్టేది. నియామక ప్రక్రియ ఆలస్యమయ్యేది. కొత్త విధానం ద్వారా నియామక ప్రక్రియ వేగవంతం అవుతుంది. ఈ సంస్కరణను తొలుత గ్రూప్–1, శిశు సంక్షేమ శాఖల పోస్టుల నియామకాల్లో అమలు చేయనున్నారు. ఆ తర్వాత ఇతర ప్రభుత్వ శాఖల పోస్టుల నియామకాల్లో కూడా ఈ విధానాన్ని అమలు చేస్తారు.ఇంటర్వ్యూల రద్దు ఉద్యోగ నియామకాలలో మరో కీలక మార్పు. ఇంటర్వ్యూల వల్ల నియామక ప్రక్రియలో పారదర్శకత లోపిస్తుందని, అర్హులైన అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని టీజీపీఎస్సీ భావిస్తోంది. ఈ కారణంగానే ఇంటర్వ్యూలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ సంస్కరణల ద్వారా నియామక ప్రక్రియ వేగవంతం అవుతుంది, పారదర్శకత పెరుగుతుంది. అర్హులైన అభ్యర్థులకు న్యాయం జరుగుతుంది. సమయం ఆదా అవుతుంది. ఈ సంస్కరణల ద్వారా తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియలో సమూల మార్పులు వస్తాయని టీజీపీఎస్సీ భావిస్తోంది.

## తెలంగాణకు భారీ వర్ష సూచన ఆ జిల్లాలకు హెచ్చరికలు



**హైదరాబాద్ :**తెలంగాణ ప్రజలకు బిగ్ అలర్ట్. రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు శుక్ర, శనివారాల్లో వడగండ్ల వాన కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, నల్గొండ, రంగారెడ్డి, సూర్యాపేట, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని అధికారులు స్పష్టం చేశారు.ఇక కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాలో శుక్రవారం భారీ వర్షం పడే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. మరోవైపు గురువారం పిడుగుపాటు గురై రాష్ట్రంలోని వేర్వేరు చోట్ల ఇద్దరు మరణించారు.జనగామ జిల్లా లింగాలగణపురం మండలం నేలపోగులలో మందాడి రవీందర్ రెడ్డి అనే రైతు పిడుగు పడి మృతి చెందారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం సిద్ధాపూర్‌లో సంతోష్ అనే విద్యార్థి పిడుగుపాటుతో మరణించాడు. కొండాపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన సంతోష్ అనే విద్యార్థి కూడా పిడుగుపాటుతో మృతి చెందాడు.మరోవైపు ఏప్రిల్ 13 నుంచి 16 వరకు రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ రోజుల్లో ఎలాంటి హెచ్చరికలు లేవని స్పష్టం చేసింది. అయితే ఆదివారం నుంచి రాష్ట్రంలో ఉష్ణోగ్రతల్లో మార్పులు ఉండనున్నాయి. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ పేర్కొంది.

## టీటీడీ గోశాలల్లో ఆవులు చనిపోతున్నాయా

**అమరావతి :**ఏపీలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నిర్వహిస్తున్న గోశాలల్లో గత మూడు నెలల్లో 100 ఆవులు చనిపోయినట్లు వైసీపీ ఇవాళ సంచలన ఆరోపణలు చేసింది. గోవుల నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల, వాటికి తిండి పెట్టకపోవడం వల్ల ఆవులు భారీగా మృత్యువాత పడుతున్నట్లు వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. దీంతో ఒక్కసారిగా కలకలం రేగింది. టీటీడీ గోమాతల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న ఆరోపణలు వచ్చాయి. దీనిపై టీటీడీ స్పందించింది.గత మూడు నెలల్లో తమ గోశాలల్లో 100 ఆవులు చనిపోయాయంటూ కొందరు సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు టీటీడీ ఇవాళ ప్రకటించింది. ఈ ప్రచారంలో ఎంతమాత్రం నిజం లేదని తేల్చిచెప్పేసింది. కొందరు దురుద్దేశంతో చేస్తున్న ఈ ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు తెలిపింది. సోషల్ మీడియాలో చనిపోయినట్లు చూపిస్తున్న ఆవులు టీటీడీ గోశాలల్లోవి కాదని తెలిపింది. భక్తుల మనోభావాల్ని దెబ్బతీసే ఉద్దేశంతో కొందరు ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని మండిపడింది. ఇలాంటి ఫేక్ ప్రచారాలు నమ్మొద్దని భక్తుల్ని



కోరింది.మరోవైపు టీటీడీపై వైయస్ఆర్సిపి తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి నారా లోకేష్ విమర్శించారు, జగన్ మోహన్ రెడ్డి పార్టీ పవిత్ర సంస్థలను కించపరుస్తోందని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ పవిత్ర తిరుమల తిరుపతి దేవస్థానాలపై చేసిన నకిలీ ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. టిటిడి గోశాలలలో ఆవుల మరణాలకు సంబంధించి సోషల్ మీడియాలో నిరాధారమైన, దురుద్దేశపూరిత వాదనలను లోకేష్ ఎక్స్ లో ఖండించారు.ఈ ఆరోపణలలో నిజం లేదని లోకేష్ స్పష్టం చేశారు. టిటిడి ఇప్పటికే వాస్తవాలతో కూడిన ప్రకటన విడుదల చేసిందని పేర్కొన్నారు. ఈ తప్పుడు కథనానికి భక్తులు బలైపోవద్దని కోరుతూ, ప్రజలను తప్పుదారి పట్టించడానికి, రెచ్చగొట్టడానికి వైయస్ఆర్సిపి ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తోందని నారా లోకేష్ ఆరోపించారు. రాజకీయ లాభం కోసం పవిత్ర సంస్థలను దోపిడీ చేయడం సిగ్గుచేటు,

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మళ్లీ రాజ్యసభకు సాయిరెడ్డి నిర్ణయం మార్పు, పార్టీ ఫిక్స్

**అమరావతి :**ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కూటమిలో కొనసాగుతూనే బీజేపీ వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటోంది. సొంతంగా బలం పెంచుకోవటం పైన ఫోకస్ చేసింది. ఏపీ కేంద్రంగా జాతీయ స్థాయి వరకు పదవుల ఖరారులో కొత్త ప్రణాళికలు అమలు చేస్తోంది. ఏపీలో ప్రస్తుతం నెలకున్న పరిస్థితులను తమకు అనుకూలంగా మలచుకోవాలని భావిస్తోంది. అందులో భాగంగా ఢిల్లీ కేంద్రంగా కీలక మంత్రాంగం సాగుతోంది. రాజకీయాల నుంచి నిష్క్రమిస్తున్నట్లుగా ప్రకటించిన సాయిరెడ్డికి బీజేపీ నుంచి బిగ్ ఆఫర్ వచ్చినట్లు సమాచారం. ఈ వ్యవహారం ఇప్పుడు కూటమిలో ఆసక్తికర చర్చగా మారింది.బీజేపీ కొత్త వ్యూహంఏపీలో బీజేపీ వ్యూహాత్మక ఎత్తుగడలు వేస్తోంది. జాతీయ అధ్యక్షుడు.. ఏపీ బీజేపీ అధ్యక్ష నియామక ప్రక్రియలో భాగంగా కొత్త నిర్ణయాల దిశగా కసరత్తు



చేస్తోంది. కూటమిలో కొనసాగుతూనే సొంతంగా తమ బలం పెంచుకోవటమే లక్ష్యంగా కార్యాచరణకు తుది రూపు ఇస్తోంది. వైసీపీలో ముఖ్య నేతగా వ్యవహరించిన మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. తాను ఏ పార్టీలో నూ చేరటం లేదని... వ్యవసాయం చేసుకుంటానని ప్రకటించారు. జగన్ కోటరీ అంటూ వైసీపీ ముఖ్య నేతలను టార్గెట్ చేసారు. జగన్ హయాంలో అక్రమాలు జరిగాయనే ఆరోపణల వేళ.. మద్యం, కాకినాడ పోర్టులో పార్టీలోని ముఖ్యుల పేర్లను ప్రస్తావిస్తూ కీలక వ్యాఖ్యలు చేసారు. కాగా, రాజ్యసభ సభ్యత్వానికి సాయిరెడ్డి రాజీనామా చేసారు.వైసీపీకి రాజీనామా చేసే సమయంలోనే సాయిరెడ్డి బీజేపీ నేతలతో టచ్ లోకి వెళ్లారనే ప్రచారం సాగింది. కాగా, సాయిరెడ్డి తాన ఏ పార్టీలో చేరటం లేదని తేల్చి చెప్పారు. ఇప్పుడు ఢిల్లీ కేంద్రంగా సాయిరెడ్డి బీజేపీ లోకి ఎంట్రీ ఇవ్వటానికి రంగం సిద్దమైనట్లు పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. బీజేపీ నేతల్లోనే ఈ చర్చ మొదలైంది. ఏపీలో సాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానం తిరిగి బీజేపీ నుంచి సాయిరెడ్డికే కేటాయించనున్నట్లు చెబుతున్నారు. సాయిరెడ్డి రాజీనామా చేసిన స్థానం బీజేపీకి దక్కేలా ఇప్పటికే కూటమిలో నిర్ణయం జరిగింది. వైసీపీ ఎంపీ ఆర్ క్రిష్ణయ్య రాజీనామా చేసి తిరిగి బీజేపీ నుంచి ఎన్నికైన విధంగానే సాయిరెడ్డి విషయంలో జరగనుందని ఢిల్లీలోని బీజేపీ నేతల సమాచారం. అయితే, సాయిరెడ్డి కూటమి పార్టీల్లో చేరిక పైన టీడీపీ నుంచి అభ్యంతరం వ్యక్తం అవుతున్నట్లు చెబుతున్నారు.తిరిగి రాజ్యసభకుసాయిరెడ్డి వైసీపీ వీడిన సమయంలోనే బీజేపీలో చేరుతారనే ప్రచారం సాగింది. అయితే, కూటమి లో కీలక భాగస్వామిగా ఉన్న చంద్రబాబు ఆయన రాక పైన అభ్యంతరం వ్యక్తం చేసినట్లు పార్టీ నేతల సమాచారం. వైసీపీలో నెంబర్ టూగా..తమ ను ఇబ్బంది పెట్టిన సాయిరెడ్డికి అవకాశం ఇవ్వ ద్దని సూచించినట్లు అప్పట్లోనే బీజేపీ నేతలుచెప్పుకొచ్చారు.

## ఏపీలో రేషన్ కార్డుకు ఈకేవైసీ అయ్యిందా లేదా



**అమరావతి :**ఏపీలో ఇప్పుడు ఎక్కడ చూసినా కొత్త రేషన్ కార్డుల చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత అప్పటికే ఉన్న రేషన్ కార్డుల్ని రద్దు చేసి తమ ప్రభుత్వ ముద్రతో కొత్త రేషన్ కార్డుల్ని జారీ చేయడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో ఇప్పుడు కూటమి ప్రభుత్వంలోనూ కొత్త రేషన్ కార్డుల జారీ కోసం లబ్దిదారులు ఎదురుచూస్తున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఇది పూర్తి కాగానే రేషన్ కార్డులు జారీ ప్రారంభం కానుంది. అయితే కొత్త రేషన్ కార్డులకు కీలకమైన ఈకేవైసీ ప్రక్రియపై లబ్దిదారుల్లో చాలా చోట్ల అవగాహన లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఈకేవైసీ చేయించుకునే గడువును గత నెలలో ముగిసినా ఈ నెలాఖరు వరకూ పెంచారు. ఇలా ఈకేవైసీ చేయించుకునే వారి కోసం ప్రభుత్వం ఆన్ లైన్లో తమకు ఈకేవైసీ అయ్యిందో లేదో చెక్ చేసుకునే ఆప్షన్ ను ఇచ్చింది. పౌరసరఫరాల శాఖ వెబ్ సైట్ లో ఈ మేరకు ఈకేవైసీ చెక్ చేసుకునే ఆప్షన్ ఇచ్చారు. అలాగే దీన్ని ఎలా చెక్ చేసుకోవాలో కూడా అధికారులు లబ్దిదారులకు వివరిస్తున్నారు.ఇలా ఈకేవైసీ ఆన్ లైన్ లో చెక్ చేసుకోవాలనుకునే వారు ముందుగా గూగుల్ క్రోమ్ లేదా మరేదైనా బ్రౌజర్ లోకి వెళ్లి ఈపీడీఎస్ 1 అని టైప్ చేసి ఎంటర్ క్లిక్ చేస్తే గూగుల్ సెర్చ్ లో ఈపీడీఎస్ 1 వెబ్ సైట్ కనిపిస్తుంది. దాన్ని క్లిక్ చేస్తే పౌరసరఫరాలశాఖ వెబ్ సైట్ ఓపెన్ అవుతుంది. అందులో పైన డాష్ బోర్డు ఆప్షన్ లోకి వెళ్లాలి. అక్కడ రేషన్ కార్డు అనే ఆప్షన్ కనిపిస్తుంది. ఇందులో ఆరు రకాల ఆప్షన్లు ఉన్నాయి. వీటిలో ఈపీడీఎస్ అప్లికేషన్ సెర్చ్ లేదా రైస్ కార్డు సెర్చ్ ఆప్షన్ లోకి వెళ్లాలి.అక్కడ రేషన్ కార్డు లేదా రైస్ కార్డు ఆప్షన్ కనిపిస్తుంది. అక్కడ మీ రేషన్ కార్డు లేదా రైస్ కార్డు నంబర్ ఎంటర్ చేసి సెర్చ్ చేస్తే ఈకైవైసీ అయ్యిందో లేదో కనిపిస్తుంది. అయితే సరి. కాకపోతే మాత్రం
ఈ నెలాఖరులోపు ఈకేవైసీ చేయించుకోవాలని అధికారులు కోరుతున్నారు. ఇప్పటికే నెల రోజుల గడువు పొడిగించారు కాబట్టి మరోసారి గడువు పొడిగింపు ఉండకపోవచ్చు. ఈ ప్రక్రియ పూర్తి చేసి కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం సిద్ధమవుతోంది.

## ఇంటర్ పదో తరగతి పరీక్ష రాసిన విద్యార్ధులకు బిగ్ అప్డేట్



**హైదరాబాద్ :**ఫలితాల వెల్లడి పైన బిగ్ అప్డేట్ వచ్చింది. ఇప్పటికే మూల్యాంకనం పూర్తయింది. ఇక విద్యార్థుల మార్కుల కంప్యూటరీకరణ ప్రాసెస్ కూడా దాదాపు చివరి దశకు చేరుకుంది. జవాబు పత్రాలను మూడేసి సార్లు పరిశీలిం చడం తో పాటు కోడింగ్, డీకోడింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. ఫలితాలు సులభంగా తెలుసు కునేందుకు పలు ఆప్షన్లను విద్యార్థుల కోసం సిద్ధం చేస్తున్నారు. రెండు రాష్ట్రాల్లోనూ దాదాపు ఒకే సమయంలో ఇంటర్ - పదో తరగతి ఫలితాలు వెల్లడి కానున్నాయి.ఇంటర్ ఫలితాలుఇంటర్ - పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఫలితాల కోసం ఉత్కంఠగా చూస్తున్నారు. ఏపీలో మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పరీక్షలు జరిగాయి. మొత్తం 25 కేంద్రాల్లో మార్చి 17 నుంచి మూల్యాంకన ప్రక్రియ ప్రారంభించగా మొత్తం నాలుగు విడుతల్లో పూర్తి చేశారు.

# సొర కోసం ఎర వేస్తున్నారా ఐటీడీపీ కార్యకర్త అరెస్టు వెనుక భారీ వ్యూహం



**హైదరాబాద్ :**సొర పట్టాలంటే ఎర వేయాలి.. ఇది సినిమా డైలాగే కావొచ్చు. వాస్తవం కూడా అదే.. ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ అరెస్టు వ్యవహారం కూడా ఇంచుమించు ఇలానే చూడాలా? అనే చర్చ జరుగుతోంది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సతీమణి వైఎస్ భారతిపై అభ్యంతర వ్యాఖ్యలు చేసిన కిరణ్ ను ఆఘమేఘాలపై అరెస్టు చేయించిన ప్రభుత్వం.. వైసీపీలోని కొందరు ముఖ్యమైన వ్యక్తులను కటకటాల వెనక్కి పంపేందుకు ఈ కేసును ఉపయోగించుకునే అవకాశాలు ఉన్నాయనే అనుమానిస్తున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ సోషల్ మీడియాను పూర్తిస్థాయిలో అదుపు చేయాలని చూసింది. వరుస అరెస్టులతో హడలెత్తించింది. సామాన్య కార్యకర్త నుంచి సినీ నటుడు, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ పోసాని వరకు అన్ని స్థాయిల్లోనూ వైసీపీ సోషల్ మీడియాపై ఉక్కుపాదం మోపింది. ఇక రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్ వంటివారు ఇప్పటికీ బెయిల్ తెచ్చుకోలేక జైలులోనే మగ్గిపోతున్నారు. ఇదే సమయంలో బహిరంగ క్షమాపణలు వేడుకున్న సినీనటి శ్రీరెడ్డి వంటివారిని క్షమించి వదిలేసింది. కానీ, తన కార్యకర్త చేబ్రోలు కిరణ్ విషయంలో ప్రభుత్వం కఠిన వైఖరి వ్యవహరించింది. అనుచిత వ్యాఖ్యలు చేసిన గంటల వ్యవధిలోనే అతడి చేత క్షమాపణ వీడియో విడుదల చేయించినా, అరెస్టు నుంచి మాత్రం మినహాయించలేదు. దీంతో కూటమి ప్రభుత్వం నష్టనివారణ చర్యలు తీసుకున్నట్లైంది. అయితే ఇక్కడే ప్రభుత్వ వ్యూహం దాగుందని అంటున్నారు.
వైసీపీలో చాలావరకు సోషల్ మీడియా అరెస్టు చేసినా, ఇంకొందరు ముఖ్యులు ఇప్పటికీ తప్పించుకు తిరుగుతున్నారని టీడీపీ సోషల్ మీడియా ఆరోపిస్తోంది. తమ సహచరుడు తప్పు చేసినా, సరే వైసీపీలో ఇంకొందరి విషయంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని సొంత కార్యకర్తలతో విమర్శలు ఎదుర్కొంటుంది. ఈ పరిస్థితిని ముందే ఊహించిన ప్రభుత్వం.. కిరణ్ విషయంలో ఎంత కఠినంగా వ్యవహరించామో.. ఇతరుల విషయంలోనూ అదే రూల్స్ పాటిస్తామని చెప్పేందుకు తమ కార్యకర్తపై చర్యలు తీసుకుందని అంటున్నారు. ఆదిలోనే ఇలాంటి వాటిని అరికట్టామనే మార్కులు కొట్టేయడంతోపాటు వైసీపీలో మిగిలిన వారినీ వేటాడేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.కిరణ్ అరెస్టు సమయంలోనే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుమారుడిపై అనుచితంగా వ్యాఖ్యలు చేసిన ఓ సోషల్ మీడియా కార్యకర్తపైనా కేసులు నమోదు చేశామని గుంటూరు ఎస్పీ ప్రకటించారు. దీంతో రూల్ ఈజ్ రూల్ ఫర్ ఆల్ అన్నట్లు వైసీపీలో అనుచిత పోస్టులు పెట్టిన ఏ ఒక్కరినీ ఇప్పట్లో వదిలేది లేదని ప్రభుత్వం సంకేతాలు పంపిందని అంటున్నారు. అంతేకాకుండా కిరణ్ అరెస్టు ఎపిసోడ్ ద్వారా వైసీపీని కూడా ఆత్మరక్షణలోకి నెట్టివేసినట్లు చెబుతున్నారు. తమ కార్యకర్తతో క్షమాపణ చెప్పించడమే కాకుండా, అరెస్టు చేయించామని, గతంలో వైసీపీ కార్యకర్తల విషయంలో ఆ పార్టీ ఇలా చేయలేదని ప్రచారం చేస్తోంది. దీంతో భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం వెనక్కివెళ్లి.. గతంలో వైసీపీ కార్యకర్తలు మాట్లాడిన మాటలే మళ్లీ ముందుకు వస్తున్నాయంటున్నారు. ఏదిఏమైనా సరే ప్రభుత్వ వ్యూహంతో వైసీపీని ఉక్కిరిబిక్కిరి చేస్తుందనే టాక్ వినిపిస్తోంది.

# సతీసమేతంగా అంజనేయుడికి ఆలయం.. తెలంగాణలో ఎక్కడంటే

**కొత్తగూడెం జిల్లా :**సతీసమేతంగా అంజనేయుడికి ఆలయం అంటే ఆశ్చర్యపోతున్నారా..? మీరు మీరు చదివింది నిజమే. బ్రహ్మచారి అయిన అంజనేయుడికి పురాణాల ప్రకారం వివాహం జరిగింది. సూర్యుడి పుత్రిక సువర్చలను హనుమంతుడు వివాహమాడారు. దేశ వ్యాప్తంగా ప్రసిద్ధ అంజనేయ స్వామి ఆలయాలు ఉన్నప్పటికీ.. సతీసమేతంగా ఉన్నవి మాత్రం చాలా అరుదుగా కనిపిస్తాయి. ఈ క్రమంలోనే తెలంగాణలో సైతం సతీసమేతంగా అంజనేయుడిని నిత్యం పూజిస్తున్న ఆలయం ఉంది.తెలంగాణలో ఎక్కడంటే..?భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందులో ఉన్న సువర్చల సహిత ఆంజనేయ స్వామి ఆలయం ఎంతో ప్రత్యేకతను సంతరించుకుంది. సతీసమేతంగా ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం తెలంగాణలో ఇది ఒక్కటే. భారతీయులలో చాలామందికి ఆంజనేయ స్వామికి భార్య ఉన్నదన్న విషయం తెలియకపోవచ్చు. దాంతో ఈ అరుదైన ఆలయానికి భక్తులే కాకుండా పలువురు ప్రముఖులు, వీఐపీలు కూడా క్యూ కడుతున్నారు. 2006లో ఈ గుడి నిర్మాణం జరిగినట్టు చెబుతున్నారు. ప్రతి ఏడాది వేలాదిగా భక్తులు ఇక్కడకు వచ్చి స్వామిని దర్శించి మొక్కులు



చెల్లించుకుంటున్నారు.హనుమంతుడు గురువు సూర్య భగవానుడు. సూర్యుని వద్ద వేదాలు నేర్చుకున్న తరువాత, తొమ్మిది రకాల వ్యాకరణాలు నేర్చుకోవాలన్న కోరిక అంజనేయుడికి కలిగింది. అయితే ఆ కాలంలో ఈ వ్యాకరణాలను పెళ్లైనవారే అభ్యసించాలి అనే నియమం ఉండేది. కానీ హనుమంతుడు బ్రహ్మచారిగా ఉండాలని శపథం చేసినవాడు కావడంతో.. ఈ సంక్లిష్ట పరిస్థితి గురించి త్రిమూర్తులు గమనించి.. సూర్యునికి ఒక ఉపాయం ఇచ్చారు. అప్పుడు సూర్యుడు తన తేజస్సు నుంచి ఒక కుమార్తెను సృష్టించాడు. తేజస్సు నుంచి ఆమె కలగడంతో సువర్చల అని నామకరణం చేశారు.ఆ తర్వాత 33 కోట్ల మంది దేవతల సమక్షంలో ఆంజనేయ స్వామికి సువర్చలతో వివాహం చేయించి.. అదే తనకు ఇచ్చే గురుదక్షిణగా భావించారు. ఆ తరువాత హనుమంతుడు వ్యాకరణాలను అభ్యసించి తపస్సుకు వెళ్లిపోతాడు ఆంజనేయుడు. ఈ కథనానికి ఆధారం పరాశర సంహిత. ఇందులో హనుమంతుడు, సువర్చలాదేవి వివాహం జ్యేష్ఠ శుద్ధ దశమి రోజున జరిగినట్టు స్పష్టంగా ఉంది. అందుకే కొన్ని ఆలయాల్లో ఆ రోజు హనుమంత్ కళ్యాణం కూడా నిర్వహిస్తారు.ఇతర దేశాల్లో..ఇక జైన సంప్రదాయం ప్రకారం కూడా హనుమంతుడికి వందమందికి పైగా భార్యలు ఉన్నట్టు చెబుతారు. అందులో రావణాసురుడి చెల్లెలు చంద్రనఖ కూడా ఒకరని అంటారు. అలాగే థాయ్‌లాండ్ విశ్వాసాల ప్రకారం హనుమంతుడు ఒక మత్స్యకన్యతో వివాహం చేసుకుని మకరధ్వజుడు అనే కుమారుడిని పొందాడని విశ్వసిస్తారు. కానీ భారతీయ హిందూ భార్యగా సువర్చలా దేవి అని నమ్ముతారు.

# తిరుపతి, షిర్డీకి ప్రత్యేక రైళ్లు.. చర్లపల్లి నుంచి 38స్పెషల్




**తిరుపతి:**రైల్వే శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. పెరుగుతున్న వేసవి రద్దీకి అనుగుణంగా పలు రూట్లలో ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. తిరుపతితో పాటుగా చర్లపల్లి నుంచి శ్రీకాకుళం కు ఈ రైళ్ల ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఇప్పటికే వెయిటింగ్ లిస్టు ఎక్కువగా ఉన్న రూట్లలో స్పెషల్ రైళు కొనసాగుతున్నాయి. కాగా, ప్రయాణికుల నుంచి వస్తున్న డిమాండ్ కు అనుగుణంగా తాజాగా ఎంపిక చేసిన మార్గాల్లో ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు వివరించారు. వేసవి స్పెషల్ రైళ్ల షెడ్యూల్ .. రూట్ ను అధికారులు ప్రకటించారు.
తిరుపతికి ప్రత్యేక రైలువేసవిలో తిరుపతికి వెళ్లే రైళ్లల్లో రద్దీ ఎక్కువగా ఉంది. దీంతో, ప్రయాణికుల సౌకర్యార్థం మచిలీపట్నం నుంచి తిరుపతికి ప్రత్యేక రైలు నడపనున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు తెలిపారు. 07121 నంబర్ ప్రత్యేక రైలు ఈ నెల 13 నుంచి మే 25 వరకు తిరుపతిలో రాత్రి 10:20 గంటలకు బయల్దేరుతుందని చెప్పారు. అర్ధరాత్రి 4:30 గంటలకు విజయవాడ, 7:20కి మచిలీపట్నం చేరుకుంటుందని పేర్కొన్నారు. తిరుగు ప్రయాణంలో ఈ నెల 14 నుంచి మే 26 వరకు ఇదే రైలు 07122 నంబరుతో మచిలీపట్నంలో సాయంత్రం 5:40 గంటలకు బయల్దేరి తెల్లవారుజాము 3:20 గంటలకు తిరుపతి చేరుతుంది.కాగా, ఈ రైలు మార్గ మధ్యలో రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, గుడివాడ, పెడన స్టేషన్లలో ఆగుతుందని అధికారులు వివరించారు. ఇక.. ఇదే సమయంలో అధికారులు మరో ప్రకటన చేసారు. చర్లపల్లి - శ్రీకాకుళం రోడ్డు మధ్య మొత్తం 24 సర్వీసులు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఏప్రిల్ 11 నుంచి జూన్ 27 వరకు ప్రతి శుక్రవారం చర్లపల్లి- శ్రీకాకుళం రోడ్డు రైలు (07025)బీ ఏప్రిల్ 12వ తేదీ నుంచి జూన్ 28 వరకు ప్రతి శనివారం శ్రీకాకుళం రోడ్డు- చర్లపల్లి (07026) మధ్య ఈ ప్రత్యేక రైళ్లు నడుస్తాయి. దీంతో పాటు తిరుపతి- సాయినగర్ శిర్డీ మధ్య నడిచే 07637/07638 ప్రత్యేక రైళ్లను జూన్ 30 వరకు పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది.
రద్దీకి అనుగుణంగాకాగా, చర్లపల్లి నుంచి తిరుపతికి ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. వేసవి రద్దీని దృష్టిలో పెట్టుకొని వారంలో రెండు రోజుల చొప్పున అదనంగా వీటిని నడపాలని నిర్ణయించినట్లు పేర్కొంది. ఏప్రిల్ 6న ప్రారంభమైన ఈ సర్వీసులు మే 31 వరకు నడవను న్నాయి. చర్లపల్లి నుంచి తిరుపతికి శుక్ర, ఆదివారాల్లో, తిరుపతి నుంచి చర్లపల్లికి శనివారం, సోమవారం ఈ ప్రత్యేక రైళ్లు నడుస్తాయి. ఇక.. ప్రధానంగా తిరుపతి, షిర్డీకి పెరుగుతున్న రద్దీని ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ అవసరమైన నిర్ణయాలు తీసుకుంటామని రైల్వే అధికారులు వెల్లడించారు. మే నెలాఖరు వరకు రద్దీ కొనసాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# చేబ్రోలు కిరణ్ దుస్థితిపై టీడీపీలోనే సానుభూతి అనుకూల పోస్టులు

**అమరావతి :**ఏపీలో మాజీ సీఎం వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యవహారంలో టీడీపీ సస్పెండ్ చేసిన ఐటీడీపీ మాజీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ ను పోలీసులు ఇవాళ మంగళగిరి కోర్టులో హాజరుపర్చారు. దీంతో ఆయనకు కోర్టు రిమాండ్ కూడా విధించింది. ఇప్పటికే టీడీపీ ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ కూడా చేసింది. వైఎస్ భారతిపై చేసిన వ్యాఖ్యలకు చేబ్రోలు కిరణ్ సారీ చెప్పినా ఫలితం లేకుండా పోయింది. అయితే ఆయన అరెస్టు తర్వాత సీన్ మారుతోంది.చేబ్రోలు కిరణ్ అరెస్టు తర్వాత ఆయన్ను పోలీసులు తరలించిన తీరు, ప్రెస్ మీట్లో మొహానికి నల్ల ముసుగు ధరించి ప్రవేశపెట్టడం వంటి కారణాలు ఇప్పుడు టీడీపీలో సోషల్ మీడియా యాక్టివిస్టుల్లో సానుభూతి పెంచుతున్నట్లు తెలుస్తోంది. మొదట్లో చేబ్రోలు కిరణ్ వైఎస్ భారతిపై చేసిన వ్యాఖ్యలపై వైసీపీతో పాటు టీడీపీలో సైతం ఆగ్రహం వ్యక్తమైంది. కానీ పోలీసులు అతన్ని అరెస్టు చేశాక కోర్టుకు తరలించడం, నల్ల ముసుగు వేయడం వంటి కారణాలతో ఇప్పుడు సొంత పార్టీలో సానుభూతి పెరుగుతున్నట్లు తెలుస్తోంది.కానీ ఇలా ఏదో మర్డర్, మానభంగం చేసినవాడిలా ఫేస్ మాస్క్ వేసి నిలబెట్టడం కరెక్ట్ కాదు.ఆ కుర్రాడికి మతి స్థిమితం లేదు, ఏదో వీరావేశంలో యూట్యూబ్ వ్యూస్ కోసం మాట్లాడి ఉంటాడు.కొంచెం ఆలోచించండి, వైసీపీ క్యాడర్‌లో ఇలాంటి వైసీపీలో బోరుగడ్డ, పోసాని వంటి నేతలు గతంలో చంద్రబాబు, లోకేష్, ఇతర టీడీపీ నేతలపై చెలరేగిపోయినా వారికి ఇలా ముసుగులు వేయడం లేదా తరలింపులో ట్రీట్మెంట్ వంటి విషయాల్లో పోలీసులు ఇంత కరకుగా వ్యవహరించలేదని, కానీ ఇప్పుడు చేబ్రోలు కిరణ్ విషయంలో కఠినంగా ఉన్నారని టీడీపీ సానుభూతిపరులు, పార్టీ నాయకులు




సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. దీంతో ఈ వ్యవహారం ఆసక్తికరంగా మారింది.టీడీపీ కోసం నిరంతరం పోరాడే కార్యకర్త కిరణ్ అన్నను ఈ విదంగా చూస్తాను అనుకోలేదు అది కూడా మన గవర్నమెంట్ లో. వైఎస్ భారతిపై నీచపు వ్యాఖ్యలు-టీడీపీ కార్యకర్త అరెస్టుకు బాబు ఆదేశం..అయితే పోలీసులు చేబ్రోలు కిరణ్ విషయంలో ఇలా వ్యవహరించడం వెనుక మరో కారణం కనిపిస్తోంది. ఇప్పటికే అతన్ని పోలీసు స్టేషన్ కు తరలించే క్రమంలో వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ దాడి చేసేందుకు ప్రయత్నించారు. అలాగే వైసీపీ కార్యకర్తలు చేబ్రోలు కిరణ్ కనిపిస్తే దాడికి సిద్దంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో అతన్ని రక్షించేందుకే ఇలా వ్యవహరిస్తున్నట్లు తెల్నుస్తోంది. అయితే ఇది టీడీపీలో వారికి మాత్రం వేరేలా కనిపిస్తుండటం విశేషం.ఈ రోజు కిరణ్ ను అరెస్ట్ చేసినదానికన్నా,మీడియా ముందు పెట్టిన విధానం కి నిరసనగా నేను టీడీపీ ని వదిలేస్తున్నా..బోరుగడ్డ గాడిని ఇలానే మీడియా ముందు ముసుగు వేసి చూపించారా పెట్టారుగా.

# కుట్రదారులను పట్టుకోవాల్సిందే !

2008 ముంబయి దాడుల కుట్రల వెనక ఎవరెవరు ఉన్నారన్నది బయటకు రావాల్సి ఉంది. ఈ కేసులో పాకిస్థాన్ ప్రమేం ఉన్నట్లు భారత్ గట్టి ఆధారాలు సేకరించినా పాక్ తోసిపుచ్చింది. అయితే ప్రపంచం ముందు పాక్‌ను దోషిగా నిలబెట్టడంలో భారత్ విజయం సాధించింది. కసబ్ తదితరులను ఉరితీసాక కూడా పాక్ ఉగ్రవాదాన్ని ఎప్పటికప్పుడు ప్రపంచ వేదికలపై భారత్ ఎండగడుతూనే ఉంది. ఇదే క్రమంలో పాక్‌కు కూడా గట్టిగా బుద్ది చెప్పేలా చర్యలు తీసుకునేందుకు వెనకాడడం లేదు. గతంలో పాలకులు పాక్ పట్ల నిర్లిప్తంగా వ్యవహరించారు. ఎన్నిమార్లు అవకాశాలు వచ్చినా వదిలేశారు. అవే ఇప్పుడు మనకు శాపంగా మారాయి. పాక్‌తో యుద్దం, బంగ్లాదేశ్ విముక్తి తదితర సందర్భాల్లో పాక్‌ను తుదముట్టించివుంటే ఇవాళ ఈ దుర్గతి పట్టేది కాదు. తాజాగా ఇప్పుడు తహవ్వుర్ రాణాను రప్పించడంలో భారత్ కృషి మరువలేనిది. ఇదే సందర్భంలో రాణా నుంచి వివరాలు సేకరిస్తే..ముంబై దాడుల వెనక ఉన్న పెద్ద తలకాయల పేర్లు బయటపడగలవు. అయితే రాణా అంత సులువుగా బయటపడతాడని అనుకోవడానికి లేదు. ఇకపోతే భారత్ పట్ల నరనరాన వ్యతిరేకతను నింపుకున్న రాణా ముంబై దాడుల కోసం ఎంతగా తెగించాడన్నది ప్రపంచ దేశాలతో పాటు పాక్‌కు కూడా అర్థం అయివుంటుంది. ముంబై దాడుల వెనక ఉగ్రవాదులుగా మారిన ఇద్దరు స్కూల్ ఫ్రెండ్స్ మాస్టర్ మైండ్స్‌గా వ్యవహరించారు. 166 మంది ప్రాణాలు పొట్టన పెట్టుకొన్నారు. అమెరికా చట్టాల్లోని లొసుగుల్ని వాడుకొని భారత్‌కు దొరక్కుండా తప్పించుకోవాలని విశ్వప్రయత్నం చేశారు. చివరికి ఒకరిని జాతీయ దర్యాప్తు సంస్థ భారత్‌కు తీసుకొచ్చింది. మరొకరు అమెరికా జైల్లోనే ఇప్పటికీ ఉన్నాడు. వారిద్దరే తహవ్వుర్ రాణా, డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ. వీరిద్దరి వయస్సు 64 ఏళ్లు. వీరిని గుర్తించి ఇరికించడం లో ఎన్‌ఐఎ తీవ్రంగా కృషి చేసింది. వీరిద్దరూ పాక్‌లోని హసన్‌అబ్దుల్‌లోని సైనిక అకాడమీ అయిన క్యాడెట్ కాలేజ్ (సీసీహెచ్)లో చదువుకున్నప్పటి నుంచి మిత్రులు కావడం, తరవాత ఉగ్రవాదులు గా మారడం గమనించాలి. ఇక్కడ బోర్డింగ్ స్కూల్, కాలేజ్ నిర్వహిస్తున్నందున వీరిద్దరూ ఇక్కడ చేరారు. తరవాత మిత్రులుగా మారారు. 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటాయి. వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వీటిలోకి ఎంపిక చేస్తారు. డేవిడ్ హెడ్లీ పాకిస్థానీ దౌత్యవేత్త, బ్రాడ్‌కాస్టర్ అయిన దావూద్ సయ్యద్ గిలానీ, ఓ అమెరికా జాతీయురాలికి పుట్టాడు. ఆ తర్వాత గిలానీ కుటుంబం పాక్‌కు వలస వెళ్లింది. అక్కడే హెడ్లీ సీసీహెచ్‌లో చేరాడు. ఇక తహవ్వుర్ రాణా 1961లో ఓ హైస్కూల్ ప్రిన్సిపల్ కుటుంబంలో జన్మించాడు. ఇతడూ సీసీహెచ్‌లోనే చేరాడు. అక్కడే తొలిసారి హెడ్లీ–రాణా మిత్రులుగా మారారు. అక్కడి నుంచే వారి ఉగ్రరచనలకు బీజం పడిందని చెప్పాలి. ఆ తర్వాత కాలంలో హెడ్లీ తల్లితో కలిసి అమెరికా లోని ఫిలడెల్ఫియాకు వెళ్లిపోయాడు. అక్కడ అతడు మాదక ద్రవ్యాల వ్యాపారం, కీలక సమాచారాన్ని ఏజెన్సీలకు విక్రయించేవాడు. పాక్‌లో లష్కరే, సైన్యానికి, ఇటు–అమెరికాలోని సీఐఏకు ఇన్ఫర్మేషన్ చేరవేసేవాడు. మరోవైపు రాణా పాక్ ఆర్మీ మెడికల్ కోర్‌లో కెప్టెన్ హోదాలో పని చేశాడు. 1997లో ఆర్మీని వదిలేసి.. భార్యతో కలిసి కెనడాకు వలసవెళ్లి 2001 నాటికి పౌరసత్వం సంపాదించాడు. టొరెంటోలో 'ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్ సర్వీస్' పేరిట ఓ సంస్థను స్థాపించాడు. ఆ తర్వాత దాని కార్యాలయాలను చికాగో, న్యూయార్క్‌ల్లోను తెరిచాడు. ఈ కంపెనీ ముసుగులోనే అతడు ముంబయి దాడులకు కుట్రను అమలు చేశాడని బహిర్గతం అయ్యింది. 2006 నుంచి ముంబయి దాడులకు కుట్ర రచన మొదలైంది. ఇవన్నీ కూడా ఎన్‌ఐఎ సేకరించగలిగింది. అదే ఏడాది హెడ్లీ తొలిసారి ముంబయిని సందర్శించాడు. అప్పుడు మెస్సర్స్ ఇమిగ్రేషన్ లా సెంటర్ పేరిట ఓ కార్యాలయం ఏర్పాటుకు ఆర్‌బీఐకు పత్రాలు సమర్పించాడు. వీటిపై రేమాండ్ జోసఫ్ శాండర్స్ అనే వ్యక్తి సంతకాలున్నాయి. ఇది రాణాకు చెందిన ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్‌కు అనుబంధంగా పనిచేసింది. ఇందుకోసం టార్డియో ఏసీ మార్కెట్‌లో ఆఫీస్ స్పేస్ తీసుకొన్నాడు. భారత్ వచ్చినప్పుడు దానిని స్థావరంగా వాడుకొన్నాడు. మొత్తం ముంబయిలో ఎనిమిది సార్లు పర్యటించి రెక్కీలు నిర్వహించాడని ఎన్‌ఐఎ పసిగట్టింది. దాడులకు రెండు వారాల ముందు రాణా స్వయంగా భారత్‌కు వచ్చాడు. అతడు ఫైవ్‌స్టార్ హోటల్ పొవాయ్‌లో దాదాపు 10 రోజుల పాటు తిష్ఠ వేసి కుట్రలు పన్నాడు. డేవిడ్ హెడ్లీకి అవసరమైన వీసాను రాణానే ఇప్పించినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ వెల్లడించింది. ఇందుకోసం అతడి పేరు, తండ్రి వివరాలను తప్పుగా చూపించారు. ముంబయిలో తన ఎనిమిది రెక్కీల సందర్భంగా హెడ్లీ నిరంతరం రాణాతో టచ్‌లో ఉన్నాడు. ఇందుకోసం 231 ఫోన్‌కాల్స్ చేశాడని ఎన్‌ఐఎ గుర్తించింది. అతడు చేసిన సాయానికి ప్రతిగా..పాక్ ఐఎస్‌ఐ అధికారులతో మాట్లాడి ఓ డీల్ కుదిర్చాడు. రాణా పాకిస్థాన్‌ను సందర్శించడానికి వీలుగా అతడికి మేజర్ ఇక్బాల్‌ను పరిచయం చేశాడు. దీంతో ఆ మేజర్ రాణాతో మాట్లాడినట్లు తేలింది. భారత్‌లో ఉన్నప్పుడు నేరుగా పాక్‌కు కాల్స్ చేయొద్దని హెడ్లీకి స్పష్టమైన ఆదేశాలున్నాయి. ముంబయి దాడుల తర్వాత కూడా హెడ్లీ–రాణా టచ్‌లో ఉన్నారు. ఇక విజయ వంతంగా ముంబయిలో మారణహోమం సృష్టించినందుకు ఉగ్రవాది లష్కరే సాజిద్‌ను రాణా అభినందిం చాడు. ఈ దాడిలో మరణించిన ఉగ్రవాదులకు పాక్ అత్యున్నత పురస్కారం నిషాన్ ఈ హైదర్ ఇవ్వాలని హెడ్లీ వద్ద రాణా వ్యాఖ్యానించాడు. భారతీయులకు అలా జరగాల్సిందేనని కూడా వ్యాఖ్యానించాడు. 2009 అక్టోబర్ 3న చికాగో అంతర్జాతీయ విమానాశ్రయంలో హెడ్లీని ఎఫ్‌బీఐ అరెస్టు చేయడంతో ఇద్దరి స్నేహం ముగిసింది. అతడు సీఐఏకు పని చేస్తున్నా.. తరచూ పాక్‌కు వెళ్లి రావడంపై అమెరికా నిఘా సంస్థ కన్నేసింది. డెన్మార్క్‌లోని కోపన్‌హెగన్‌లో ఉగ్రదాడికి కుట్ర పన్నుతున్నట్లు అతడిపై అనుమానాలు ఉన్నాయి. అప్పటికే హెడ్లీని తమకు అప్పగించాలని భారత్ అమెరికాను కోరుతోంది. ఆ తర్వాత కొన్ని నెలలకే రాణాను కూడా డెన్మార్క్ కుట్ర కేసులో అరెస్టు చేశారు. ఈ నేరం నిరూపితమైనా.. భారత్‌లో ముంబై దాడుల కుట్ర అభియోగాలు మాత్రం వీగిపోయాయి.

ఈ విచారణ సందర్భంగా తనను హెడ్లీ ఇందులోకి లాగాడని రాణా చెప్పాడు. డెన్మార్క్ కుట్ర కేసులో రాణాకు వ్యతిరేకంగా హెడ్లీ కూడా సాక్ష్యం చెప్ప డంతో ఈ కేసులో రాణాకు 14 ఏళ్ల జైలు శిక్ష పడింది. అతడు 2020 కొవిడ్ సమయంలో విడుదలయ్యాడు. ఆ మర్నాడే అతడిని అరెస్టు చేయడానికి నేరగాళ్ల అప్పగింత ఒప్పందం మేరకు అమెరికా వారెంటు కోరింది. దాదాపు ఐదేళ్లు వివిధ దశల్లో జరివి న న్యాయపోరాటం తర్వాత అతడు విచారణను ఎదుర్కోవడానికి భారత్‌కు తీసుకొచ్చారు.మొత్తంగా ఎన్‌ఐఎ చేసిన కృషి సాహసొపేత మైనదని చెప్పాలి. ఇది ఓ అరకంగా అంతర్జాతీయంగా భార త్ ప్రతిష్టను పెంచేదే. రాణ నోరు మెదిపితేనే విషయాలు, వివ రాలు బయటకు వస్తాయి. అప్పుడే మనకు విజయం దక్కుతుంది.

# తహవ్వుర్ హుస్సేన్ రాణాను అప్పగించడం



- మోడీ దౌత్య విజయానికి ప్రతీక
- ప్రశంసలు కురిపిస్తున్న నెటిజన్లు

**న్యూఢిల్లీ,ఏప్రిల్11:** ప్రపంచాన్ని వణికించిన ముంబయి ఉగ్రదాడి ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహవ్వుర్ హుస్సేన్ రాణాను ఎట్టకేలకు భారత్‌కు తీసుకుని రావడం ఓ రకంగా భారత్ దౌత్య విజయంగా చెప్పుకోవాలి. వివిధ దేశాలతో దౌత్యపరంగా అనుస రిస్తున్న వ్యవహారాలను గమనించినప్పుడు రాణాను అమెరికా అప్పగించడం అన్నది ఓ రకంగా మోడీ దౌత్య విజయంగానే చూడాలి. అలాగే ఎన్‌ఐఎ చేసిన కృషి కూడా తక్కువేం కాదు. ఈ కారణంగానే రాణను అమెరికా అప్పగించడంతో భారత్‌కు తీసుకొచ్చారు. ప్రస్తుతం అతడు ఎన్‌ఐఏ కస్టడీలో ఉన్నాడు. ఈ పరిణామాల నేపథ్యంలో తహవ్వుర్ రాణా కేసుకు సంబంధించి గతంలో ప్రధాని మోదీ చేసిన ఓ ట్వీట్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. 14 ఏళ్ల క్రితం చేసిన ఆ పోస్ట్‌లో రాణా కేసును ఉద్దేశిస్తూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ దౌత్య విధానాలను మోదీ తీవ్రంగా విమర్శించారు. 2011లో ఈ కేసుపై అమెరికా కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ముంబయి దాడుల్లో రాణా ప్రత్యక్ష పాత్ర లేదని తేల్చింది. అయితే, ఆ ఘటనకు కారణమైన ఉగ్ర సంస్థకు అండగా నిలిచాడన్న అభియోగాలపై అతడిని దోషిగా తేల్చింది. ఈ తీర్పుపై 2011 జూన్ 10న ప్రధాని మోదీ ట్విటర్ వేదికగా స్పందించారు. ముంబయి దాడుల ఘటనలో తహవ్వుర్ రాణాను అమాయకుడని యూఎస్ ప్రకటించడం.. భారత సార్వభౌమత్వాన్ని అవమానించడమే. మన దేశ విదేశాంగ విధానానికి ఇది భారీ ఎదురుదెబ్బ అని మోదీ ఆనాటి పోస్ట్‌లో రాసుకొచ్చారు. అప్పుడాయన గుజరాత్ సిఎంగా ఉన్నారు. ప్రస్తుతం రాణా అప్పగింత నేపథ్యంలో ఈ పోస్ట్‌ను నెటిజన్లు షేర్ చేస్తూ.. ప్రధాని దౌత్య విధానాలను కొనియాడుతున్నారు. తహవ్వుర్ రాణాను తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం భారీ విజయాన్ని సాధించిందని ప్రశంసిస్తున్నారు.

ఇకపోతే రాణా అప్పగింతపై అమెరికా స్పందించింది. ఉగ్రదాడుల బాధ్యులకు తగిన శిక్ష పడేలా భారత్ చేస్తున్న ప్రతి పనికి సుదీర్ఘకాలంగా అమెరికా మద్దతు అందిస్తూ వస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పెను సమస్యగా మారిన ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ఈ రెండు దేశాలు కలిసి పని చేస్తున్నాయి. ఆ నిబద్ధతను చాటిచెబుతూ తహవ్వుర్ రాణాను అప్పగించాం అని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టమ్మీ బ్రూస్ వెల్లడించారు. అమెరికాలోని లాస్ ఏంజెలెస్ నుంచి తహవ్వుర్ రాణాను అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ప్రత్యేక విమానంలో గురువారం దిల్లీకి తీసుకొచ్చారు. అనంతరం పటియాల హౌస్ కోర్టులో హాజరుపర్చారు. దీనిపై కోర్టు విచారణ జరిపి రాణాను 18 రోజుల ఎన్‌ఐఏ కస్టడీకి అప్పగించింది. ఇప్పుడు కస్టడీలో రాణాను ప్రశ్నించడం ద్వారా వివరాలు రాబట్టనున్నారు. ప్రధాని మోదీ ఫిబ్రవరిలో అమెరికా వెళ్లినప్పుడే రాణా అప్పగింతకు మార్గం సుగమమైంది. 14న మోదీతో జరిగిన సమావేశానంతరం సంయుక్త మీడియా సమావేశంలో ట్రంప్ ఈ విషయాన్ని ప్రకటించారు. భారత్, అమెరికాల మధ్య నేరస్థుల అప్పగింత ఒప్పందం ఉండటంతో రాణాను అగ్రరాజ్యం కస్టడీలో ఉంచింది. అతడి అప్పగింతపై అన్ని కోర్టుల్లో ఎన్‌ఐఏ విజయం సాధించడంతో తరలింపు సాకారమైంది. రాణాను భారత్‌కు అప్పగించాలని 2023 మే 16వ తేదీన సెంట్రల్ డిస్ట్రిక్ట్ ఆఫ్ కాలిఫోర్నియా జిల్లా కోర్టు ఆదేశాలిచ్చింది. దానిని నైన్త్ సర్క్యూట్ కోర్టులో పలు లిటిగేషన్లద్వారా అతడు సవాలు చేశాడు. వాటన్నింటినీ కోర్టు తిరస్కరించింది. అనంతరం రిట్ ఆఫ్ సర్టియోరరితోపాటు హెబియస్ పిటిషన్లను, అత్యవసర అప్పీళ్లను యూఎస్ సుప్రీంకోర్టులో రాణా దాఖలు చేశాడు. వాటిని సుప్రీంకోర్టు ఇటీవల తిరస్కరించడంతో అతడి అప్పగింతకు మార్గం సుగమమైంది. రెండు దేశాల మధ్య ఒప్పందం కారణంగా భారత్ సరెండర్ వారెంట్‌ను పొందడంతో రాణాను తరలించడం ప్రారంభమైంది. చివరకు అతడిని భారత్‌కు తీసుకొచ్చి భారత్ భారీ విజయం సాధించింది.



## యూపిలో భాకీ వర్షాలతో
# అతలాకుతలం


- 22మంది మృతి చెందినట్లు వెల్లడి
- సాయం ప్రకటించిన సిఎం యోగి

**లక్నో,ఏప్రిల్11:** ఉత్తరప్రదేశ్‌లో గురువారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల వల్ల కనీసం 22 మంది అయినా మృతి చెందారు. ఇక ఈ వర్షాల దెబ్బకు 15 ఇళ్లు ధ్వంసమయ్యాయి. 45 జంతువులు చనిపోయినట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఈ సందర్భంగా మృతులకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయలు పరిహారాన్ని ప్రకటించారు. ఈ మేరకు యోగి ఆదిత్యనాథ్ ఎక్స్ పోస్టులో వెల్లడించారు. కాగా, శుక్రవారం కూడా ఉత్తరప్రదేశ్‌లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో ప్రాంతీయ వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. లక్నో, వారణాసి, అయోధ్య, చందౌలీ, బారాబంకి, శ్రావస్తి, బలరామ్‌పూర్, మహారాజ్‌గంజ్, సిద్ధార్థ నగర్, ఖుషీనగర్, గోండా, బస్తీ, గోరఖ్‌పూర్, డియోరియా, ఉన్నావ్, ప్రతాప్‌గఢ్, అమేథి, సుల్తాన్‌పూర్, జౌన్‌పూర్, అంబేద్కర్ నగర్, సన్బీర్ నగర్, సుల్తాన్‌పూర్, ఎస్.ఝూజీపూర్ వంటి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనావేసింది. బీహార్‌లో ఉరుములు, మెరుపుల వర్షం వల్ల 21 మంది మృతి చెందారు. ఒకరు పిడుగుపాటుకు గురై మృతి చెందారు. ఈ వర్షాల వల్ల ఇళ్లు కూలిపోయాయి. పశువులు మృతి చెందాయి. భారీగా పంట నష్టం జరిగింది. ఈ ఘటనలో మృతులకు బీహార్ ముఖ్య మంత్రి నితీష్‌కుమార్ సంతాపం తెలిపారు.

# నేడు హనుమాన్ జయంతి

- కొండగట్టులో ప్రత్యేక పూజలు

**జగిత్యాల,ఏప్రిల్11:** శ్రీ రాముని భక్తుడైన హనుమంతుడిని పూజిస్తూ హనుమాన్ జయంతి వేడుకలను జరుపుకుంటారు. హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండగలలో ఒకటి ఇది.ఏప్రిల్ 12వ తేదీ శనివారం హనుమాన్ జయంతిని ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడానికి భక్తులు సిద్దం అవుతున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం కొండట్టులో హనుమత్జయంతిని ఘనంగా నిర్వహిస్తారు. దీక్షాపరులు ఇప్పటికే కొండట్టుకు చేరుకున్నారు. ఈ రోజు తన అసమానమైన శారీరక బలం, అచంచలమైన భక్తి , నిస్వార్థ సేవకు ప్రసిద్ధి చెందిన హనుమంతుడి జన్మదినోత్సవం. కేసరి అంజన దేవిల తనయుడు ఆంజనేయుడు. హనుమంతుడు కేసరి అని కూడా పిలుస్తారు. ఆంజనేయస్వామి ధైర్యం, నిస్వార్థ సేవ అంకితభావానికి ప్రతీక. మన దేశంలోని హిందువులు మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు ఈ రోజును హనుమతుండిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. ఈ రోజున భక్తులు బజరంగ బలి ఆశీర్వాదం కోసం రామలయలను, హనుమంతుడి ఆలయాలను సందర్శిస్తారు. ఉపవాసం ఉంటారు. హనుమాన్ చాలీసాను జపిస్తారు. అయితే ఈ ఆధ్యాత్మిక వేడుకను జరుపుకోవడానికి అనుసరించాల్సిన నిర్దిష్ట సంప్రదాయాలు, నిబంధనలు ఉన్నాయి. అలాగే నివారించాల్సిన



పద్ధతులు కూడా ఉన్నాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఏలూరులో కదం తొక్కిన ముస్లిం సోదరులు




**ఏలూరు:-**వక్ఫ్ సవరణ బిల్లుపై వ్యతిరేకంగా ఏలూరులో ముస్లిం సోదరుల భారీ నిరసన ర్యాలీవక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని నినాదాలతో హోరెత్తించిన ముస్లిం సోదరులు ఏలూరులో కదం ముస్లిం సోదరులు కదం తొక్కారు. వక్ఫ్ సవరణ బిల్లు ను పార్లమెంటులో ఆమోదించడాన్ని నిరసిస్తూ ఏలూరు వక్ఫ్ బోర్డు పరిరక్షణ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఏలూరు పాత బస్టాండ్ సెంటర్ సమీపంలో కర్బలా మైదాన్ వద్ద జేసీసీ నాయకులు ప్రారంభించారు. అక్కడ నుంచి పవర్ పేట గేట్ రోడ్డు, రామచంద్రరావు పేట, (ఆర్ఆర్ పేట) గవర్నమెంట్ హాస్పిటల్, ఫైర్ స్టేషన్ సెంటర్ మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించారు.అనంతరం అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏలూరు వక్ఫ్ బోర్డు పరిరక్షణ జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ దేశంలో బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యలు చేపడు తుందని, అందులో భాగంగానే ఈ బిల్లును తీసుకొచ్చారని, ఈ బిల్లును భారతదేశంలోని ప్రతి ముస్లిం వ్యతిరేకిస్తున్నారని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లు పై పునరాలోచించి తక్షణమే బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో దేశవ్యాప్తంగా తమ నిరసన కార్యక్రమాలను ఉధృతంగా చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ర్యాలీలో ఏలూరు వక్ఫ్ బోర్డు పరిరక్షణ జేఏసీ సభ్యులు, కన్వీనర్(జేఏసీ) హాఫీజ్ ఇలియాజ్, అంజుమన్ అధ్యక్షుడు ఎండి. జబివుల్లా, జమాత్ ఇస్లాం అధ్యక్షుడు ఇబ్రహీం, నయీముల్లా, రియాజ్, జావీద్, సూరజ్, రజాక్, అక్బర్,సిద్దీక్,నూరుల్లా, రియాజ్, అక్బర్, జాబీర్, బయసీద్, అస్లం రాజా, అబూబకర్ హుమ్రి, ముస్లిం సోదరులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి కోకో రైతుల సమస్యలు



**ఆగిరిపల్లి:-**ముఖ్యమంత్రి వద్దకు కోకో రైతులను తీసుకువెళ్లిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.కోకో పంటకు సరైన గిట్టుబాటు ధర రాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఏలూరు జిల్లాకు చెందిన రైతులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చొరవతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. కోకో గింజలను అంతర్జాతీయ మార్కెట్ ధర ప్రకారం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లిలో జీరో పావర్టీ - పీ4 ప్రారంభోత్సవ కార్యక్రమానికి శుక్రవారం విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కలిసేందుకు ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో కోకో రైతులు సభ వేదిక వద్దకు చేరుకున్నారు. ముఖ్యమంత్రి భద్రతా కారణాల దృష్ట్యా పోలీసులు అనుమతించకపోవడంతో సభ వేదిక బయట నిరీక్షిస్తున్న రైతులు ఎంపీ మహేష్ కుమార్ కంటపడ్డారు. కోకో రైతుల వద్దకు వెళ్లిన ఎంపీ మహేష్ కుమార్ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కోకో రైతుల సమస్య లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ల డంతో పాటు రైతులు నేరుగా కలిసేందుకు చొరవ చూపించారు. సమావేశం ముగించుకుని హెలిపాడ్ వద్దకు బయలుదేరిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులను తన వద్దకు పిలిపించుకొని మాట్లాడారు.రాష్ట్రంలో 75 వేల ఎకరాలలో కొబ్బరి, ఆయిల్ పామ్ అంతర పంటగా కోకో సాగు చేస్తున్నా మని, రాష్ట్రంలోనే అత్యధికంగా ఏలూరు జిల్లాలో కోకో సాగు విస్తీర్ణం ఉందని, అప్పులు చేసి పెట్టుబడి పెట్టి కోకో గింజలు ఉత్పత్తి చేస్తున్నామని, గత సంవత్సరం అంతర్జాతీయ మార్కెట్ లో కిలో కోకో గింజలకు రూ.1040/- వరకు ధర వచ్చిందని, ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్ లో కిలో కోకో గింజలకు రూ.700కు పైగా ధర ఉన్నా ప్రస్తుతం కోకో గింజలు కొనుగోలు కంపెనీలు ఆ ధర చెల్లించడం లేదని, పాత, కొత్త గింజల పేరు తో కోకో రైతులను కంపెనీలు తమను ఇబ్బందులకు గురిచేస్తు న్నాయని, ఇక్కడ కంపెనీలు సిండికేట్గా మారి కిలో కోకో గింజల కు రూ.480 నుండి రూ.550 వరకు ధర ఇస్తున్నాయని, అన్ సీజన్ గింజలను రూ.200 నుండి రూ.240 వరకు కొనుగోలు చేస్తున్నారని, ఇంతకు ముందు లేనివిధంగా గ్రేడింగ్ విధానం తీసుకొచ్చి తమను ఇబ్బందులు పెడుతున్నారని రైతులు తమ సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వివరించారు.కోకో రైతుల సమస్యలను ఓపికతో విన్న ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తమను ఆదుకునేందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, చొరవ చూపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు

# మహాత్మా జ్యోతిరావు పూలే లెగసి,భావి సంఘసంస్కర్తలకు స్ఫూర్తి

**మహాత్ములకే మహాత్ముడు జ్యోతిరావు పూలే, బిఎస్ఎస్ స్టేట్ ప్రెసిడెంట్ రామతీర్థం అమ్రష్**



**ఎమ్మిగనూరు:**బిఎస్ఎస్, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు స్థానిక ఎన్ఏపీ కార్యాలయం నందు ఘనంగా జ్యోతిరావు పూలే 198వ జయంతి ఉత్సవాలను జరుపుకున్నారు ఈ సందర్భంగా బిఎస్ఎస్ స్టేట్ ప్రెసిడెంట్ రామతీర్థం అమరేష్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే మహారాష్ట్రకు చెందిన ప్రసిద్ధ భారతీయ సంఘ సంస్కర్త, కార్యకర్త మరియు రచయిత. ఏప్రిల్ 11, 1827న పూణేలో జన్మించిన అతను తోటమాలి వర్గమైన మాలి కులానికి చెందినవాడు. అతని పని విద్య, సామాజిక న్యాయం మరియు సమానత్వాన్ని ప్రోత్సహించడంపై దృష్టి సారించింది. ముఖ్య సహకారాలు మహిళల విద్య పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకత్వం వహించారు, 1848లో తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారు. కుల వ్యతిరేక ఉద్యమం అట్టడుగు వర్గాలకు సమాన హక్కులు మరియు అవకాశాల కోసం వాదిస్తూ కుల వ్యవస్థను సవాలు చేశాడు. సత్యశోధక్ సమాజ్ సామాజిక సమానత్వం, న్యాయం మరియు మానవ గౌరవాన్ని ప్రోత్సహించడానికి 1873లో పూలే ఈ సంస్థను స్థాపించారు. గుర్తించదగిన రచనలు గులాంగిరి (బానిసత్వం )కుల వ్యవస్థను విమర్శిస్తూ అణగారిన వర్గాల విముక్తి కోసం పాటుపడే పుస్తకం. షేత్కార్యచ అసూద్ రైతు దోపిడీపై దృష్టి సారించే మరియు భూ సంస్కరణల కోసం వాదించే పని ేట. వారసత్వం పూలే యొక్క పని భారతీయ సమాజంపై తీవ్ర ప్రభావాన్ని చూపింది, డాక్టర్ బి.ఆర్ వంటి భావి సంఘ సంస్కర్తలకు స్ఫూర్తినిచ్చింది. అంబేద్కర్. విద్య, సామాజిక న్యాయం మరియు సమానత్వంపై ఆయన చూపిన ప్రాధాన్యత సమకాలీన సామాజిక ఉద్యమాలను ప్రభావితం చేస్తూనే ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీరాజ్ డిఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ అంటరానితనం, స్త్రీ ఎదుగుదల కోసం, రైతాంగం, పారిశ్రామిక ఎదుగుదల కోసం నిరంతరం పాటుబడినటువంటి వ్యక్తి జ్యోతి రావు పూలే అన్నారు, అటువంటి మహనీయుల ఆశయ సాధనల కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా మహిళా అధ్యక్షురాలు కదిరి కోట బతుకమ్మ డివిజన్ అధ్యక్షుడు సుమాల చార్లెస్ బిఎస్ఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు. దేవపుత్ర. ప్రసన్నకుమార్, కందనాతి సర్పంచ్, ఏపీ ఎంఆర్పిఎస్ నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సంఘ సంస్కర్త మాహాత్మ జ్యోతిరావు పూలే అందరికీ ఆదర్శనీయం

**జనసేన సీనియర్ నాయకులు తోట నగేష్**



**పాయకరావుపేట :**ప్రముఖ సంఘ సంస్కర్త, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు అందరికీ ఆదర్శనీయమని జనసేన పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ అన్నారు.మహాత్మా జ్యోతీరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన పట్టణంలో దళిత సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్ మాట్లాడుతూ సమాజోద్ధరణకు మహాత్మ పూలే సేవలు చిరస్మరణీయంగా నిలచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దళితు సంఘాల నాయకులు మేఘరంజన్, ఇంజరపు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం

**రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత**



**పాయకరావుపేట:**ప్రముఖ సంఘ సంస్కర్త,వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అవిశ్రాం తంగా కృషి చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు చిరస్మర ణీయమని రాష్ట్ర హెూం వ్యవహారాలు, విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత అన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నక్కపల్లి మండలం సారిపల్లి పాలెంలో గల తమ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆమె పార్టీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెూంమంత్రి అనిత మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు. ఆయన సమాజోద్ధరణకు అందించిన సేవలో అజరామరమన్నారు.ఈ కార్యక్రమంలో నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, అమలకంటి అబద్ధం సహా ఆ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

# పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గాన్ని జిల్లాలోనే అభివృద్ధి హబ్‌గా తీర్చిదిద్దుతా రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత





**పాయకరావుపేట:**పాయకరావుపేట అసెంబ్లీ నియో జకవర్గాన్ని జిల్లాలోనే అత్యంత అభివృద్ధి హబ్‌గా తీర్చి దిద్దుతానని రాష్ట్ర హెూం, అగ్నిమాపక,విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత భరోసా ఇచ్చారు. పాయ కరావుపేట నియోజకవర్గ అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు తీరు తెన్నులపై స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహంలో శుక్రవారం ఆమె జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి అధికారు లతో పూర్తిస్థాయిలో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు జరుగుతున్న విధి విధానాల గురించి పలు ప్రభుత్వ విభాగాల శాఖాధికారులతో సుదీర్ఘ స్థాయిలో సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆమె ప్రముఖ సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ,రానున్న పదేళ్లలో పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంవిశాఖ,గాజువాక తరహాలో అభివృద్ధి చెందబోతుందన్న భరోసానిచ్చారు. పాయకరావుపేట అనకాపల్లి జిల్లాలోనే అత్యధిక వనరులున్న నియోజకవర్గం అన్నారు.అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు అనువైన పరిస్థితులు ఇక్కడ ఉన్నాయన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని, ఆయన నాయకత్వంలో పాయకరావుపేట నియోజకవర్గానికి బల్క్ డ్రగ్ పార్క్ సహా స్టీల్ ప్లాంట్ వంటి ప్రధాన పరిశ్రమలు రాబోతు న్నాయన్న విషయాన్ని ఈ సందర్భంగా హెూంమంత్రి అనిత గుర్తు చేశారు.బల్క్ డ్రగ్ ప్రాజెక్టు పూర్తయితే రూ. 11 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయన్నారు.ఇందులో యువతకు భారీగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయన్నారు.గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని మంత్రి అనిత తీవ్రంగా విమర్శించారు. పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆమె నొక్కి వక్కాణించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న 2014 నుంచి 2019 వరకు సుమారు రూ.1500 కోట్లతో పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు.పోలవరం ప్రాజెక్టును జీవనాడి గా పేర్కొంటూ ఆమె పోలవరం పనులు త్వరలో పూర్తవుతా యన్నారు.గత ఐదేళ్లలో ఇరిగేషన్ రంగం తీవ్రంగా గాడితప్పిందన్నారు.ఇప్పుడు 2047 విజన్‌కు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని చెబుతూ ఆమె, త్వరలో ఇంటింటికి కులాయి ద్వారా తాగునీరు అందించేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు సహా నియోజకవర్గ స్థాయి అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా శ్రీ చెన్నకేశవస్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న

**వైయస్సార్సీపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి**




**ఎమ్మిగనూరు:** ఎమ్మిగ నూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి, స్వగ్రామం కడిమెట్ల గ్రామంలో శ్రీ శ్రీదేవి శ్రీభూదేవి సమేత. శ్రీ చెన్నకేశవ స్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మిగనూరు నియోజక వర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, వారి సతీమణి. ఎర్రకోట నిరుపమా రెడ్డి. యువ నాయకులు ఎర్రకోట రాజీవ్ రెడ్డి. గ్రామస్తులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి చిత్రలేఖనంలో బంగారు పథకాలు సాధించిన జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు




**రాజవొమ్మంగి:** అల్లూరి జిల్లా రాజవొమ్మంగి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు విజయవాడ డ్రీమ్స్ ఆర్ట్స్ వారు నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖనంలో నాలుగు బంగారు పథకాలు నాలుగు వెండి పథకాలు సాధించగా 24 మంది విద్యార్థులు మెరిట్ ప్రశంసా పత్రాలు పొందారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు డివి గోపాలకృష్ణ, పియంసి చైర్మన్ ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం అభినం దన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఇన్ని పథకాలు సాధించారంటే దానికి కారణం పాఠశాల డ్రాయింగ్ మాస్టర్ మిర్యాల కొండబాబు కృషి పట్టుదల ఉందని కొనియాడారు పాఠశాల జిల్లా రాష్ట్రస్థాయిలో పేరు ప్రతిష్టలు తీసుకువచ్చినందుకు విద్యార్థులకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పిఎంసి సభ్యులు పాల్గొన్నారు

# ఢిల్లీని కమ్మేసిన ఇసుక తుఫాను.. రెడ్ అలర్ట్, 15 విమానాలు రద్దు



**న్యూఢిల్లీ:** ఇసుకు తుఫాను ముట్టడించడంతో సిటీలోనూ, పరిసర ప్రాంతాల్లోనూ దట్టమైన మేఘాలు కమ్ముకుని చిమ్మచీకట్లు కమ్ముకున్నాయి. దీంతో వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే కొద్దిగంటలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు చేసింది. వేసవి తాపంతో అల్లాడుతున్న ఢిల్లీని వరుసగా రెండోరోజైన శుక్రవారంనాడు కూడా బలమైన ఈదురు గాలులు, ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు చుట్టుముట్టాయి. ఇసుకు తుఫాను ముట్టడించడంతో సిటీలోనూ, పరిసర ప్రాంతాల్లోనూ దట్టమైన మేఘాలు కమ్ముకుని చిమ్మచీకట్లు కమ్ముకున్నాయి. దీంతో వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే కొద్దిగంటలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు చేసింది. వాతావరణ ప్రతికూలత కారణంగా ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి 15 విమానాలను రాకపోకలను దారి మళ్లించారు.రాజధాని నగరంలోని మండి హౌస్, డిల్లీ గేట్ సహా పలు ప్రాంతాల్లో బలమైన గాలులతో చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. ఒక చెట్టు మొదలు విరిగిపడి మోటార్ వాహనం దెబ్బతినడంతో పాటు రోడ్లపై అడ్డంగా విరిగిపడిన చెట్ల కొమ్మలతో ట్రాఫిక్ అంతరాయాలు చోటుచేసుకున్నాయి.రాబోయే మూడు గంటల్లో పెనుగాలులు, పిడుగులతో కూడిన ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఢిల్లీ, ఎన్‌సీఆర్, హర్యానా, తూర్పు ఉత్తరప్రదేశ్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇండ్ల నుంచి బయటకు రావద్దని, తప్పనిసరైన పక్షంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అప్రమత్తం చేసింది. పెనుతుఫాను తాకిడితో ప్లాంటేషన్లు, వ్యవసాయ ఉత్పత్తులు, స్టాండింగ్ క్రాప్‌కు నష్టం వాటిల్లవచ్చని, పశు గ్రాసం దెబ్బతినవచ్చని అంచనా వేస్తున్నారు.గంటకు 80 కిలోమీటర్ల వేగంతో..కాగా, ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతంలో పెనుగాలుల వేగం 40 నుంచి 60 కిలోమీటర్లుగా ఉంటుందని, ఇది 80 కిలోమీటర్ల వేగానికి పెరిగే అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ అంచనా వేసింది.

# తత్కాల్ టికెట్ బుకింగ్ లో రూల్స్, టైమింగ్స్ మార్పు- ఇక నుంచి..!!




రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది.తత్కాల్ టికెట్ విధానం లో మార్పులు తెచ్చింది. ఈ నెల 15వ తేదీ నుంచి ఈ కొత్త విధానం అమల్లోకి రానుంది. ఇప్పటికే తత్కాల్ టికెట్ల కోసం పెద్ద ఎత్తున డిమాండ్ ఉంది. తత్కాల్ టికెట్ బుకింగ్..సమయాలు.. క్యాన్సిలేషన్ వంటి వాటిల్లో మార్పులు చేస్తూ రైల్వే శాఖ నిర్ణయించింది. చెల్లింపు విధానంలోనూ మార్పులు చేసింది. తత్కాల్ విధానం మరింత పారదర్శకంగా అమలు చేసేందుకు మార్పులు చేస్తున్నట్లు రైల్వే శాఖ వెల్లడించింది.తత్కాల్ మార్పులు తత్కాల్ టికెట్ విధానంలో రైల్వే కొత్త మార్పులు తీసుకొచ్చింది. ఈ నెల 15వ తేదీ నుంచి కొత్త విధానం అమల్లోకి రానుంది. తత్కాల్ టికెట్ ముందు రోజు పొందేలా రైల్వే కొనసాగిస్తోంది. ఇందు కోసం కేటగిరీల ఆధారంగా సమయాలు అమలు చేస్తోంది. కాగా, వస్తున్న ఫిర్యాదులు.. ప్రయాణీకు ల నుంచి వస్తున్న సూచనల అనుగుణంగా కొత్త నిర్ణయాలు తీసుకుంది. ఇక నుంచి తత్కాల్ లో ఏసీ క్లాస్ టికెట్ల బుకింగ్ - ఉదయం 11:00 గంటలకి ప్రారంభం కానుంది. అదే విధంగా నాన్-ఏసీ / స్లీపర్ క్లాస్ టికెట్ల బుకింగ్ మధ్యాహ్నం 12:00 గంటలకి అందుబాటులోకి వస్తుంది. ఇక, ప్రీమియం తత్కాల్ టికెట్ల బుకింగ్ - ఉదయం 10:30 గంటలకి మొదలవుతుంది ఇదీ విధానం ముందు రోజే తత్కాల్ టికెట్ బుకింగ్ విధానంలో ఎలాంటి మార్పు లేదు. ఐఆర్సీటీసీ వెబ్ సైట్ లేదా యాప్ ద్వారా టికెట్ బుకింగ్ చేసుకోవచ్చు. ముందుగా IRCTC అధికారిక వెబ్‌సైట్ లేదా యాప్‌కి లాగిన్ అవ్వాల్సి ఉంటుంది. ఆ తరువాత ప్రయాణం చేసే రైలు.. తరగతిని ఎంపిక చేసుకోవాలి. కోటా నుంచి 'తత్కాల్'ను సెలెక్ట్ చేయాలి. అక్కడ కోరిన విధంగా ప్రయాణికుల వివరాలు, ఐడీ ప్రూఫ్ నంబర్ ఎంటర్ చేసిన తరువాత.. చెల్లింపు చేసి టికెట్ బుక్ చేసుకొనేలా అవకాశం ఉంటుంది. ఇప్పుడు తాజా మార్పుల ప్రకారం ప్రయాణికుల వివరాలు ముందుగానే భర్తీ చేసే ఆప్షన్ అందుబాటులోకి వస్తుంది.ఇక నుంచి ఇలా ఇక నుంచి చెల్లింపు గడువు 3 నిమిషాల నుంచి 5 నిమిషాలకు పెంచుతూ నిర్ణయించారు. ఇక, కాప్చా వేరిఫికేషన్ సిస్టమ్ మరింత సరళీకరణ చేసారు. వెబ్‌సైట్, యాప్ రెండింటికీ ఒకే విధమైన లాగిన్ విధానం కల్పించారు. అయితే, ఒక PNR కింద గరిష్టంగా నలుగురు ప్రయాణికులకు మాత్రమే టికెట్లు పొందే అవకాశం ఉంటుంది. ఇప్పుడు అమల్లో ఉన్న విధంగానే తత్కాల్ కోటాలో ఎటువంటి రాయితీలు వర్తించవు. ప్రయాణ సమయంలో ఐడీ ప్రూఫ్ తప్పనిసరి.

## జన వికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**:-తొర్రూరు** :బాలవికాస అనుబంధ సంస్థ అయిన జనవికాస ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పోలేపల్లి గ్రామంలో దాతలు మచ్చ సరోజన, మచ్చ సాగర్, మచ్చ సంకేత్ సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చలివెంద్రం ధాతలు మాట్లాడుతూ వేసవికాలంలో బాటసారులకు దాహార్తిని తీర్చడానికి చాలివేంద్రాలు పెట్టించడం జరిగిందని అన్నారు. బాలవికాస సేవలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల కోఆర్డినేటర్ కందుకూరి సుకన్య, గుగ్గిళ్ళ స్వర్ణలత,గుగ్గిళ్ళ స్వరూప రాణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**:-తొర్రూరు** : బాలింతలు గర్భిణీలు పిల్లలు అంగన్వాడి కేంద్రాలలో అందించే పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎసిడిపిఓ ఇందిరా కోరారు. ఈనెల 8 నుండి 22 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని 3 వ సెంటర్, దుబ్బ తండ పోషకాహారం పై అవగాహన ల కాలనీ సెంటర్ లో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పౌష్టికి ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలు బాలింతలు పిల్లలకు అందించే పౌష్టిక ఆహారం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీదేవి, ఏఎన్ఎం శ్రీలత,అంగన్వాడి టీచర్లు ప్రమీల, శైలజ, ఫిరోజా,దుబ్బ తండ పాఠశాల ఉపాధ్యాయురాలు చైతన్య,అంగన్వాడి సహాయకురాలు రజిత,ఆశా సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## అటానమస్ ఫస్ట్ సెమిస్టర్ డిగ్రీ ఫలితాలు విడుదల



**భద్రాచలం** :భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కళాశాలల విద్యాశాఖ అధికార ప్రతినిధి డా. చిన్నప్పయ్య, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. జాన్ మిల్టన్, పాల్వంచ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. పద్మ, వైస్ ప్రిన్సిపాల్ హావీలా సిఓఈ డా. శ్రీను,అకాడమిక్ కోఆర్డినేటర్ హిమజ, సిపిడిసి ప్రెసిడెంట్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం (అల్మని) ప్రెసిడెంట్ డా. కామేశ్వరరావు, సెక్రటరీ తోటమల్ల బాలయోగి,అధ్యాపక బృందం తదితరులు పాల్గొని ఈ పరీక్షా ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా...కళాశాల విద్యాశాఖ అధికార ప్రతినిధి డా. చిన్నప్పయ్య మాట్లాడుతూ... కళాశాల అటాన్ మస్ సాధించటం గొప్ప విషయమని, తొలి ఫలితాలను ఎంతో కష్టపడి విడుదల చేసినందుకు ప్రిన్సిపాల్, అధ్యాపకులను అభినందించారు. విద్యార్థిని,విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు అధ్యాపకులు కృషి చేయాలని కోరారు.

## అమరుల స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించాలి



**తొర్రూరు:**అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు పిలుపునిచ్చారు.

శ్రీకాకుళ గిరిజన సాయుధ పోరాట యోధుడు, న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకుడు పైలా వాసుదేవరావు 15వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం మండలంలోని మాటేడు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ..శ్రీకాకుళ గిరిజన సాయుధ రైతాంగ పోరాటంలో పైలా వాసుదేవరావు కీలకంగా వ్యవహరించారని, ఎర్ర జెండా తోనే ఈ దేశానికి విముక్తి లభిస్తుందని నమ్మిన వ్యక్తుల్లో ఆయన ఒకరని తెలిపారు. ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లపు సాయిలు, వెంకటయ్య, వీరమల్లు, సరిత, లక్ష్మీ, వెంకటమ్మ, శ్రీ లక్ష్మీ, శ్రీను, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**తొర్రూరు** :తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే తన జీవితాంతం సామూహిక ఆర్థిక సాంస్కృతిక రాజకీయ శక్తులను విశ్లేషించడంలో అవిశ్రాంతగా కృషిచేసి పోరాటం చేశారని అన్నారు. శ్రీ పురుష సమానత్వం కోసం కృషి చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, నాయకులు గుండాల నరసయ్య,మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగ సురేందర్ రెడ్డి, ధర్మారపు మహేందర్, బచ్చలి లక్ష్మణ్, కిషన్ యాదవ్, బిజ్జాల అనిల్, ముద్దసాని సురేష్, కుశాల్, హేమంత్ నాయక్, చంటి, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**సిద్దిపేట జిల్లా** :సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) నుండి మరియు 22 (2) 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 13-04-2025 ఉదయం 6:00 నుండి 28-04-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ గారు సూచించారు.సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు



తేదీ: 13-04-2025 ఉదయం 6 గంటల నుండి తేదీ: 28-04-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, (రెగ్యులేషన్‌కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ గారు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 223 సెక్షన్ 7076,
సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసు లు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరు గు తు ంది. డాక్టర్ బి.అనురాధ, ఐపీఎస్.,కమిషనర్ ఆఫ్ పోలీస్ సిద్దిపేట.

# పినపాక నియోజకవర్గంలో పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేసిన



రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి

**భద్రాచలం** :మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారిని స్మరించుకొని సమాజానికి చేసిన సేవని చదువు పట్ల పేదవాళ్లకి ముఖ్యంగా ఆడబిడ్డలకి చదువు ఎంత ప్రాముఖ్యత ఉందో, మన నుంచి దూరమైన ఆయన చేసిన సేవలను గ్రహించి ఈనాడు మా ప్రభుత్వం ఆయన అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసమే పాటు పడుతుందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ ,గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు పినపాక నియోజకవర్గం లో ఆయన సుడిగాలి పర్యటన చేస్తూ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ మరియు శాసనసభ్యులతో కలిసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ముందుగా బూర్గంపాడు మండలంలోని ఆర్ అండ్ బి రోడ్డు నుండి జెడ్పీ రోడ్డు వరకు గౌతమ్ పూర్ నుండి సోంపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణానికి 90 లక్షల వ్యయంతో సిఆర్ఆర్ ప్లాన్ నిధులనుండి రోడ్డు నిర్మాణానికి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం తాళ్లగొమ్మూరు దగ్గరలోని ముత్యాలమ్మ తల్లి దేవస్థానమును ముత్యాలమ్మ తల్లి దేవస్థానమును సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అశ్వాపురం మండలం సీతారాంపురం ఆర్ అండ్ బి రోడ్డు నుండి బిజీ కొత్తూరు గ్రామం వరకు సుమారు 63 లక్షల అంచనా వ్యయంతో ఎస్ టి ఎస్ డి ఎఫ్ నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, మణుగూరు మండలంలోని సమితి సింగారం గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు తరగతి గదులను నాలుగు కోట్ల 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం పనులకు,కుర్నం వారి గూడెం ఆర్ అండ్ బి రోడ్డు నుండి జగ్గారం గ్రామం వరకు సుమారు కోటి 92 లక్షల అంచనా వ్యయంతో సి ఆర్ ఆర్ ప్లాన్ నిధులతో బీటీ రోడ్డు పనుల నిర్మాణం కొరకు అలాగే ఒక కోటి 92 లక్షల వ్యయంతో గొల్ల కొత్తూరు కాలనీ హైలైవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులను, ఒక కోటి 50 లక్షల వ్యయంతో రామానుజ వరము నుండి పగిడేరు రోడ్డు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులకు, పుష్పాక బ్రిడ్జి నుండి పోతిరెడ్డిపల్లి వరకు 96 లక్షల వ్యయంతో తారు రోడ్డు నిర్మాణం పనులకు, పోతిరెడ్డి పల్లె నుండి క్రింది గుంపు వరకు 80 లక్షల వ్యయంతో బీచ్ రోడ్డు నిర్మాణం పనులకు, మల్లారం నుండి వెంకటేశ్వరపురం వరకు కోటి 44 లక్షల వ్యయంతో బీటి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎక్స్ వి ఎఫ్ సి గ్రాంట్ నిధులతో ఒక కోటి 56 లక్షల వ్యయంతో పినపాకలో నూతనంగా నిర్మాణం చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలలోని నిరుపేదలైన కుటుంబాలకు విద్యా వైద్యం గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పన కొరకే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అలాగే యువతి యువకులకు, మహిళలకు, సన్న కారు రైతుల అభివృద్ధి కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ముఖ్యంగా విద్యా పరంగా ఎంతో శ్రద్ధ చూపి ప్రతి నియోజకవర్గంలో 3500 మంది పిల్లలు చదువుకునే విధంగా 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపడుతున్నారని, రాష్ట్రం మొత్తానికి 11600 కోట్ల రూపాయలు మంజూరు చేశారని అన్నారు. పినపాక మండలంలోనీ చుట్టుపక్కల ఉన్న నిరుపేదలైన కుటుంబాలకు డాక్టర్లు కానీ దయచేసి ఇబ్బంది కానీ రోగుల పట్ల మర్యాదపూర్వకంగా ఉండి వారికి సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించి తగినన్ని మందులు అందజేయాలని, ముఖ్యంగా ఏజెన్సీ గ్రామాలలో పనిచేసే వైద్య సిబ్బంది వారి విధులను సక్రమంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్ ఎంపీడీవో సునీల్ కుమార్ వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యం



**తొర్రూరు:**పోషకాహారం తీసుకోవడం వల్లే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని వెలికట్ట పల్లె దవాఖాన వైద్యురాలు ఫాతిమా ఫరా తెలిపారు. మండలంలోని వెలికట్ట గ్రామ 1, 2 అంగన్వాడీ కేంద్రాల్లో పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా గర్భిణీలు బాలింతలకు వైద్య పరీక్ష లు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యు రాలు ఫాతిమా ఫరా మాట్లాడుతూ .తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న రాగి జావా, పల్లి పట్టి, నువ్వుల లడ్డు, జొన్న లడ్డు, చిరుధాన్యాలతో లడ్డు, బెల్లంతో తయారు చేసిన పరమాన్నం, పుట్నాలు, వేరుశనగ పల్లీల పొడి, మునగాకు కారం పొడి మొదలగు పదార్థాలను గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు ఆహారంగా అందివ్వాలని సూచించారు. పోషక విలువలు గల ఆహార పదార్థాలు ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బి. రాజ్యలక్ష్మి ఎం. రాజ్యలక్ష్మి , ఏఎన్ఎం జ్యోతి, సిబ్బంది పద్మ, జ్యోతి, ఆశా కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ లచ్చయ్యను పరామర్శించిన తహసిల్దార్ సైదులు



**మరిపెడ** :ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సీనియర్ జర్నలిస్టు జిన్నా లచ్చన్నను మరిపెడ తాసిల్దార్ డి సైదులు శుక్రవారం పరామర్శించారు. మరిపెడ మండల కేంద్రంలోని ఎస్బిఐ వద్ద ఈనెల 9వ తేదీన జరిగిన ప్రమాదంలో జర్నలిస్టు లచ్చన్నకు ఎడమ భుజం విరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ అబ్బాయి పాలెం లోని లచ్చయ్య స్వగృహంలో పరామర్శించారు. ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సూచించిన మేరకు విశ్రాంతి తీసుకొని పూర్తిగా కోలుకున్నకే ప్రజా సమస్యల పోరాటం జర్నలిస్టుగా కొనసాగించాలని సూచించారు. ఆయన వెంట ఆర్ ఐ శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు

## ఆదివాసీల పేరు చెప్పి బెదిరిస్తే నాకు ఫోన్ చేయండి

**ఆదివాసి జేఏసీ సలహాదారుడు ఊకే ముద్ద రాజు**



**మణుగూరు** :అందరికీ నమస్కారం. నా పేరు ఊకే ముద్ద రాజు. మణుగూరు ఆదివాసి జేఏసీ ముఖ్య సలహాదారుని, పినపాక కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థిని మణుగూరు వ్యాప్తంగా ఆదివాసి కుల సంఘాల పేరు చెప్పి కొంతమంది సంఘ నాయకులు, పెద్దలుగా చలామణి అవుతున్న ఆదివాసి ద్రోహులు చిన్నాచితక అన్ని రకాల వ్యాపారస్తులను, గృహ యజమానులను ఆదివాసీల వివిధ సంఘాల పేరుతో బెదిరిస్తూ వసూళ్లకు పాల్పడుతున్నారని మా దృష్టికి వచ్చింది. మీరు ఎవరికీ ఎటువంటి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు.. మీకు మేము అండగా ఉంటాం. నిజమైన ఆదివాసీలు ఎవరు ఇలాంటి పనులు చేయరు.వీరి వల్ల ఆదివాసి సమాజం చిన్న చూపుకు, ఏవగింపుకు గురవుతుంది కావున ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఎవరైనా ఆదివాసీలమని చెప్పి మిమ్మల్ని బెదిరిస్తే, ప్రతి మండలంలో ఆదివాసి జేఏసీ టీములు కలవు వారి దృష్టికి సమస్యను తీసుకువెళ్లండి. బెదిరింపులకు పాల్పడుతున్న వారి నుండి మీకు రక్షణ కల్పిస్తారు. ఊకే.ముద్దరాజు,మణుగూరు ఆదివాసి జేఏసీ ముఖ్య సలహాదారు. ఫోన్ నెంబర్బీ 83748 19570 ను సంప్రదించగలరు.

## భారతీయ సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే

**డి ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు**



**డోర్నకల్** :మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం లోని హూన్య తండ గ్రామ పంచాయితీ పరిధిలో డి ఎస్ ఎఫ్ ఐ డోర్నకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబాపూలే 199 వ జయంతి వేడుకలు సందర్భంగా ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం మండల నాయకులు బోడ నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీకాంత్ పాల్గొని ఆయన మాట్లాడుతూ సమాజంలోని కుల పరమైన వివక్షతను అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని భారతీయ సామాజిక సంస్కర్త అని ఆయన కొనియాడారు. జ్యోతిబాపూలే సేవలు మరువలేనివని ఆయన అన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని నడవాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి మొత్తం విద్యారంగాన్ని ప్రైవేట్ పరంచేస్తు కార్పోరేట్ శక్తులను ప్రోత్సహిస్తున్నా డని అన్నారు. బిజెపి ప్రభుత్వ హయాంలో రోజు రోజుకి దళితులపై అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భూక్యా సతీష్, మండల నాయకులు బోడనరేష్ , బోడ ప్రభాస్, బుడసిద్దు బోడ ప్రేమ్ కుమార్ బోడ శ్యాం కుమార్ బోడవిజయ్, బాణోత్ రాజేందర్, యుగేందర్,భూక్యా సురేష్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి

**బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



**నేరేడుచర్ల :** భారతదేశంలో అత్యున్నత గౌరవ పురస్కార మైన భారత రత్న అవార్డు ను పూలే దంపతులకు ఇవ్వాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు శుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఈ గౌరవపు రస్కారానికి పూలే దంపతులు తప్ప భారతదేశం చరిత్రలో మరో జంట దొరకదని అసలు ప్రపంచంలోనే రెండు శరీరాలు ఒకే మనసుతో జీవితాంతము మానవ మార్పు కృషి చేసిన మహొన్న తమైన జంట మరొకటి ఈ భూమి మీద లేదని అది ఒక పూలే జంటకు మాత్రమే సాధ్యమైందని వారికి భారతరత్న ఇచ్చి కేంద్ర ప్రభుత్వం తమ గౌరవాన్ని చాటుకోవాలని ఆయన అన్నారు. వెనుకబడ్డ బీసీ కులంలో పుట్టడం వల్లనే జ్యోతిరావు పూలే కు ఇంతవరకు భారతరత్న ఇవ్వలేదని అగ్రవర్ణాలు చెందిన అనేకమందికి ఈ దేశంలో భారతరత్న అవార్డు ఇచ్చారని, శూద్రు డైన చత్రపతి శివాజీని దేశం ముందు పెట్టింది పూలేనే అన్న విషయాన్ని అందరూ గ్రహించాలని జ్యోతిరావు పూలేకు భారత రత్న ఇవ్వాలని కర్ణాటక మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలో తీర్మానం పాస్ చేసి కేంద్రానికి పంపాలని, ఆనాటి సంఘసంస్కర్తలుగా పేర్గాన అనేకమంది అగ్రకులాల వారు తమ భార్యలకు ఎలాంటి చదువు చెప్పించలేదని కానీ జ్యోతిరావు పూలే తన భార్యను మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన ఘన చరిత్ర ఆయనది అని ఈ దేశంలో అగ్ర కులాలు తమ చదువుల కు పునాదులు వేసిన జంటగా పోలేరు చూడటం లేదని వారి నుంచి ఒక మేధావి కూడా వారి గురించి రాయడం మాట్లాడడం కల్పించడం లేదని వారిని గుర్తించి గౌరవించడం మన విధి అని ఆయన అన్నారు కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమ గుండ్ల నగేష్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సుందర య్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య ఇంజమూరి వెంకటయ్య వాసా పల్లయ్య సయ్యద్ అవిరేండ్ల నాగేందర్ హుస్సేన్ కొమర్రాజు వెంకట్ అంబటి బిక్షం వెంకటేశ్వర్లు మాజీ సర్పంచి ఆకారపు వెంకటేశ్వర్లు సు రోజు సీతారాములు వడ్లమూడి ఉపేందర్ ముత్యాల భాస్కర్ బత్తిని శ్రీనివాసగౌడ్ పాల్గొన్నారు

# సమాజం కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే

**199వ పూలే జయంతి లో రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ములుగు రోడ్డు లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మంత్రి సురేఖ, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు, కలెక్టర్లు డాక్టర్ సత్య శారద ప్రావీణ్య**



**ఉమ్మడి వరంగల్ జిల్లా :** సమాజంలో అన్ని వర్గాల సమానత్వం కోసం పోరాడిన మహనీయులలో మహాత్మా జ్యోతిబాపూలే ఒకరని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ములుగు రోడ్డు జంక్షన్ లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ,వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి కే ఆర్ నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య,డాక్టర్ సత్య శారద,గ్రేటర్ వరంగల్ మున్సి పల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఆనాటి సమాజంలోని రుగ్మతలను పారద్రోలడాని కి ఉద్యమిస్తూ భవిష్యత్ తరాలకు మార్గం చూపిన మహనీయు ల్లో జ్యోతిబాపూలే ఒకరని పేర్కొన్నారు. అంటరానితనాన్ని రూపు మాపేందుకు, విద్యా విషయంలో పూలే దంపతులు చేసిన కృషి ఎంతో గొప్పదన్నారు. సమానత్వం కోసం వారు చేసిన సేవలు మరువ లేనివని పేర్కొన్నారు. మహిళలు విద్యావంతులు కావాల ని చెప్పిన మొదటి వ్యక్తి జ్యోతిబా పూలే అని అన్నారు. జ్యోతిబా పూలే సతీమణి అయిన సావిత్రిబాయి పూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సేవలను అందించారని, పూలే దంపతులు ఆనాడే బాలికల కోసం విద్యాలయాన్ని స్థాపించి బాలికలు చదు వుకోవాలని అవగాహన కల్పించారని గుర్తు చేశారు. సమాజానికి జ్యోతిబాపూలే అందించిన సేవలను ఆదర్శంగా తీసుకొని అంబేద్కర్ లాంటి వారు ముందుకు సాగారని అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేశారని, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారని పేర్కొన్నారు. సమాజంలో అభివృద్ధి అనేక సం స్కరణలు తీసుకువచ్చి చరిత్రలో పూలే దంపతులు నిలిచారని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే అనేక కార్యక్రమాలను చేసిన మహనీయుల కృషి ఫలితంగానే మనం ఆ ఫలాలను పొం దుతున్నామన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు హక్కులు కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టి అమలు చేస్తున్నామని అన్నారు. మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హను మకొం డ,వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్,సత్యపాల్ రెడ్డి, హనుమ కొండ జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి రామ్‌రెడ్డి,ఇతర అధికారు లతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆ దేవి దర్శనం ఏడాదికి ఒకసారే!



మంగళాదేవి కన్నగి ఆలయ సందర్శన ఆధ్యాత్మిక యాత్ర మాత్రమే కాదు, సాహస యాత్ర కూడా. చుట్టూ క్రూరమృగాల సంచారం ఉన్న దట్టమైన అడవుల మధ్య ఉన్న ఈ ఆలయంలోకి భక్తులను ఏడాదికి ఒకసారి మాత్రమే అనుమతిస్తారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దుల్లో కొలువైన మంగళాదేవి కన్నగికి చారిత్రకంగానూ, సాహిత్యపరంగానూ కూడా ప్రాధాన్యం ఉంది. పశ్చిమ కనుమల్లోని పెరియార్ పులుల అభయారణ్యం వృక్ష, జీవ వైవిధ్యానికి నెలవు. ఈ అరణ్యంలో... సముద్ర మట్టానికి దాదాపు అయిదువేల అడుగుల ఎత్తున ఉన్న మంగళాదేవి కన్నగి ఆలయానికి ఎన్నో విశిష్టతలు ఉన్నాయి. దీని నిర్మాణం వెనుక ఆసక్తికరమైన కథ ఉందిప్రాచీన తమిళ సాహిత్యంలో గొప్ప ఇతిహాసాలుగా పరిగణించే అయిదింటిలో ‘సిలప్పదికారం’ ఒకటి. దీన్ని క్రీస్తుశకం అయిదు, ఆరు శతాబ్దాల మధ్య తమిళ సంగమ సాహిత్య యుగంలో రచించారనేది చరిత్రకారుల అభిప్రాయం. ఒక సామాన్య మహిళ ప్రధాన పాత్రగా రూపొందిన తొలి తమిళ కావ్యం కూడా ఇదే. ‘సిలప్పది కారం’ కథాంశానికి వస్తే... కోవలన్ అనే ధనికుడైన వ్యాపారితో కన్నగి వివాహం జరిగింది. తన సంపదనంతటినీ ఒక నర్తకి కోసం ఖర్చు చేసిన కోవలన్... పశ్చాత్తాపంతో తిరిగి భార్యను చేరుకున్నాడు. కొత్త జీవితాన్ని మొదలుపెట్టాలని నిర్ణయించు కున్న ఆ దంపతులు... మదురై నగరానికి వెళ్ళారు. అక్కడ కన్నగి కాలి అందెను అమ్మడానికి వెళ్ళాడు. మదురై రాణి కాలి అందె దొంగతనానికి గురి కావడంతో... దానికోసం వెతుకుతున్న భటులు కోవలన్‌ను అనుమానించి బంధించారు. ఎలాంటి విచారణ లేకుండానే రాజు ఆదేశం మేరకు కోవలన్‌కు మరణ శిక్ష అమలు చేశారు. ఈ సంగతి తెలిసిన కన్నగి రాజాస్థానానికి వెళ్ళి, చోరీకి గురైన అందె, కోవలన్ అమ్మబోయిన అందె ఒకటి కాదని నిరూపించింది. దాంతో... ఒక నిరపరాధిని శిక్షించాననే వేదనతో రాజు గుండె పగిలి మరణించాడు. కన్నగి కోపాగ్నికి మధురై నగరం దగ్ధమయింది. ఆ తరువాత పధ్నాలుగు రోజుల పాటు కాలినడకన ప్రయాణించిన కన్నగి... ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశమైన వెంగైకనల్ నెడున్‌కుండ్రం దగ్గరకు చేరుకుంది. అక్కడ దివ్య రూపంలో ఉన్న తన భర్తను ఆమె కలుసుకుందనీ, వారిద్దరూ ఆకాశంలోకి ఎగిరి అంతర్ధానమైపోయారనీ ఆ ఇతిహాసం చెబుతోంది. ఈ అపూర్వ ఘటనను ప్రత్యక్షంగా చూసినవారు... చేర రాజు సెంగుట్టువన్‌కు వివరించగా... ఆయన ఆ ప్రదేశాన్ని సందర్శించాడనీ, హిమాలయాల నుంచి శిలలను తెప్పించి... కన్నగి ఆలయాన్ని నిర్మించాడనీ స్థల పురాణం వెల్లడిస్తోంది. సెంగుట్టువన్ క్రీస్తుశకం రెండో శతాబ్దానికి చెందినవాడు. కాబట్టి ఈ ఆలయం 1800 ఏళ్ళ నాటిదని స్థానికులు పేర్కొంటున్నారు.

ఎన్నో ఆంక్షల మధ్య...

కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో కన్నగిని దేవతగా ఆరాధించే ఆలయాలు అనేక చోట్ల కనిపిస్తాయి. మంగళాదేవి కన్నగి ఆలయం అడవుల్లో ఉండడం వల్ల చేరుకోవడం కష్టం. దానికి తోడు ఈ ప్రాంతాన్ని అభయారణ్యంగా ప్రకటించడంతో అనేక ఆంక్షలు అమలవుతున్నాయి. ప్రతి సంవత్సరం చైత్ర పౌర్ణమినాడు జరిగే ఉత్సవాలకు మాత్రమే భక్తులను అనుమతిస్తారు. అటవీ, పోలీసు అధికారుల పర్యవేక్షణలో ఈ యాత్ర సాగుతుంది. ఈ ఉత్సవాలను కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తాయి. పర్యావరణ పరిరక్షణ కోసం, జంతువుల భద్రత కోసం ఈ ప్రాంతం మీద నిరంతరం నిఘా ఉంటుంది. మామూలు రోజుల్లో ఈ ప్రాంతాన్ని సందర్శించాలంటే... అటవీ అధికారుల అనుమతి తప్పనిసరి. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఆలయం కావడంతో... దీన్ని యథాతథ స్థితిలో కేరళ పురావాస్తు శాఖ భద్రపరిచింది. ఈ కారణంగా... ఆలయం శిథిలావస్థలో దర్శనమిస్తుంది. దీర్ఘచతురస్రాకారంలోని గ్రానైట్ రాళ్ళను పేర్చినట్టుండే ఈ కట్టడంలో పాండ్య నిర్మాణ శైలి కనిపిస్తుంది. ఇక్కడ మంగళాదేవితో పాటు శివుడు, వినాయకుడు తదితర ఉపాలయాలు ఉన్నాయి. చైత్ర పౌర్ణమినాడు అమ్మవారికి విశేష అలంకరణ, ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఆమెను దర్శించుకోవడానికి వేల సంఖ్యలో భక్తులు తరలివస్తారు.

ఎలా వెళ్ళాలి?

కేరళలోని ఇడుక్కి జిల్లాలోని కుమిలీ నుంచి సుమారు పది కిలోమీటర్లు, తమిళనాడులోని తేని జిల్లా పళియంకుడి నుంచి ఏడు కిలోమీటర్ల దూరంలో మంగళాదేవి కన్నగి ఆలయం ఉంది. ఇరువైపులా నుంచి ట్రెక్కింగ్ చేయవచ్చు. అయితే కుమిలీ నుంచి జీపుల్లో ప్రయాణించే అవకాశం ఉంది.

## మంచి దోసకాయను ఎలా గుర్తించాలి?



వేసవిలో దోసకాయలకు డిమాండ్ పెరుగు తుంది. ఎందుకంటే, దోసకాయలు తినడం వల్ల శరీరానికి ఉపశమనం లభిస్తుంది. ప్రతి ఒక్కరూ దీనిని ఏదో ఒక రూపంలో తమ ఆహారంలో చేర్చుకుంటారు. కానీ, దోసకాయ చేదుగా అనిపిస్తే మొత్తం రుచి పోతుంది. కాబట్టి, దోసకాయలు కొనేటప్పు డు మనం కొన్ని విషయాలను దృష్టిలో ఉంచాలి. మార్కెట్లో ఉండే ప్రతి దోసకాయ మంచిగా ఉండదు. కొన్ని చేదుగా కూడా ఉంటాయి. కాబట్టి, మంచి దోసకాయను ఎలా గుర్తించాలో ఇప్పుడు తెలుసుకుందాం..దోసకాయలు కొనేటప్పుడు ముదురు ఆకుపచ్చగా ఉండి గట్టిగా ఉండే వాటిని తీసుకోండి. సాధారణంగా లేత లేదా పసుపు రంగులో ఉండే దోసకాయలు ఎక్కువగా పండినవి ఉంటాయి. అవి చేదుగా అనిపించవచ్చు. దోసకాయను చేతిలో పట్టుకుని తేలికగా నొక్కండి. ఎక్కడైనా దోసకాయ మెత్తగా ఉందని మీకు అనిపిస్తే దానిని కొనకండి. కూరగాయలు ఎక్కువ కాలం ఉండటానికి కొందరు వాటిపైన మైనపును పూస్తారు. కాబట్టి, మీ వేలుగోళ్లను ఉపయోగించి దోసకాయలను కొద్దిగా గీకడానికి ప్రయత్నించండి. చిన్నగా, సన్నగా ఉండే దోసకాయలను ఎంచుకోండి. చిన్న దోసకాయలు తాజాగా ఉంటాయి. తక్కువ విత్తనాలను కలిగి ఉంటాయి. దోసకాయ నిటారుగా ఉండేలా చూసుకోండి. వంకరగా ఉన్న దోసకాయలు చేదుగా ఉంటాయి. దోసకాయ తినడం వల్ల కలిగే ప్రయోజనాలుమార్కెట్లో మంచి దోసకాయను గుర్తించడం ఎలా..దోసకాయలలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి, ఇవి బరువు తగ్గడానికి సహాయపడతాయి. దోసకాయలలో పెద్ద మొత్తంలో ఫైబర్ ఉంటుంది. కాబట్టి ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపు సంబంధిత సమస్యలను కూడా తగ్గిస్తుంది. దోసకాయలు తినడం వల్ల శరీరం హైడ్రేటెడ్ గా ఉండి, డీహైడ్రేషన్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దోసకాయలలో మంచి మొత్తంలో ఎలక్ట్రోలైట్లు ఉంటాయి. కాబట్టి రోజూ దోసకాయలు తినడం వల్ల నిర్జలీకరణాన్ని నివారించవచ్చు. దోసకాయలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. ఇది దృష్టిని మెరుగుపరుస్తుంది. దోసకాయను ఆహారంలో చేర్చుకోవడం వల్ల కళ్ళు ఆరోగ్యంగా ఉంటాయి.

## వేసవిలో ఫ్రిజ్‌లోని చల్లని నీళ్లు తాగుతున్నారా.. జాగ్రత్త..



సమ్మర్ సీజన్‌లో నీరు ఎక్కువగా తీసుకోని, హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా ముఖ్యం. ఈ సీజన్‌లో చాలా మందికి చల్లని పానీయాలు తీసుకోవాలని అనిపిస్తుంటుంది. లస్సీ, మజ్జిగ, కొబ్బరి నీళ్లను ఎక్కువగా తీసుకుంటారు. శరీరా న్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి నాలుగు నుండి ఐదు లీటర్ల నీరు తాగాలని నిపుణులు సిఫార్సు చేస్తారు. వేసవి కావడంతో చాలా మంది ఎక్కువ గా రిఫ్రిజిరేటర్ లోని చల్లని నీరు తాగడానికి ఇష్టపడతారు. అయితే, ఫ్రిజ్‌లోని చల్లని నీళ్లు తాగితే ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆయుర్వేదం కూడా చల్లటి నీరు ఆరోగ్యానికి హానికరమని చెబుతుంది. ముఖ్యంగా రిఫ్రిజిరేటర్ నుండి చల్లటి నీరు తాగ కూడదని సలహా ఇస్తుంది. ఈ రోజు మనం రిఫ్రిజిరేటెర్ నీరు తాగితే ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం..హృదయ స్పందన రేటు నెమ్మదిస్తుంది వేసవిలో రిఫ్రిజిరేటర్ నీటిని ఎక్కువగా తాగితే, అది మీ హృదయ స్పందన రేటును తగ్గిస్తుంది. హృదయ స్పందన రేటు మందగించినప్పుడు, రక్త ప్రసరణ తగ్గుతుంది. ఇది తలతిరగడం, అలసట, బలహీనత వంటి సమస్యలకు దారితీస్తుంది. మలబద్ధకం సమస్యమీరు రిఫ్రిజిరేటర్ నుండి చల్లని నీరు తాగితే మీకు మలబద్ధకం సమస్య రావొచ్చు. చల్లటి నీరు పేగు పనితీరును ప్రభావితం చేస్తుంది. జీర్ణక్రియ, విసర్జన ప్రక్రియలను అడ్డుకుంటుంది. దీని కారణంగా శరీరం నుండి విషాన్ని తొలగించడం కష్టం అవుతుంది. గొంతు నొప్పి వచ్చే అవకాశం మీరు క్రమం తప్పకుండా చల్లని నీరు తాగితే అది గొంతు నొప్పికి కారణమవుతుంది. గొంతులో వాపు, చికాకు కలుగుతుంది. దీనివల్ల గొంతులో శ్లేష్మం పేరుకుపోతుంది. మీకు గొంతు నొప్పి రావడమే కాకుండా జలుబు, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కూడా వస్తుంది. తలనొప్పి మీరు ఎండలో బయట తిరిగిన తర్వాత ఇంటికి రాగానే చల్లని నీరు తాగితే మీకు తలనొప్పి రావచ్చు. చల్లటి నీరు తాగడం వల్ల శరీరం త్వరగా చల్లబడుతుంది. ఇది శరీరంలోని నరాలను, ముఖ్యంగా వెన్నెముక నరాలను ప్రభావితం చేస్తుంది. అంతేకాకుండా, ఇది మెదడును కూడా ప్రభావితం చేస్తుంది. బరువు పెరగవచ్చుమీరు త్వరగా బరువు తగ్గాలనుకుంటే రిఫ్రిజిరేటెడ్ నీరు తాగడం మానేయండి.

## 13వ వార్డు లో సన్నబియ్యం భోజన కార్యక్రమంలో పాల్గొన్న చిన వెంకట్ రెడ్డి దంపతులు



**నేరేడుచర్ల :** నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు నందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్న వెంకటరెడ్డి మంజుల దంపతులు సన్న బియ్యం భోజన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి చిన వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే తెలంగాణలో సన్నబియ్యం ఇవ్వడం చాలా సంతోషకరమని కొంతమంది సన్నాసులు మాట్లాడతూ ఏదో బిజెపి ప్రభుత్వం ఇస్తుందని భారత దేశంలో మెజార్టీ రాష్ట్రాల్లో ఉన్న బిజెపి కేంద్రంలోఉండి కూడా ఆ రాష్ట్రాలలో ఎందుకు ఇవ్వటం లేదో వారు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి మాట్లాడేటప్పుడు ఏదిబడితే అది మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని స్వతంత్ర భారతదేశంలోనే ఎక్కడలేని విధంగా మరి తెలంగాణలో మరి సన్న బియ్యం కార్యక్రమాన్ని మన మంత్రివర్యులు సివిల్ సప్లై శాఖ మాత్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి వారి ఆలోచనతో మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి దేశంలోనే ఎక్కడ లేని విధంగా మరి మన రాష్ట్రంలో సన్నబియాన్ని మొదలు పెట్టారని, ప్రజలు దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి నూకల డైరెక్టర్ మచ్చ శీను కత్తి శ్రీనివాస్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్తియాక్ ఎస్టి సెల్ అధ్యక్షులు ఎస్టీ సెల్ అధ్యక్షులు పాండు నాయకు చింతమల్ల సైదులువీరబాబుకర్ణం వినోద్ కాంగ్రెస్ పార్టీనాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**






**జనగామ నియోజకవర్గం:** చేర్యాల మండలం శబాష్ గూడెం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించే గొప్ప అవకాశం అది కూడా నా సోదరుడు 25 ఏళు గా MRPS ఉద్యమానికి అండదండలు అందిస్తూ ఈ జనగామ నియోజకవర్గానికి శాసనసభ్యుడుగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్న సమక్షంలో ఇద్దరు కలిసి అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించే ఒక గొప్ప అవకాశం అదృష్టం కల్పించిన మీ అందరికి ప్రత్యేక ధన్యవాదాలు.. అని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం కోసం శభాష్ గూడం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉన్నదని అందులో నా సోదరుడు మందకృష్ణ తో కలిసి విగ్రహావిష్కరణ చేయడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు దేశ భవిష్యత్తు కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఎంతో గొప్పదని అందుకే ప్రజలు కూడా డాక్టర్ అంబేద్కర్ చూపిన అడుగు జాడల్లో నడుస్తూ మంచి భవిష్యత్తులోకి వెళ్లాలని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో శభాష్ గూడెం ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు

## రమ్యరిచ్ హాస్పిటల్ ను ప్రారంభించిన రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య





**అక్బరుపేట:** అక్బరుపేట భూంపల్లి మండల కేంద్రం లో ఏర్పరచిన రమ్యరిచ్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ ఛైర్మన్ గౌ.శ్రీ.బక్కి వెంకటయ్య గారిని ఆహ్వానించగా వారు ఈరోజు హాజరు అయి ఆసుపత్రిని ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఛైర్మన్ వెంకటయ్య గమాట్లాడుతూ...ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంది మంచి వైద్యం అందించాలని కోరారు. అలాగేమానవ సేవే మాధవ సేవ. అని అన్నారు. కార్యక్రమం అనంతరం ఛైర్మన్ వెంకటయ్య గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానం చేశారుఈ కార్యక్రమం లో వెంకటయ్య గారితో పాటు ఏఎంసి ఛైర్మన్ చింతల జ్యోతీ-కృష్ణ, పిఏసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం,అక్బరు పేట-భూంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపలి రవి,అక్బరు పేట మాజీ సర్పంచ్ స్వరూప-బుచ్చయ్య,భూంపల్లి మాజీ ఎంపీటీసీ ఆబ్బుల ఉమరని-బాలగౌడ్ తాజా మాజీ ఉపసర్పంచ్ వడ్ల ప్రభాకర్,చిట్టాపూర్ మాజీ సర్పంచ్ పోతనక రాజయ్య,పాపని స్వామి,ఇతర ప్రజాప్రినిధులు, ఆసుపత్రి యాజమాన్యం,ప్రజలు ఇతరులు ఉన్నారు

## తుట్టెలు తుట్టెలుగా జుట్టు రాలుతుందా.. ఇక చింతించకండి.. ఉదయాన్నే ఇది ట్రై చేయండి.!

కరివేపాకు, సుగంధభరితమైన ఆకుకూర, భారతీయ వంటకాలలో ఒక ముఖ్యమైన పదార్థం. ఇది ఆహారానికి రుచిని ఇవ్వడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంది. కరివేపాకులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. కరివేపాకు నీటిని ఖాళీ కడుపుతో తాగడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి. జీర్ణక్రియను మెరుగుపరు స్తుంది: ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కరివేపాకులో జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపించే గుణాలు ఉన్నాయి. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. మలబద్ధకం, వికారం, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. కరివేపాకులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది, ఇది మలబద్ధకాన్ని నివారించ డానికి,ప్రేగు కదలికలను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. శరీరాన్ని డీటాక్సిఫై చేస్తుంది: కరివేపాకు నీరు సహజమైన డీటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలోని టాక్సిన్స్‌ను తొలగించడానికి సహాయపడుతుంది , రక్తాన్ని శుద్ధి చేస్తుంది. కరివేపాకులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి, కణాలను నష్టం నుండి రక్షించడానికి సహాయపడతాయి. శరీరాన్ని డీటాక్సిఫై చేయడం వల్ల చర్మం ఆరోగ్యం మెరుగుపడుతుంది, రోగనిరోధక శక్తి పెరుగుతుంది మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిల ను నియంత్రిస్తుంది: కరివేపాకు నీరు మధుమేహం ఉన్నవారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కరివేపాకు లో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే గుణాలు ఉన్నాయి. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడానికి,గ్లూకోజ్ శోషణను తగ్గించడానికి సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారు ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవచ్చు. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: బరువు తగ్గాలనుకునే వారికి కరివేపాకు నీరు అద్భుతమైన పానీయం. ఇది జీవక్రియను పెంచడానికి, కొవ్వును కరిగించడానికి సహాయపడుతుంది. కరివేపాకులో కొవ్వును కరిగించే గుణాలు ఉన్నాయి. ఇది శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గించడానికి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. కరివేపాకు నీరు తక్కువ కేలరీల పానీయం , ఇది ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది,ఇది అతిగా తినడాన్ని నివారించడానికి సహాయపడుతుంది. “మామిడిపండు తిన్న తర్వాత ఇవి తినొద్దు, ఈ పనులు అసలే చెయ్యొద్దు!” జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది



# ఆర్సీబీపై రాహుల్ ఫుల్ ఫైర్

చిన్నస్వామి వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో గురువారం జరిగిన మ్యాచ్?లో దిల్లీ క్యాపిటల్స్ 6వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. ఈ విజయంలో దిల్లీ ప్లేయర్ కేఎల్ రాహుల్ (93లి పరుగులు) కీలక ఇన్నింగ్స్?తో అదరగొట్టాడు. తనదైన క్లాస్ బ్యాటింగ్?తో ఆర్సీబీకి విజయాన్ని దూరం చేశాడు. అయితే గ్రౌండ్?లో ఎప్పుడూ సైలెంట్?గా ఉండే రాహుల్ తాజా మ్యాచ్? అనంతరం ఉగ్రరూపం చూపించాడు. విన్నింగ్ షాట్ బాదిన తర్వాత అతడు అగ్రెసివ్?గా సంబరాలు చేసుకున్నాడు. బ్యాట్?తో మైదానంలో సర్కిల్? గీస్తూ, 'ఇది నా హోం గ్రౌండ్' అని అర్థం వచ్చేలా సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. ఈ సమయంలో రాహుల్ ఫుల్ ఫైర్?లో కనిపించాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. ఈ సంబరాలు ఎవరిని ఉద్దేశించి చేసుకున్నాడో అంటూ నెట్టింట చర్చ మొదలైంది. మరోవైపు 'లోకల్ బాయ్ రాహుల్' అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అయితే చిన్నస్వామి తన హోం గ్రౌండ్? అని, ఇక్కడ ఎలా ఆడాలో తనకు బాగా తెలుసని రాహుల్ మ్యాచ్ అనంతరం చెప్పాడు. ' స్టేడియం చిన్నదే కానీ, పిచ్ మాత్రం ఛాలెంజింగ్?గా. తొలుత 20 ఓవర్లు వికెట్ కీపింగ్ చేయడం వల్ల నాకు కలిసొచ్చింది. ఇక్కడ ఎలా ఆడాలో అర్థమైంది. బంతి నెమ్మదిగా వస్తుందని అనిపించింది. మంచి ఓపెనింగ్ దక్కితే చాలని అనుకున్నా. నేను భారీ షాట్లు ఆడేందుకు ప్రయత్నిస్తే వారికి ఏది టార్గెట్ అవుతుందనేది తెలుసు. అందుకే మొదట్లో నెమ్మదిగా ఆడాల్సి వచ్చింది. నా క్యాచ్‌ను వదిలేయడం కూడా కలిసొచ్చింది. ఇది నా గ్రౌండ్. నా హోమ్. నాకంటే ఇంకెవరికి ఇక్కడి పరిస్థితులు తెలుస్తాయి. చిన్నస్వామిలో ఆడడాన్ని ఎప్పుడూ ఆస్వాదిస్తా' అని రాహుల్ అన్నాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, ఆర్సీబీ నిర్దేశించిన 164 పరుగుల టార్గెట్?ను దిల్లీ 17.5 ఓవర్లలోనే ఛేదించింది. రాహుల్ (91), ట్రిస్టన్ స్టబ్స్ (38లి) రాణించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో 7 వికెట్లకు 163 పరుగులు చేసింది.

# రెగ్యులర్ కెప్టెన్‌గా ధోనీ బరిలోకి...

చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ గా ఎంఎస్ ధోనీ నియమితులైన సంగతి తెలిసిందే. మోచేతి గాయం కారణంగా రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. ఈ సీజన్ లో చెన్నై అంతంతమాత్రంగానే ఆడుతోంది. అటు బౌలర్ల వైఫల్యంతోపాటు, ఇటు మిడిలార్డర్ విఫలం కావడం, వేగంగా పరుగులు సాధించలేక పోవడం ఆ జట్టుకు శాపంగా మారాయి. బ్యాటింగ్ లో రుతురాజ్ ఒక్కడే రాణిస్తున్నాడు. తాజాగా అతను కూడా దూరం కావడంతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు.. చెన్నై పరిస్థితి దీనంగా మారిపోయింది. దీంతో ఆ జట్టు బ్యాటింగ్ ఆర్డర్ కూర్పుపై పలు సందేహాలు నెలకొంటున్నాయి. ముఖ్యంగా రుతురాజ్ ను భర్తీ చేసే ఆటగాడు ఎవరా..? అని ప్రశ్నలు ఎదురవుతున్నాయి. రుతురాజ్ గైర్హాజరీలో రాహుల్ త్రిపాఠిని తప్పనిసరిగా టాపార్డర్ లో ఆడించాల్సిన పరిస్థితిలో సీఎస్కే నిలిచింది. తొలి మూడు మ్యాచ్ ల్లో ఓపెనర్ గా బరిలోకి దిగిన రాహుల్.. పూర్తిగా నిరాశ పర్చాడు. ఆ తర్వాత అతడిని పక్కన పెట్టారు. అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో తనకు తుదిజట్టులో చోటు దక్కడం ఖాయంగా మారింది. ఫామ్ కోల్పోయి తంటాలు పడుతున్న రాహుల్ నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ఇక సీఎస్కే మిడిలార్డర్లో మార్పులు, చేర్పులు కూడా అనివార్యమయ్యాయి. మరో సీనియర్ ప్లేయర్ దీపక్ హూడా ను జట్టులోకి తీసుకోని పరిస్థితి నెలకొంది. అతను కూడా ఫామ్ కోల్పోయి ఇబ్బందులు పడుతున్నాడు. వీరిద్దరూ కాదనుకుంటే ఢిల్లీకి చెందిన యువ ప్లేయర్ వనీశ్ బేడీ, ఆంధ్ర కుర్రాడు షేక్ రషీద్ లను ఆడించవచ్చు. రుతురాజ్ కు రీప్లేస్మెంట్ గా ఎవరినైనా తీసుకునే అవకాశముంది. మరోవైపు ఈ సీజన్లో ఐదు మ్యాచ్ లు ఆడిన చెన్నై.. నాలిగింటిలో ఓడిపోయి, ఒక్కదానిలోనే విజయం సాధించింది. మిగతా తొమ్మిది మ్యాచ్ ల్లో కనిసం ఏడు మ్యాచ్ ల్లో విజయం సాధిస్తేనే ప్లే ఆఫ్ బరిలో ఉంటుంది. ఇక రుతురాజ్ దూరం కావడంతో జట్టును నడిపే భారం ధోనీపైనే పడింది. 2008 నుంచి 2023 వరకు అప్రతిహతంగా చెన్నైని నడిపించిన ధోనీ.. జట్టుకు ఐదు టైటిల్స్ అందించాడు. ఇక గత సీజన్ నుంచి పగ్గాలు రుతురాజ్ కు అందించగా, కనీసం జట్టు ప్లే ఆఫ్స్ కు కూడా చేరలేదు. మధ్యలో కూడా ఒకసారి రవీంద్ర జడేజాను కెప్టెన్ చేయగా, అప్పుడు కూడా జట్టు అట్టడుగు స్థానంలో నిలిచింది. అప్పుడు కూడా ధోనీనే జట్టు పగ్గాలు చేపట్టాడు. ఇక కొత్త సారథిపై జట్టు కెప్టెన్ స్టీఫెన్ ఫ్లెమింగ్ విశ్వాసం వ్యక్తం చేశాడు. జట్టు క్లిష్ట పరిస్థితులో ఉన్నప్పుడు ఆదుకునేందుకు తనెప్పుడు సిద్ధంగా ఉంటాడని, తాజాగా మరోసారి తన నుంచి అలాంటి స్పందన వచ్చిందని పేర్కొన్నాడు. ఏదేమైనా తలా ధోనీ కెప్టెన్ గా రాకతోనైనా సీఎస్కే పరిస్థితి మెరుగు పడుతుందని సగటు చెన్నై అభిమాని ఆశపడుతున్నాడు. ఇక శుక్రవారం డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ జట్టుతో మ్యాచ్ ద్వారా రెగ్యులర్ కెప్టెన్ గా ధోనీ బరిలోకి దిగుతున్నాడు.



# ప్రియాంష్ ఆర్యపై ప్రీతి ఎమోషనల్ ట్వీట్



పంజాబ్ కింగ్స్ యువ బ్యాట్స్‌మన్ ప్రియాంష్ ఆర్య తన అద్భుతమైన ఆటతీరుతో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారిన నేపథ్యంలో, బాలీవుడ్ నటి, సహ యజమాని ప్రీతి జింటా తనపై ప్రేమను, గర్వాన్ని హృదయపూర్వకంగా వ్యక్తం చేశారు. ఏప్రిల్ 8, 2025న కొత్తగా నిర్మించబడిన ముల్లాన్‌పూర్ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ప్రియాంష్ ఆర్య చెన్నై సూపర్ కింగ్స్‌పై అజేయ సెంచరీతో (42 బంతుల్లో 103 పరుగులు) చరిత్ర సృష్టించాడు. అతని పర్ఫార్మెన్స్ కేవలం అభిమానులను, జట్టును మాత్రమే కాదు, ప్రీతి జింటా వంటి యజమానులను కూడా ఆకర్షించింది.ఆ మ్యాచ్ అనంతరం, ప్రీతి జింటా (మాజీ ట్విట్టర్) ద్వారా ఒక భావోద్వేగ గమనికను పంచుకున్నారు. "నిన్న రాత్రి చాలా ప్రత్యేకంగా మారింది. మేము ఒక లెజెండ్ గర్జనను చూశాం, ఒక ప్రకాశవంతమైన నక్షత్రం జన్మించడాన్ని చూశాం!" అంటూ ఆమె మొదలుపెట్టారు. కొన్ని రోజుల క్రితం ప్రియాంష్‌ను మొదటిసారి కలిసినప్పుడు అతను సిగ్గుపడేలా, నిశ్శబ్దంగా ఉన్నాడని, మాట్లాడేందుకు కూడా ముందుకురాలేదని ఆమె చెప్పారు. అయితే మైదానంలో అతని ఆటతీరు దాని పూర్తి విరుద్ధంగా ఉండటం అద్భుతం అని ఆమె పేర్కొన్నారు. "ముందుగా మైదానంలో ఎంతో ఆత్మవిశ్వాసంతో బ్యాటింగ్ చేసి, 42 బంతుల్లో 103 పరుగులు చేయడం చాలా గొప్ప విషయం. నిన్ను చూసి ఎంతో గర్వంగా ఉంది ప్రియాంష్," అని ప్రీతి పేర్కొన్నారు. "మాటల కంటే చర్యలు ఎలా బిగ్గరగా మాట్లాడతాయో నువ్వే ఉదాహరణ. నవ్వుతూ, ప్రకాశిస్తూ ఉండి మైదానంలోనూ బయటనూ అందరికీ స్ఫూర్తిగా ఉండి," అంటూ ఆమె ఎమోషనల్ మెసేజ్‌ను ముగించారు. పంజాబ్ కింగ్స్ ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ ఎంచుకుని 219/6 భారీ స్కోరు చేసింది. ఈ స్కోరులో ప్రధాన హీరోగా నిలిచిన ప్రియాంష్ ఏడు ఫోర్లు, తొమ్మిది సిక్సర్లతో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అతని ఇన్నింగ్స్ ధాటికి చెన్నై బాగా యత్నించినప్పటికీ 201/5 స్కోరుతో 18 పరుగుల తేడాతో ఓటమి పాలయ్యింది. పంజాబ్ ఈ సీజన్‌లో నాలుగు మ్యాచ్‌లలో మూడవ విజయం నమోదు చేసి, పాయింట్ల పట్టికలో నాలుగో స్థానానికి చేరుకుంది.ఈ మ్యాచ్ ప్రియాంష్ ఆర్యకు కేవలం ఒక గేమ్‌నే కాదు, జీవితాన్ని మార్చిన ఘట్టంగా మారింది. మైదానంలో ఓ యువ ఆటగాడు ఎలా తన ప్రతిభను ప్రపంచానికి చాటగలడో ఈ మ్యాచ్‌లో ప్రియాంష్ చేసిన పర్ఫార్మెన్స్ దానికి ప్రతీకగా నిలిచింది. ప్రీతి జింటా తన ఎమోషనల్ హార్ట్‌ఫెల్ట్ మెసేజ్‌తో ఆ అభినందనకు ఓ విలక్షణ ముద్ర వేసింది. "రోర్ ఆఫ్ ఎ లెజెండ్" అన్న మాటలు ప్రియాంష్ ఆర్య పేరిట క్రికెట్ అభిమానుల గుండెల్లో నిలిచిపోయాయి.



# విరాట్ కోహ్లీకి కోపమొచ్చింది!!

భారత స్టార్ విరాట్ కోహ్లీకి కోపమొచ్చింది. గురువారం ఢిల్లీ క్యాపిటల్స్ తో మ్యాచ్ సందర్భంగా తను చాలా యానిమేటెడ్ గా కనిపించాడు. ఈ మ్యాచ్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుపై 6 వికెట్లతో సునాయసంగా ఢిల్లీ గెలుపొందింది. మ్యాచ్ మధ్యలో కెప్టెన్ రజత్ పతిదార్ పై అసంతృప్తితోనే కోహ్లీ ఇలా ప్రవర్తించాడని మ్యాచ్ కామెంటేటర్లుగా వ్యవహరిస్తున్న వీరేంద్ర సెహ్వాగ్, ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించారు. నిజానికి ఈ మ్యాచ్ లో బ్యాటింగ్ వైఫల్యంతోనే ఆర్సీబీ ఓడిపోయింది. ఆ తర్వాత ఒక దశలో పవర్ ప్లేలో డీసీని బాగా కట్టడి చేసి, మూడు వికెట్లు తీసినా.. ఆ తర్వాత పట్టు కోల్పోయి ఓటమి పాలైంది. లోకల్ ప్లేయర్ కేఎల్ రాహుల్ విధ్వంసక ఫిఫ్టీ (53 బంతుల్లో 93 నాటౌట్, 7 ఫోర్లు, 6 సిక్సర్లు)తో జట్టును ఒంటరిగా విజయతీరాలకు చేర్చాడు. ఇక జట్టు మెంటార్ దినేశ్ కార్తీక్ తో కోహ్లీ మాట్లాడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. దీనిపై అభిమానులు రకరకాల కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లతో హోరెత్తిస్తున్నారు. డీసీ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఒకనొక దశలో బౌండరీ లైన్ వద్ద విరాట్ బ్యాటింగ్ చేస్తున్నాడు. అప్పుడే అక్కడికి వచ్చిన మెంటార్ దినేశ్ కార్తీక్ తో ఏదో చర్చిస్తూ కనిపించాడు. కాస్త యానిమేటెడ్ గా మైదానం వైపు చేతులు చూపిస్తూ, ఏదో చెబుతూ కనిపించాడు. దానికి దినేశ్ అవునంటూ సమాధానమిచ్చాడు. ఆ తర్వాత ఏదో కంప్లయింట్ చేస్తున్నట్లు విరాట్ బాడీ లాంగ్వేజీ కనిపించింది. నిజానికి దినేశ్ తో అతను ఏం మాట్లాడాడో స్పష్టత లేకపోయినప్పటికీ, కెప్టెన్ రజత్ పై కాస్త అసంతృప్తితోనే చర్చి జరిపినట్లు ప్రచారం అవుతోంది. ఇక డీసీతో ఓటమిపై రజత్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. బ్యాటింగ్ వైఫల్యంతోనే జట్టు ఓటమిపాలైందని విమర్శించాడు. ఒక దశలో మంచి ఆరంభం లభించినా దాన్ని సద్వినియోగం చేసుకోలేదని, 80/1 నుంచి 90/4 గా మారడం ఎంతమాత్రం సరికాదని మండిపడ్డాడు. బ్యాటర్లు సరైన ఇంటెంట్ తో బ్యాటింగ్ చేయాలని సూచించాడు. బెంగళూరు చిన్న స్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 163 పరుగులు చేసింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (17 బంతుల్లో 37, 4 ఫోర్లు, 3 సిక్సర్లు), టిమ్ డేవిడ్ (37) తో టాప్ స్కోరర్లు గా నిలిచారు. బౌలర్లలో కుల్దీప్ యాదవ్, విప్రజ్ నిగమ్ కు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనను సునాయసంగా ఢిల్లీ పూర్తి చేసింది. 17.5 ఓవర్లలో 4 వికెట్లకు 169 పరుగులు చేసి గెలుపొందింది. సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ అద్భుతమైన ఫిఫ్టీ తో మ్యాచ్ విన్నింగ్స్ ఇన్నింగ్స్ ఆడాడు. బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ కు రెండు వికెట్లు దక్కాయి. ఈ విజయంతో ఈ సీజన్లో నాలుగో విజయం సాధించిన రెండో జట్టుగా గుజరాత్ టైటాన్స్ సరసన నిలిచింది. మొత్తానికి పాయింట్ల పట్టికలో రెండో స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది.

# పిచ్ క్యూరెటర్లపై ఆర్‌సీబీ కోచ్ డీకే విమర్శలు

ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఫ్రాంచైజీలు.. పిచ్ క్యూరేటర్ల మధ్య జరుగుతున్న వివాదానికి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) మెంటార్, బ్యాటింగ్ కోచ్ దినేశ్ కార్తీక్ మరింత ఆజ్యం పోసాడు. తాము కోరిన పిచ్‌ను బెంగళూరు క్యూరెటర్ సిద్ధం చేయలేదని తెలిపాడు. అతను తయారు చేసిన చెత్త పిచ్‌ల కారణంగానే బెంగళూరు వేదికగా జరిగిన రెండు మ్యాచ్‌ల్లో ఆర్‌సీబీ ఓటమిపాలైందని అభిప్రాయపడ్డాడు. ఇప్పటికే కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానే, సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌లు.. పిచ్ క్యూరెటర్లపై విమర్శలు గుప్పించారు. పిచ్ క్యూరెటర్లు తమకు హోమ్ అడ్వాంటేజ్ లేకుండా చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ప్రతీ టీమ్ తమకు అనుకూలంగా పిచ్‌లను తయారు చేసుకొని హోమ్ అడ్వాంటేజ్‌ను ఉపయోగించుకుంటుంది. కానీ ఈ సీజన్‌లో చాలా జట్లు హోమ్ గ్రౌండ్‌లో ఓటమిపాలవుతున్నాయి. అదేం విచిత్రమో గానీ.. ఈ సీజన్‌లో బయటి వేదికలపై దుమ్ము రేపుతున్నఆర్‌సీబీ.. సొంతగడ్డపై మాత్రం తేలిపోతుంది. రెండు వరుస విజయాల తర్వాత చిన్నస్వామి స్టేడియంలో ఆడిన తొలి మ్యాచ్‌లో ఓడిన ఆర్‌సీబీ.. గత మ్యాచ్‌లో వాంఖడే వేదికగా ముంబైపై సంచలన విజయాన్నందుకుంది. కానీ మళ్లీ సొంత మైదానంలో తేలిపోయింది. బుధవారం బెంగళూరు వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ 6 వికెట్ల తేడాతో ఆర్‌సీబీని చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం మీడియాతో మాట్లాడిన దినేశ్ కార్తీక్.. స్లో పిచ్‌ల కారణంగా తమ జట్టు ఓటమిపాలైందని అభిప్రాయపడ్డాడు. కేఎల్ రాహుల్‌ను ఔట్ చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేదన్నాడు. 'టీ20 క్రికెట్‌లో పరుగుల వరద పారితేనే అటు బ్రాడ్ కాస్టర్స్.. ఇటు అభిమానులకు పండుగ. ప్రేక్షకులు బౌండరీలనే ఎక్కువగా ఇష్టపడుతారు. మా రెండు హోమ్ మ్యాచ్‌లకు మంచి వికెట్ తయారు చేయాలని క్యూరెటర్‌ను కోరాం. బ్యాటింగ్ అనుకూలంగా ఉంటే పిచ్‌లు రెడీ చేయమని చెప్పాం. కానీ రెండు మ్యాచ్‌ల్లో స్లో వికెట్ తయారు చేశాడు. ఈ రెండు పిచ్‌లు బ్యాటింగ్‌కు సవాల్‌గా మారాయి. అయినా మా బ్యాటర్లు క్రీజులో ఉండి పోరాడే ప్రయత్నం చేశారు. కానీ స్ట్రైక్ రొటేట్ చేయడం.. షాట్స్ ఆడటం కష్టమైంది. పిచ్‌కు తగ్గట్లు మా దూకుడును నియంత్రించుకునే ప్రయత్నం చేశాం. కానీ ఇది టీ20. షాట్స్ ఆడాల్సిందే. మా బ్యాటర్లు కొందరు పరుగులు రాబట్టారు. మేం క్యూరెటర్‌తో చర్చించే ప్రయత్నం చేస్తాం.



# ముంబయి ఆల్‌రౌండర్ కార్బిన్‌పై ఏడాది నిషేధం

ముంబయి ఇండియన్స్ ప్లేయర్‌కు షాక్ తగిలింది. అతడిని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు బ్యాన్ చేసింది. దీంతో ఆ ఆటగాడు పాకిస్థాన్ సూపర్ లీగ్?లో పాల్గొనలేడు. అతడిపై ఏడాది కాలం పాటు నిషేధం ఉంటుందని పీసీబీ వెల్లడించింది. సౌతాఫ్రికా ఆల్?రౌండర్ కార్బిన్ బాష్ ఇటీవల పీఎస్?ఎల్? ఫ్రాంచైజీ పెష్?వార్ జల్మీకి ఎంపికయ్యాడు. మరోవైపు ముంబయి ఇండియన్స్ ప్లేయర్ లిజార్డ్ విలియమ్స్ గాయం కారణంగా దూరం కావడం వల్ల కార్బిన్ బాష్‌ను రిప్లేస్?మెంట్?గా తీసుకుంది. అయితే ఈ రెండు టోర్నీలు ఒకేసారి జరుగుతుండడం వల్ల కార్బిన్ ఐపీఎల్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాడు. పీఎస్ఎల్ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నాడు. దీంతో తమతో చేసుకున్న ఒప్పదం ఉల్లంఘించిన ందుకు పీసీబీ అతడికి



లీగల్ నోటీసులు పంపింది. అలాగే కార్బిన్‌పై ఏడాది నిషేధం విధించింది కాగా, ఈ సస్పెన్షన్‌పై బాష్ స్పందించాడు. పీఎస్?ఎల్ నుంచి వైదొలగినందుకు అక్కడి అభిమానులకు క్షమాపణలు చెప్పాడు. '%ూూ%ను తక్కువ చేయడం నా ఉద్దేశం కాదు. ముంబయి ఇండియన్స్ బలమైన ఐపీఎల్ జట్టు మాత్రమే కాదు. ఇతర లీగ్?ల్లో కూడా ముంబయి ఫ్రాంచైజీలు ఉన్నాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నయనతారకు త్రిష స్ట్రాంగ్ వార్నింగ్, సోషల్ మీడియాలో ఫైర్ అయిన నటి, ఎందుకంటే

త్రిష కోలీవుడ్‌లో అడుగుపెట్టి 20 ఏళ్లు దాటిపోయింది. ఇప్పటికీ బిజీ హీరోయిన్‌గా కొనసాగుతోంది. ఈ ఏడాది ఆమె నటించిన 3 సినిమాలు విడుదలయ్యాయి. అందులో టొవినో థామస్ జోడీగా నటించిన ఐడెంటిటీ సినిమా జనవరిలో విడుదలై మంచి ఆదరణ పొందింది. ఆ తర్వాత ఫిబ్రవరిలో అజిత్‌తో కలిసి త్రిష నటించిన విడాముయర్చి రిలీజ్ అయ్యి డిజాస్టర్ అయ్యింది. ఇక తాజాగా త్రిష, అజిత్ కలిసి గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో నటించారు. ఈ సినిమాకు ఆదిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలైంది. ఈ సినిమా అజిత్ అభిమానులకు మంచి ట్రీట్ అయ్యింది. సినిమాకు అజిత్ అభిమానుల నుంచి భారీ ఆదరణ లభిస్తుండటంతో చిత్రబృందం సంతోషంగా ఉంది. కానీ ఈ సినిమా విడుదల తర్వాత నటి త్రిష మాత్రం చాలా కోపంగా ఉందట. ఈసినిమా రిలీజ్ తరువాత త్రిష పెట్టిన ఇన్స్టా పోస్ట్



అందరికి ఆశ్చర్యం కలిగిస్తోంది. . ఆ పోస్ట్‌లో 'ఛా.. టాక్సిక్ మనుషుల్లారా... మీకెలా నిద్ర పడుతుందో? సోషల్ మీడియాలో ఉండి తెలివి తక్కువగా మనుషులు మీరు. ఇతరుల గురించి పోస్ట్‌లు పెట్టడమే మీ పనా? మీకోసం, మీతో జీవించేవారి కోసం చాలా బాధపడుతున్నాను. ఇది పిరికితనం. గాడ్ బ్లెస్ యూ' అని పోస్ట్ చేసింది. హేటర్స్‌కు కౌంటర్ ఇవ్వడానికే ఆమె ఈ పోస్ట్ పెట్టింది. అసలు త్రిషకు ఇంత కోపం ఎందుకు వచ్చింది. అలా వచ్చేలా ఎవరు ఏం చేశారు అంటే? ఆమె కోపానికి కారణం నయనతార అభిమానులట. గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో త్రిష నటనను మెచ్చుకుంటూ ఆమె అభిమానులు ఒకే ఒక్క లేడీ సూపర్ స్టార్ ఉంది.. అది మా త్రిష మాత్రమే అని పోస్ట్ చేయగా, దీనికి నయనతార అభిమానులు కౌంటర్ ఇస్తూ గుడ్ బ్యాడ్ అగ్లీలో త్రిష నటన బాగాలేదని విమర్శించడంతో పాటు 20 ఏళ్లుగా సినిమాలో నటిస్తున్నా సొంత గొంతుతో డబ్బింగ్ చెప్పడం చేతకాదు. నటన కూడా ఆమెకు రాదు అని రిప్లై ఇచ్చారు. దీంతో ఇరు వర్గాల అభిమానుల మధ్య సోషల్ మీడియాలో గొడవ జరిగింది. ఈ గొడవతో టెన్షన్ పడిన త్రిష, నయనతార అభిమానులను అటాక్ చేసేలా ఒక పోస్ట్ పెట్టింది.

## సమంత - తమన్నా, పోటా పోటీగా ఐటెం సాంగ్స్ తో, డాన్స్ అదరగొట్టిన హీరోయిన్లు



తమన్నా భాటియా, సమంత రూత్ ప్రభు అద్భుత నటనతో, కళ్లు చెదిరు స్టెప్పులతో చేసిన కొన్ని డ్యాన్స్ నంబర్లు సినిమాలను మించిపోయాయి. వాళ్ల మ్యాగ్నెటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, డ్యాన్స్ స్కిల్స్ అదుర్స్ అనిపించుకున్నారు. తమన్నా చాలా పాన్ఇం డియా బ్లాక్‌బస్టర్ సినిమాల్లో నటించి మెప్పించింది. ఎన్నిసినిమాలు చేసినా.. ఆమె ఆజ్ కి రాత్‌లో ఆమె చేసిన డ్యాన్స్ ఇప్పటికీ ఎవరు మర్చిపోలేరు. అంతే కాదు సరిలేరు నీకెవ్వరు సినిమాలో కూడా మహేష్ బాబుతో కలిసి తమన్నా చేసిన స్పెషల్ సాంగ్ కుర్రకారుకు పూనకాలు తెప్పించింది. ఇక సమంత ఊ అంటావా పాటతో మ్యూజిక్ చార్ట్స్‌ను షేక్ చేసింది. ఈ పాటలో ఆమె ఎనర్జీ,, చేసంది.

# అక్కినేని చేసిన పనికి కన్నీళ్లు పెట్టుకున్న సావిత్రి.. ఆ సాకుతో మహానటికి బిగ్ హ్యాండ్



సావిత్రి అంటే మనకు మహానటి పేరే గుర్తుకు వస్తుంది. తన నటనతో అంతగా ఆకట్టుకుంది సావిత్రి. సినిమాల్లో తొలితరం నటిగా రాణించిన వారిలో సావిత్రి ప్రముఖంగా ఉంటారు. చిన్నప్పుడే సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి, అనతి కాలంలోనే ఆమె హీరోయిన్‌గా ఎదిగింది. స్టార్ హీరోయిన్‌గా ఇండస్ట్రీని రూల్ చేసింది. సావిత్రి డేట్స్ కోసం ఇటు ఎన్టీఆర్, ఏఎన్నార్, అటు ఎంజీఆర్, శివాజీ గణేషన్ వంటి పెద్ద స్టార్స్ కూడా వెయిట్ చేయాల్సి వచ్చేదట. అంతగా మెప్పించిన సావిత్రి ఎంత ఫాస్ట్ గా ఎదిగిందో, అంతే వేగంగా పడిపోయిందనేలా ఆమె కెరీర్ సాగింది. పెళ్లి తర్వాత ఆమె జీవితంలో అనేక ఒడిదుడుకులు చోటు చేసుకున్నాయి. భర్త జెమినీ గణేషన్ కారణంగా ఆమె డిస్టర్బ్ అయ్యింది. దర్శకురాలిగా, నిర్మాతగా మారి మరింతగా నష్టపోయింది. రాజకీయ నాయకుడి కారణంగా లీగల్ వివాదాల్లోనూ ఇరుక్కుంది. మొత్తంగా అన్ని రకాలుగా కష్టాలు ఆమెని చుట్టుముట్టాయి. ఒంటరిని చేశాయి. చివరికి ఆమె ప్రాణాలనే బలితీసుకున్నాయి. పరిస్థితులను, మనుషులను డీల్ చేయడంలో విఫలమయ్యింది సావిత్రి. మంచి తనమే మైనస్‌గా మారింది. నా అనుకున్నవారే మోసం చేశారు. చివరికి ఆమె జీవితం విషాదంగా ముగిసేలా చేశారు. ఇదిలా ఉంటే సావిత్రి అక్కినేనితో చాలా సినిమాలు చేశారు. కానీ ఒక మూవీ విషయంలో సావిత్రి చాలా బాధపడిందట. కన్నీళ్లు పెట్టుకుందట. మరి ఆ సినిమా ఏంటనేది చూస్తే. అన్నపూర్ణ బ్యానర్‌లో అప్పట్లో సినిమా వచ్చిందంటే కచ్చితంగా హీరోయిన్‌గా సావిత్రి ఉండాల్సిందే. అలా నియమం కూడా పెట్టుకున్నారు. అప్పట్లో సావిత్రి లేకుండా ఆ స్టూడియో ఒక్క మూవీ కూడా వచ్చేది కాదు. కానీ ఇద్దరు మిత్రులు సినిమా విషయంలో ఆ నియమం బ్రేక్ అయ్యింది. ఇందులో ఇద్దరు హీరోయిన్లకి స్కోప్ ఉంది. కానీ ఆయా పాత్రలకు పెద్దగా ప్రయారిటీ లేదు. దీంతో సరోజా, రాజ సులోచనలతో చేయించారు. ఇందులో ఏఎన్నార్ ద్విపాత్రాభినయం. ఆయనకు జోడీగా ఈ ఇద్దరు హీరోయిన్లని తీసుకోగా, సావిత్రికి హ్యాండిచ్చారు. ఈ మూవీలో తానే హీరోయిన్ అని ఆమె ఫిక్స్ అయ్యిందట, కానీ తీర ఆమె కాదని చెప్పడంతో, ఆ మూవీ ఆఫర్ కోల్పోవడంతో తెగ బాధపడిందట సావిత్రి. అంతేకాదు కన్నీళ్లు పెట్టుకుందట. ఏఎన్నార్ చేసిన పనికి మహానటి కంటతడి పెట్టుకునే పరిస్థితి వచ్చిందట. అది అందరికి ఆశ్చర్యానికి గురి చేసింది. ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వంలో రూపొందిన ఇద్దరు మిత్రులు 1961లో విడుదలై సంచలన విజయం సాధించింది.

## గుడ్ న్యూస్ చెప్పిన మెగా హీరోయిన్..అతనితో ఉన్న ఫొటో షేర్ చేస్తూ షాకింగ్ పోస్ట్



టాలీవుడ్ యంగ్ హీరోయిన్లలో మెహ్రీన్ ఫిర్జాదా కూడా ఒకరు. "కృష్ణగాడి వీర ప్రేమగాథ" సినిమాతో మెహ్రీన్ ఫిర్జాదా తెలుగులో హీరోయిన్‌గా పరిచయమైంది. తన తొలి సినిమాతోనే సూపర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది ఈ భామ. ఆ తర్వాత పలు సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అందం , అభినయంతో ఆకట్టుకున్న మెహ్రీన్ తెలుగులో టాప్ హీరోయిన్‌గా నిలుస్తుందని అంతా భావించారు. "మహానుభావుడు,"రాజా ది గ్రేట్," వంటి సూపర్ హిట్ సినిమాలు మెహ్రీన్ ఖాతాలో ఉన్నాయి. అయితే వరుస ఫ్లాపులు రావడంతో అమ్మడు క్రేజ్ ఒక్కసారిగా పడిపోయింది. దీంతో మెహ్రీన్‌కు అవకాశాలు కూడా తగ్గిపోయాయి. రష్మిక, పూజా హెగ్డే వంటి హీరోయిన్స్ ఎంట్రీ ఇవ్వడంతో మెహ్రీన్‌ను దర్శక-నిర్మాతలు పక్కన పెట్టేశారు. దీని గురించి తన సోషల్ మీడియాలో ఓ వీడియోను షేర్ చేసింది. ఇదిలా ఉంటే భవ్య బిష్ణోయ్ అనే వ్యక్తితో మెహ్రీన్ ప్రేమయాణం సాగించింది. భవ్య బిష్ణోయ్ తాత మాజీ సీఎం కావడం ఇక్కడ మరో విశేషం. మెహ్రీన్ తన ప్రేమను పెళ్లిగా మార్చుకోవాలనుకుంది. ఈ క్రమంలోనే తాను ప్రేమించిన భవ్య బిష్ణోయ్‌తో నిశ్చితార్థం వరకు వెళ్లింది. అయితే సడన్‌గా ఏమైందో తెలియదు కానీ. అతనితో వివాహాన్ని రద్దు చేసుకుని అందరికి షాకిచ్చింది. కారణం తెలపకుండానే భవ్య బిష్ణోయ్‌తో పెళ్లి క్యాన్సిల్ అయినట్టు ప్రకటించింది.

# అమరన్ రికార్డును దాటలేకపోయిన అజిత్ గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీ




అజిత్ కుమార్ నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమా ప్రస్తుతం తమిళనాడులో హాట్ టాపిక్ అయ్యింది. విడాముయార్చి సినిమా ఫెయిల్యూర్ తో నిరాశలో ఉన్న అజిత్ ఫ్యాన్స్‌కు గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమా మంచి ట్రీట్‌లా ఉంది. సాధారణంగా అజిత్ సినిమాల్లో అక్కడక్కడ మాస్ సీన్స్ ఉంటాయి. కానీ గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమా మొత్తం మాస్ సీన్స్‌తో నిండిపో యిందని చెప్పొచ్చు. ఈ సినిమా అజిత్ అభిమానులకు పండగే. గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమా థియేటర్లలో దుమ్మురే పుతుంది. ఈ సినిమా కలెక్షన్ల వివరాలు బయటకు వచ్చాయి. ఈ సినిమా విడాముయార్చి సినిమా కంటే ఎక్కువ వసూళ్లు రాబట్టి మొదటి రోజే రూ.40 కోట్లకు పైగా కలెక్ట్ చేసిందని సమాచారం. తమిళనాడులో మాత్రమే ఈ సినిమా మొదటి రోజు రూ.21 కోట్లు వసూలు చేసింది. దీని ద్వారా అజిత్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్ ఇచ్చిన సినిమాగా గుడ్ బ్యాడ్ అగ్లీ నిలిచింది. గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాకు వస్తున్న రెస్పాన్స్ తో ఆ సినిమా రెండో రోజు బుకింగ్స్ కూడా జోరుగా సాగుతున్నాయి. ఈ సినిమా తమిళనాడులో మాత్రమే రెండో రోజు బుకింగ్స్ ద్వారా రూ.7.1 కోట్లు వసూలు చేసింది. విడాము యార్చి సినిమాతో పోలిస్తే ఇది ఎక్కువగానే ఉన్నా, విజయ్, రజనీ, శివకార్తికేయన్ సినిమాలతో పోలిస్తే గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాకు తక్కువ కలెక్షన్లే వచ్చాయి. రెండో రోజు బుకింగ్స్‌లో తమిళనాడులో ఎక్కువ వసూళ్లు సాధించిన సినిమాల లిస్టులో విజయ్ నటించిన గోట్ సినిమా మొదటి స్థానంలో ఉంది. ఆ సినిమా రెండో రోజు గరిష్టంగా బుకింగ్స్ ద్వారానే రూ.12.93 కోట్లు వసూలు చేసింది. ఆ తర్వాత శివకార్తికేయన్ నటించిన అమరన్ సినిమా 9.65 కోట్ల వసూళ్లతో రెండో స్థానంలో, రజనీకాంత్ నటించిన వేట్టైయన్ 8.86 కోట్ల వసూళ్లతో 3వ స్థానంలో ఉన్నాయి. ఆ తర్వాత 4వ స్థానంలో 7.1 కోట్ల వసూళ్లతో గుడ్ బ్యాడ్ అగ్లీ ఉంది.

## అల్లు అర్జున్‌తో నటించను..తెలుగు స్టార్ హీరోయిన్ సంచలనం

హీరో అల్లు అర్జున్ క్రేజ్ గురించి ఎంత చెప్పుకున్న తక్కువే. అల్లు రామలింగయ్య మనవడుగా ఇండస్ట్రీకి పరిచయం అయ్యారు అల్లు అర్జున్. అప్పట్లో మెగా ఫ్యామిలీ అండదండలు కూడా అల్లు అర్జున్‌కు పుష్కలంగా ఉండటంతో , ఆయన స్టార్ హీరోగా ఎదిగాడు. అల్లు అర్జున్ డ్యాన్స్‌లకు ఎవరైనా ఫిదా కావాల్సిందే. మెగా హీరోలకు ధీటుగా అల్లు అర్జున్ క్రేజ్‌ను సొంతం చేసుకున్నారు. తనకంటూ ప్రత్యేకంగా అభిమానులను సొంతం



చేసుకున్నారాయన. ఆయన పేరు మీద ఓ ఆర్మీ ఉందంటే అల్లు అర్జున్ పాపులారిటీ ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. తెలుగు రాష్ట్రాలతో పాటు, కేరళలో కూడా అల్లు అర్జున్‌కు విపరీతమైన ఫాలోయింగ్‌ను సొంతం చేసుకున్నారు. అల్లు అర్జున్ సినిమాలు విడుదలవుతుంటే అక్కడి స్టార్ హీరోల సినిమాలు సైతం తమ సినిమాలను వాయిదా వేసుకునే పరిస్థితి. అంతలా బన్నీని కేరళ ఫ్యాన్స్ అభిమానిస్తారు. ఇక పుష్ప సినిమాతో నార్త్‌లో కూడా అల్లు అర్జున్ తన స్టామినా నిరూపించుకున్నారు. పుష్పలో ఫిదా అయ్యారు.

## యాంకర్ ప్రదీప్ అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి మూవీ రివ్యూ



యాంకర్‌గా కొన్నేళ్లపాటు బుల్లితెర ఆడియెన్స్ ని అలరించిన యాంకర్ ప్రదీప్ మాచిరాజు యాంకరింగ్ వదిలేసి సినిమాలపై ఫోకస్ పెట్టాడు. హీరోగా మెప్పించేందుకు గట్టి ప్రయత్నం చేస్తున్నాడు. ఇప్పటికే ఓమూవీతో ఆకట్టుకున్న ఆయన ఇప్పుడు అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి అనే సినిమాతో హీరోగా నిలబడే ప్రయత్నం చేస్తున్నాడు. ఈ మూవీలో ఆయనకు జోడీగా బుల్లితెర నటి దీపికా పిల్లి హీరోయిన్‌గా నటించింది. నితిన్, భరత్ దర్శకత్వం వహించిన ఈ మూవీ మంక్స్ అండ్ మంకీస్ పతాకంపై తెరకెక్కింది. నేడు శుక్రవారం విడుదలైన ఈ మూవీ ఎలా ఉందో రివ్యూలో తెలుసుకుందాం. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ బార్డర్‌లో ఉన్న తెలుగు గ్రామం బైరిలంకలో ఒక విచిత్రమైన ఆచారం ఉంటుంది. ఆ ఊరి నుంచి ఎవరూ బయటకు పోవడానికి లేదు, బయటి ఊరువాళ్లు ఆ ఊరికి రావడానికి లేదు. ప్రభుత్వం ప్రకటించిన కుటుంబ నియంత్రణ పథకంలో భాగంగా అంతా ఒకే సంతానానికి కట్టుబడి ఉంటారు. దీంతో మొదటి సంతానంగా ఆ ఊర్లో అంతా మగబిడ్డలే జన్మిస్తారు. ఆడబిడ్డలు జన్మించరు. ఇదేదో ఊరికి అరిష్టం వచ్చిందని అంతా భావిస్తారు. దీనికితోడు వర్షాలు లేక కరువు కూడా వస్తుంది. దీంతో ప్రజలు ఇబ్బంది పడతారు. ఆ ఊర్లో చివరి సంతానం ఒక్క ఆడబిడ్డ పుడుతుంది. దీంతో వర్షం వస్తుంది. ప్రభుత్వం నుంచి నిధుల వస్తాయి. దీనికి కారణం తమ ఊర్లో మహాలక్ష్మి పుట్టిన వేళా విశేషంగా అంతా భావిస్తారు. అందుకే ఆమెకి రాజకుమారి(దీపికా పిల్లి) అనే పేరు పెడతారు. ఆ ఆడబిడ్డని బయటి ఊరి వాళ్లకి ఇచ్చి పెళ్లి చేయకూడదని, ఆ ఊర్లో ఉన్న మగవాళ్లకే, ఆమె కోరకున్న అబ్బాయికి ఇచ్చి పెళ్లి చేయాలని, అలా రాజా ఎవరినైతో కోరుకుంటుందో, అతనే ఆ ఊరికి నెక్ట్స్ ప్రెసిడెంట్ అని, ఊరి ప్రెసిడెంట్ తీర్మానం చెబుతాడు. రాజా పెరిగి పెద్దదవుతుంది. పదో తరగతిలో ఫస్ట్ క్లాస్‌లో పాస్ అవుతుంది. కానీ పై చదువులకు పట్నం పంపించేందుకు ఊరి పెద్దలు నో చెబుతారు. ఇక రాజాకి 21ఏళ్లు వస్తుంది. ఆ సమయంలోనే ఊర్లో బాత్‌రూమ్‌లు కట్టడానికి ప్రభుత్వం కాంట్రాక్ట్ ఇస్తుంది. ఆ పనిమీద హైదరాబాద్‌లో పెద్ద ఇంజనీర్ అయిన కృష్ణ(ప్రదీప్ మాచిరాజు) ఊరికి వస్తాడు.

## భర్త కోసం అమ్మాయిని సెట్ చేసిన భార్య..అరాచకం భయ్యా



ఇటీవల కాలంలో ఓటీటీలో చిన్న సినిమాలు సత్తా చాటుతున్నాయి. కంటెంట్ ఉన్న సినిమాలకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. ముఖ్యంగా వెబ్ సిరీస్‌లు , చిన్న సినిమాలు, డబ్బింగ్ సినిమాలకు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ లభిస్తోంది. కంటెంట్ బాగుంటే చాలు తెలుగు ప్రేక్షకులు పరభాష సినిమాలను సైతం నెత్తిన పెట్టుకుంటారనే విషయం తెలిసిందే. ఓటీటీ ఫ్లాట్‌ఫామ్స్ సైతం ఇతర భాషల్లో హిట్ సినిమాలను తెలుగు భాషలో డబ్ చేస్తూ ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకువస్తున్నారు. దీనిలో భాగంగానే తాజాగా ఓటీటీలో ఓ రొమాంటిక్ సినిమా అదరగొడుతుంది. ఈ సినిమానే 'బసంత్ ఎసే గెచే'. ఈ బెంగాలీ వెబ్ సిరీస్ 2024లో విడుదలై, ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కించుకుంది. ఇప్పుడు ఈ సినిమాను తెలుగులో కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ వెబ్ సిరీస్‌కు అభిమన్యు ముఖర్జీ దర్శకత్వం వహించారు. ఈ వెబ్ సిరీస్‌లో స్వస్తికా దత్తా, అర్పణ్ ఘోషల్ , డోనా సాహా ముఖ్య పాత్రల్లో నటించారు. ఈ సినిమా ఒక పట్టణ నేపథ్యంలో సాగుతుంది. వర్షం కురుస్తున్న నగరంలో, కొందరు యువత తమ జీవితాల్లో ఎదురయ్యే ప్రేమ, స్నేహం ఇతర సంబంధాల చుట్టూ తిరుగుతుంది ఈ కథ. ముఖ్యంగా "బాంగ్" సంస్కృతిని మరియు నేటి తరం యువత ఆలోచనలను సరళమైన మరియు ప్రయత్నం చేశారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861.